

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha


Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

22-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 173 పేజీలు: 12 వెల: 6.50



అధ్యక్ష రేసునుంచి తప్పకున్న జోబైడెన్ 2లో

రిజర్వేషన్లు తగ్గించండి: హసీనా సర్కార్‌కు సుప్రీం ఆదేశం 5లో


## నేటి నుంచి అసెంబ్లీ

### ఐదు రోజులు సమావేశాలు

### మరో 3 నెలలకు ఓటాన్ అకౌంట్

**విజయవాడ, జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కూటమి ప్రభుత్వంఆధ్వర్యంలో అయిదు రోజుల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ నెలాఖరుతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ గడువు పూర్తి కానున్నందున మరో మూడు నెలలకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశాల్లో ఉమ్మడి సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఆ వెంటనే ఆయన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశప్టే అవకాశం ఉంది.అంతకన్నా బిఎసి సమావేశం జరుగుతుంది.ఈ సమావేశంలో అసెంబ్లీ సెషన్స్ ఎన్ని రోజులు జరుగుతాయనే దానిపై అవగాహన వస్తుంది.23న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. వైఎస్సార్సీ ప్రభుత్వ విధ్వంస పాలనపై ఇప్పటికే నాలుగు శ్వేతపత్రాలను

>>2


# ప్రజలకు వాస్తవాలు చెబుదాం

- రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాన్ని పూర్తిగా అణచివేస్తాం
- మూడు శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నాం
- అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చంద్రబాబు దిశానిర్దేశం

**విజయవాడ, జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాన్ని పూర్తిగా అణచి వేస్తామని ఎపి సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు.ఎట్టిపరిస్థితుల్లో రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించేందుకు ప్రయత్నించే శక్తులను వదిలిపెట్టేది లేదన్నారు.రౌడీలు, నేరస్తులను హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మారింది. తీరుమార్చుకోకపోతే కష్టం అని నేరగాళ్ల తెలుసుకోవాలి. అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి జరుగుతున్న నేపథ్యంలో ఆయన నేడు అందుబాటులో ఉన్న మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలకు మార్గదర్శనం చేసారు. అసెంబ్లీ సమావేశాల్లో మూడు శ్వేతపత్రాలను విడుదల చేస్తున్నాం. ఆర్థిక, రెవెన్యూ,శాంతిభద్రతల అంశంపై వీటిని విడుదల చేస్తాం.మనం ఇప్పటికే విడుదల చేసిన వైట్ పేపర్లపై స్పష్టమైన అవగాహనకు ప్రజలకు కలిగించాల్సిన అవసరం ఉందన్నారు.మనం చర్చించే సందర్భంలో ప్రతి అంశం ప్రజలకు తెలియచేద్దామన్నారు. ఎక్కడా మనం నిజాలు దాయడం లేదు,గత ప్రభుత్వం చేసిన విద్రోహాన్ని ప్రజలకు తెలియచేప్పాలన్నారు.

ఎన్నికల్లో ప్రజలు పూర్తిగా తిరస్కరించిన తరువాత కూడా జగన్ ప్రవర్తనలో మార్పు లేదు.ఉనికి చాటుకోవడానికి జగన్ హింసా రాజకీయాలు అని మనపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. ఫేక్ పాలిటిక్స్‌నే నమ్ముకున్నాడు.లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడేది లేదు. పోలీసులు కూడా కఠినంగా ఉండాలి.జగన్ బెదిరింపులకు భయపడేది లేదు. కుట్రలను సాగనిచ్చేది లేదు.తప్పుడు ప్రచారంతో మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడు.వినుకొండ హత్య అత్యంత కిరాతకం. నిందితులను వదిలేది లేదు. వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యకు కూడా జగన్ రాజకీయ రంగు వేస్తున్నాడు. హతుడు, నిందితుడి మధ్య వ్యక్తిగత గొడవలు ఉన్నాయని స్వయంగా ఆ పార్టీ నేతలే అంగీకరించారు.పోలీసుల విచారణలో కూడా ఇదే విషయం స్పష్టం అయ్యింది. అయినా వైఎస్సార్సీ నీచ రాజకీయాలు చేస్తోంది.గత 5 ఏళ్ల వ్యవస్థలు అన్నీ ధ్వంసం అయ్యాయి.

అదుపులేని గంజాయి. మద్యం, డ్రగ్స్ వల్లే క్రైం రేటు పెరిగింది. దీన్ని త్వరలో పూర్తిగా కంట్రోల్ చేస్తాం.టిడిపి అంటేనే బెస్ట్ లా అండ్ ఆర్డర్ అని అంతా భావిస్తారు. ఈ బ్రాండ్ ను దెబ్బతీయడానికి ఎవరు ప్రయత్నించినా సహించేది లేదు. రాష్ట్రంలో ఏ రకమైన హింసను అనుమతించేది లేదు. లా



అండ్ ఆర్డర్ విషయంలో చాలా కఠినంగా ఉంటాం.నేరస్తులు రాజకీయ ముసుగులో తప్పులు చేసి తప్పించుకోవాలని చూస్తే కుదరదు, ఇకపై నేరస్తులు ఆటలు ఏమాత్రం సాగనివ్వం.నాకు లా అండ్ ఆర్డర్ కంటే ఏదీ ముఖ్యంకాదు. పోలీసులు కూడా నేరం జరిగిన వెంటనే చర్యలకు దిగాలి. తప్పుచేస్తే శిక్షతప్పదు అనే భయం

>>2



పోలవరం వద్ద వరద ఉధృతి



గోదావరి వరద నీట మునిగిన గండిపోచమ్మ గుడి

# తెగిన రోడ్లు, ఆగిన రవాణా

### భారీ వర్షాలతో స్తంభించిన ప్రజా జీవనం

### ధవళేశ్వరం, పోలవరం వద్ద ఉధృతంగా గోదావరి

### వరద ప్రమాదాల్లో ముగ్గురు మృతి

### ప్రకాశం బ్యారేజికి పెరుగుతున్న కృష్ణా వరద

**విజయవాడ, జులై21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని వర్షాలు వీడటం లేదు. భారీ వర్షాలకు రాష్ట్రమంతటా ప్రజా జీవనం స్తంభించింది. గోదావరి, కృష్ణా నదులు, వాటిఉపనదులు, వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉభయ నదుల పరీవాహక ప్రాంతాల్లో వరదలు ముంచెత్తున్నాయి.పలు ప్రాంతాల్లో రహదారులు వాన ఉధృతికి తేగిపోవడంతోను, వరద నీరు రోడ్లపై పొంగిప్రవహించడంతో రవాణా దెబ్బ తింది. అల్లూరి జిల్లాలో చట్టివద్ద జాతీయ రహదారి-30పైకి శబరి వరద నీరు చేరింది.దీంతో ఎపి,తెలంగాణా,చత్తీస్‌ఘడ్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.ఒడిశా, చత్తీస్‌గఢ్ వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. జాతీయరహదారి నెంబరు 326 చింతూరు వద్ద వరద నీటికి కొతకు గురికావడంతో ఒడిశా, ఆంధ్రనడుమ రాకపోకలు నిలిచాయి. కృష్ణానదికి వరద ఉధృతి క్రమంగా పెరుగుతుంది. విజయవాడలో ప్రకాశం బ్యారేజీ వరద ఉధృతి కొనసాగుతోంది. బ్యారేజీకి 11,459 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. బ్యారేజీ 14గేట్లు ద్వారా 10,150 కూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. కాలువల ద్వారా మరో

>>2

## ఎన్డీయె ప్రభుత్వంలోనే శాంతిభద్రతలు అదుపు

### ఆ శక్తి ఇతర ప్రభుత్వాలకు లేదు

### వరద పరిస్థితిపై సమీక్షించాం: హోంమంత్రి అనిత

**విజయవాడ,జులై 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాంతిభద్రతలను పూర్తిగా అదుపులో ఉంచగలిగే శక్తి ఎన్డీఎ ప్రభుత్వానికి ఉందని హోం,ప్రకృతివిపత్తుల నిర్వహణశాఖల మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం, విజయనగరం,విశాఖ ప్రాంతాల్లో వరద పరిస్థితిపై వర్చువల్‌గా అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ఆదివారం విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత అయిదేళ్లకాలంలో టిడిపి పార్టీ అధినేత నుంచి కార్యకర్తలవరకు ఎన్నో పోలీసు కేసులు ఎదుర్కొన్నారన్నారు. ఎక్కడ పడితే అక్కడ అరాచకాలు విచ్చలవిడిగా చేసారన్నారు. ప్రశ్నిస్తే దాడులు,అక్రమ కేసులు పెట్టారన్నారు. అధికారమదంతో బలహీనులకు శిరోముండనాలు, దళితులను చంపి ఇళ్ల దగ్గర హంతకులే స్వయంగా పడేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు.

విపక్షనేత అనేది లేకుండా ఇప్పటి ప్రజల ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిమీద జోగి రమేష్ దాడి చేశారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి అతని మంత్రి పదవి కట్టబెట్టారన్నారు. జై జగన్ అని అనలేదని



చంద్రయ్య అనే టిడిపి కార్యకర్తను పీక కోసి చంపేశారు. రోడ్ మీద పరదాలు కట్టడానికి చెట్లు నరకడానికి టిడిపి నేతలను వేధించడం కోసమే జగన్ పోలీసులను వాడుకున్నారు అని ఆరోపించింది. నెల రోజుల కాలంలో మేం ఎక్కడున్నా వైఎస్సార్సీ నేతలను హౌస్ అరెస్టులు చేశామా అని హోంమంత్రి ప్రశ్నించింది. ఇక అడుగడుగునా అడ్డుకున్న వైఎస్సార్సీది అట

>>2

## టిడిపి హయాంలో పెరిగిన దాడులు

### గవర్నర్ నజీర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ సిఎం జగన్

### ప్రభుత్వ విధానాలపై విమర్శలు



ఆదివారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయిన మాజీ సిఎం జగన్

**విజయవాడ.జులై 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ఆదివారం సాయంత్రం దగ్గరదగ్గరగా 45 నిమిషాలు భేటీ అయ్యారు. సాయంత్రం రాజ్‌భవన్‌కు చేరుకున్న మాజీ సిఎం జగన్ గవర్నర్‌తో జరిపిన భేటీలో గత 45 రోజుల కూటమి పాలనలో జరుగుతున్న హత్యలు, దాడులుపై ఫిర్యాదు చేసారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నాయని జగన్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు.ఎన్డీఎ కూటమి అధికారం చేపట్టిన రోజు నుంచే వైఎస్సార్సీ నేతలు,కార్యకర్తలుపై దాడులు జరుగుతున్నాయన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లపై దాడులు చేస్తున్నారనీ, రాష్ట్రంలో వైఎస్సార్సీ ఎంపీ, ఎంఎల్ఎలుగా పోటీ చేసిన అభ్యర్థులకు భద్రత కరువైందన్నారు. 40-45 రోజులుగా రాష్ట్రంలో రెడ్ బుక్ ఆధారంగా పాలన సాగుతోంది అన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక ఎపిలో 31 హత్యలు, 300 హత్యాయత్నాలు, 35 ఆత్మహత్యలు జరిగాయనీ తెలిపారు. ఆఖరికి తమ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు.27 ఐఎఎస్, 24 ఐపిఎస్‌లకు పోస్టింగులు ఇవ్వకుండా దూరం పెట్టారని జగన్ తన లేఖలో తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల తర్వాత ఘటనలపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించాలని జగన్ కోరారు. రాష్ట్రంలో హింసని వివరించడానికి ప్రధాని మోడీ అపాయింట్మెంట్ ఇవ్వాలని జగన్ కోరారు. 560 వ్యక్తిగత ఆస్తులు, 490 ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసారన్నారు.2700మంది ప్రజలను బల

>>2



ఆదివారం గురుపూజోత్సవంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

## సత్యం, ధర్మం, ధ్యానంతో జీవన గమ్యం

### గురుపూజోత్సవంలో సిఎం చంద్రబాబు

**అమరావతి, జులై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్ర గురుపౌర్ణమి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. రాజధాని ప్రాంతమైన అమరావతిలో జరిగిన వేడుకల్లో సిఎం చంద్రబాబునాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. రాష్ట్ర ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సత్యం, ధర్మం, ధ్యానం ద్వారా జీవన గమ్యం ఏర్పరచుకోవాలని తెలిపారు. వేద వ్యాసుడి ఉపదేశాన్ని అందరూ పాటించాలని, గురువుల పట్ల గౌరవంతో మెలగాలని సిఎం చంద్రబాబు సూచించారు.



## కొత్త రైళ్లకు ఏపీ 'రూట్లు'!

### దారి మారిన కడప-బెంగళూరు మార్గం

### ప్రత్యామ్నాయంగా ముద్దనూరు-ముదిగుబ్బ-పుట్టపర్తి

### కొత్త నియామకాలు కూడా వెంటనే చేపట్టాలి

### డిమాండ్ స్థాయిలో బోగీలను కూడా పెంచాలి

### వెంకటాద్రి, ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్‌లను గుంతకల్లు మీదుగా నడపాలి

**గుంతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 23న పార్లమెంట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను పూర్తి స్థాయిలో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనులకై తగినన్ని నిధులు కేటాయిస్తారా, లేక ఎప్పటిలాగే అరకొర నిధులతో సరిపెడతారా అనేది మరి కొద్ది గంటల్లో తేలిపోనుంది. కడప-బెంగళూరు నూతన రైలు మార్గానికి సంబంధించి నిధుల భారం కారణంగా దారిమళ్లింది. తొలుత ప్రాజెక్టు మంజూరు చేసిన మార్గం మీదుగా కాకుండా ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం చెన్నై ముంబై రైలు మార్గంలోని ముద్దనూరు-నుంచి ముదిగుబ్బ-పుట్టపర్తిల మీదుగా ప్రస్తుతం ఉన్న బెంగళూరు-గుంతకల్లు రైలు మార్గానికి అనుసంధానం చేసే విధంగా ప్రాజెక్టు సవరించనున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. దీంతో ప్రాజెక్టు నిడివితోపాటు, నిర్మాణ వ్యయం కూడా భారీగా తగ్గనుంది. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్‌ల పరిధిలో వచ్చే కడప-బెంగుళూరు రైలు మార్గం నిర్మాణానికిమాత్రం బ్రేకులుపడ్డాయి. రైల్వే శాఖ కడప-పెండ్లిమర్రి-

>>2

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### తెనాలి డాక్టర్ మృతి



హారిక (ఫైల్)

**విజయవాడ, జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాలోని ఒక్లహోమా స్టేట్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెనాలికి చెందిన తెలుగు అమ్మాయి మృతి చెందారు. తెనాలికి ఐతా నగర్‌కు చెందిన డాక్టర్ జెట్టి హారిక ఉన్నత చదువుల(ఎంఎస్) కోసం అమెరికా గత ఏడాది ఆగస్టులో వెళ్లారు.అక్కడ ఒక్లహోమా స్టేట్‌లో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది.ఆమెను ఆస్పత్రికి తీసుకుని వెళ్లినప్పటికి ఫలితం లేక పోయింది. అక్కడి డాక్టర్లు ఆమె సంఘటనా స్థలంలోనే మరణించారని నిర్ధారించారు.హరిక ఏడాదిన్నర కితం వెటర్నటీలో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. ఇంతలోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.భౌతిక కాయాన్ని వీలైనంత త్వరగా స్వస్థలానికి తరలించేందుకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రయత్నిస్తున్నారు.భౌతికాయాన్ని ఇండియాకు రప్పించాలని కోరుతూ హరిక బంధువులు అమెరికన్ రాయబార కార్యాలయం వద్ద విజ్ఞప్తి చేస్తున్నారు.


అఖిలపక్ష భేటీలో రాష్ట్ర సమస్యలను ప్రస్తావించాం - ఎంపి లావు 2లో



కోల్‌కతాలో టిఎంసి నిర్వహించిన అమరవీరుల ర్యాలీలో బెంగాల్ సిఎం మమత, ఎస్పీ అధినేత అఖిలేష్

# తెగిన రోడ్లు, ఆగిన రవాణా

>> 1,309 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్టుకు వరద పెరుగుతోంది, ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద నీటిమట్టం 31.7 మీటర్లుకు చేరింది.7,96,686 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.జూరాల నుంచి శ్రీశైలానికి 97.208 కూసెక్కుల ప్రవాహం వచ్చి చేరుకొంది. శ్రీశైలం జలశయం గరిష్ట నీటి మట్టం 885 అడుగులు,ప్రస్తుత నీటి మట్టం 817 అడుగులకు చేరుకుంది.దవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 10.2 అడుగులకు చేరింది,ధవళేశ్వరం నుంచి డెల్టా కాలువకు 1800ల కూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.సముద్రంలోకి 5లక్షల క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు.దేవీపట్టణం మండలం గండిపోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఉధృతంగా గోదావరి నీటిమట్టం పెరిగిపోతుంది. దీంతో గండిపోచమ్మ అమ్మవారి ఆలయం పూర్తిగా నీట మునిగిపోయింది.అనకాపల్లి,అల్లూరి సీతారామరాజు,ఎన్టీఆర్ జిల్లాల్లోని వందల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఎకరాలకుపైగా వ్యవసాయ ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి.తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో యువకుడు నీట మునిగి మరణించారరు.అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో ఇంటిగోడ కూలి ఓ మహిళ తీవ్రంగా గాయపడ్డారు.హుకుంపేటలో పాఠశాల భవనంపై చెట్టుకూలింది.తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాలోనే 195 గ్రామాలపై వరద ప్రభావం అధికంగా ఉందని అధికారులు అంచనా వేసారు.25 పశువులు కొట్టుకుపోవడంతో పాటు పదుల సంఖ్యలో గృహాలు దెబ్బతిన్నాయి.రెండు జిల్లాల్లో 3 చోట్ల పునరావాస శిబిరాల ఏర్పాటు చేసి 776 మందిని తరలించారు. 600కిమీపైగా రోడ్లు దెబ్బతిన్నాయి. 250పైగా విద్యుత్తు స్తంభాలు నేలవాలాయి.11 కేవీ ఫీడర్లు 26 చోట్ల 33/11 కేవీ సబ్‌స్టేషన్లు మూడు దెబ్బతిన్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.జిల్లా కృష్ణా,ఉపనదులు,వాగులు పొంగిపోర్లుతున్నాయి.జిల్లాలోని చందర్లపాడు మండలంలోని గుర్రాల వాగు పొంగడంతో చందర్లపాడు-పాటింపాడు మధ్య రహదారి మునిగిపోయింది. తిరువూరు మండలంలోని కట్టలేరుకు వరద పెరిగి సమీపంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.పడమటి వాగు పొంగడంతో అక్కపాలెం రహదారిలని వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది.ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రాల సరిహద్దుల పరిధిలోని పలు గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కంచికచర్ల మండలం చెవిటికల్లులోని లక్ష్మయ్యవాగు పొంగి ఆ గ్రామానికి రాకపోకలు స్తంభించాయి.కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం మోపర్రులో నారుమడులు నీటమునిగాయి.పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం నత్త రామలింగేశ్వరంలోని రామేశ్వరాలయం గర్భగుడిలో నీరు చేరింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిదిలోని వరి పొలాలు అధికశాతం దెబ్బతిన్నాయి. మూడు రోజులగా పొలాలు నీటనానుతున్నాయి. ఎర్రకాలువ, కొవ్వాడ కాలువ ప్రభావంత నల్లజర్ల, నిడదవోలు,గోపాలపురం,కొవ్వూరు నియోజకవర్గాల పరిధిలో పంటలు నీటమునిగాయి. ఎర్రకాలువ ఉధృతికి నిడదవోలు మండలంలో రోడ్లపైకి నీరు చేరి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.నల్లజర్ల మండలం తింగరాజుపాలెం-ఆవపాడు మధ్య చెరువు గండిపడటంతో తింగరాజుపాలెం వెళ్ళే దారి కొట్టుకుని పోయింది.ఇక్కడ ముందు జాగ్రత్త చర్యగా 10 చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసారు.రాష్ట్రంలో మరో రెండు రోజులు సాధారణ స్థాయి నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

# వాస్తవాలు చెబుదాం

>> నేరస్తుల్లో కలిగిస్తాం. మత ఘర్షణలు ఫ్యాక్షన్, నక్సలిజం, రౌడియిజాన్ని కంట్రోల్ చేసిన చరిత్ర మనది. తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు. కానీ మనం అప్రమత్తంగా ఉండాలి. మనందరిపైనా కేసులు పెట్టారు. జైలుకు వెళ్లాం. అందరికీ కోపం, కసి ఉంది. కానీ కక్ష తీర్చుకునే తీరు వద్దు. దాడులకు పాల్పడితే ఎవరినైనా వదిలేది లేదు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే మాత్రం అంగీకరించను.నేరస్తులను పట్టుకోవడంలో, విచారణలో ఆలస్యం జరిగితే నేను స్వయంగా విచారణకు వస్తాను. ఇందులో అనుమానం లేదు.హింస వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే సహించేది లేదు. రాష్ట్రంలో హింస అనేది కనిపించకూడదు. మహిళలపై అఘాయిత్యాల విషయంలో తీసుకునే చర్యలు చూసి నేరం చెయ్యాలంటేనే భయపడే పరిస్థితి తీసుకువస్తాం.2029 లో కూడా పార్టీ గెలవడానికి మనం నేటి నుంచే అడుగులు వేయాలి. ప్రజలకు అవసరం అయిన మంచి పనులుచేసుకుంటూ పోవాలి. ప్రజలకు మంచి చేసే విషయంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకూడదు.పార్టీ ప్రభుత్వం మధ్య అనుసంధానం ఉండాలి.వారంలో ప్రతి మంత్రీ ఎంపీ ఒకరోజు పార్టీ కార్యాలయానికి వెళ్లాలి. ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు తీసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. జిల్లాలకు వెళ్లినప్పుడు కూడా మంత్రులు తప్పకుండా పార్టీ కార్యాలయానికి వెళ్లాలి. ఎన్డీఏ నేతలతో సమావేశమవ్వాలి. కార్యకర్తలకు అండగా నిలవాలి. వారికి తగు సాయం చేయాలి. నేను అందుకే 1995 పాలన అని మళ్లీ చెపుతున్నాను. రాష్ట్రంలో పొలిటికల్ గవర్నెన్స్ అనేది ఉండాలి. దాన్ని 1995 లో అమలు చేశాం. మళ్లీ ఆ విధానం అమల్లో ఉండాలి.పబ్లిక్ పాలసీలతో దేశ గమనం మార్చవచ్చు. ప్రజల తలరాతలు మార్చవచ్చు అని నాడు చేసి చూపించాం. అమెరికాలో అమెరికన్స్ 65,900 డాలర్ల తలసరి ఆదాయం పొందుతుంటే భారతీయులు 1.19 లక్షల డాలర్ల తలసరి ఆదాయం పొందుతున్నారు. పాలసీలు ఇచ్చే ఫలితాలకు ఇదొక ఉదాహరణ.విభజన కష్టాలు అధికమించి మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కు తీసుకువెళ్లాడు.రాష్ట్రంలో నేడు ప్రభుత్వ అత్యవసర ఖర్చులకూ నిధులు లేవు. అప్పుల కోసం కార్పొరేషన్లు పెట్టాడు. పిఎఫ్ వంటి ఉద్యోగుల సొమ్మునూ ఇతర విభాగాలకు తరలించాడు. రాష్ట్రంలో 1,75 లక్షల ఎకరాల భూమిని కొట్టేశారు. 5 ఏళ్లలో రూ.40వేల కోట్ల విలువైన భూములు మింగేశారు. మద్యం పాలసీని మార్చి డిస్టలరీలు అన్నీ హస్తగతం చేసుకున్నారు.వైఎస్సార్సీ ప్రభుత్వం, జగన్ చేసిన పనులు చూస్తుంటే తీవ్ర వాదులు, ఉగ్రవాదులు కాస్త బెటర్‌ఏమో అనిపిస్తుంది. మన ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.

# శాంతిభద్రతలు అదుపు

>>విక పాలన? యధేచ్ఛగా రోడ్ మీద తిరుగుతున్న జగన్ను అడ్డుకోని మాదా అటవిక పాలనా? అని వంగలపూడి అనిత తెలిపారు. దిశా పోలీస్ స్టేషన్ ఓపెన్ చేసిన సాయంత్రమే గ్యాంగ్ రేప్ జరిగింది. వైఎస్సార్సీ హయాంలో జరిగిన నేరాలు, హత్యలు. అత్యాచారాలు మీద సిఎంగా ఉన్నప్పుడు ఒక్కసారైనా స్పందించారా. లా అండ్ ఆర్డర్ మీద గంజాయి గురించి ఒక్కసారైనా సమీక్షించారా. వినుకొండలో పరామర్శకు వెళ్లి రాజకీయాలు మాట్లాడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. వినుకొండలో బాధిత కుటుంబానికి జగన్ ఒక్క రూపాయైనా ఇచ్చారా అక్రమ ఆస్తి కూడబెట్టిన దాంట్లోంచి కొంత మేరైనా బాధిత కుటుంబానికి ఇవ్వలేకపోయిన జగన్‌కు ఆ కుటుంబం మీద ప్రేమ ఉందంటే ఎవరు నమ్ముతారని చెప్పుకొచ్చింది. పోలీస్ వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారు. తప్పుడు ప్రచారం చేస్తోన్న మాజీ సిఎం జగన్ మీద చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపుడి అనిత తెలిపారు. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక 36 రాజకీయ హత్యలు జరిగాయని జగన్ తప్పుడు ఆరోపణలు చేశారు. 36 హత్యల వివరాలు జగన్ ఇవ్వగలరా? అని ప్రశ్నించారు. రాజకీయ హత్యల వివరాలను జగన్ ప్రభుత్వానికి ఇవ్వాలి అని ఆమె డిమాండ్ చేశారు. సమాచారం ఇవ్వకుంటే జగన్ మీద చర్యలు తీసుకునే అధికారం చట్టానికి ఉంటుంది. ప్రభుత్వం మీద ఎవరైనా టార్గెట్‌గా ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం ఇష్టం వచ్చినట్లు నోటికొచ్చిన నెంబర్ చెప్పేస్తే చూస్తూ ఊరుకోవాలా మైకు ఉందని ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేస్తే చట్టం ఎందుకు ఊరుకోవాలి అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ఇక, రాష్ట్ర అసెంబ్లీకి రాకుండా తప్పించుకునేందుకే వైఎస్ జగన్ ఢిల్లీకి వెళ్తున్నారు అని మంత్రి అనిత అన్నారు. అసెంబ్లీలో శాంతి భద్రతలపై మేం ప్రవేశపెట్టే శ్వేత పత్రంపై జగన్ చర్చించగలరా? ప్రజలు ఇంకా తన మాట నమ్ముతారని జగన్ భ్రమిస్తున్నారు అని ఆమె వ్యాఖ్యానించారు.తప్పు చేసిన ఎవ్వరు తప్పించుకోలేరు. నేరం చేసి ఎదుటివారిపైనే ఆరోపణ చేయాలనుకుంటే ప్రజలు నమ్మరన్నారు.వరద ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ప్రతి జిల్లాలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసామన్నారు.ప్రతి జిల్లాలో కంట్రోల్‌రూమ్‌లున్నాయన్నారు.



ఆదివారం భారీ వరదలతో చెరువును తలపిస్తున్న ముంబయి రహదారులు

## ఎపికె ఫైల్స్‌లింక్ క్లిక్ చేయవద్దు: సైబర్ క్రైమ్ పోలీసులు

**విజయవాడ, జులై21,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపికె ఫైల్స్‌ను ఎవరూ క్లిక్ చేయవద్దని విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. అవగాహన లేకుండా అత్యాశకు పోయి లింక్‌ను లిక్ చేస్తే మొదటికే మోసం వస్తుందని చెబుతున్నారు.ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేస్తున్నాం, మీకు పంపిన లింక్‌ను క్లిక్ చేస్తే చాలు సభ్యులుగా ఉండ వచ్చని కొందరు ఏకంగా పోలీసు సిబ్బందికి మెసెజ్‌లు పంపారు. నిజమేనని నమ్మిన వారిద్దరు లింక్ క్లిక్ చేసారు.వెంటనే ఫోన్ హ్యాక్ చేసి నగదు దోచేసే ప్రయత్నం చేసారు సైబరు దొంగలు, విషయం తెలుసుకున్న సిబ్బంది విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.

దీంతో ఎపికె ఫైల్స్ పేరుతో లింక్ వస్తే క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు.ఆ దిశలో పోలీసు ఉద్యోగులు అలెర్ట్‌గా ఉండాలని సూచించారు.కాంబోడియా కేంద్రంగా ఎపికె ఫైల్స్ ముసుగులో సైబర్ దోపిడి జరుగుతోందని విజయవాడ సైబర్ క్రైమ్ ఎసిపి తేజేశ్వరరావు తెలిపారు.

## అధ్యక్ష రేసునుంచి తప్పకున్న జోబైడెన్

**వాషింగ్టన్,జులై 21:** అమెరికా అధ్యక్షపదవికి జరుగుతున్న ఎన్నికల్లో పోటీనుంచి తాను తప్పుకుంటున్నట్లు డెమొక్రాట్ అభ్యర్థి ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. డెమొక్రాటిక్ పార్టీ, దేశప్రయోజనాలకోసమే తాను ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత అధ్యక్షుడిగా పూర్తికాలం కొనసాగుతానని వెల్లడించారు. గడచిన కొద్దిరోజులుగా ఆయన డెమొక్రటిక్ అభ్యర్థిగా అధ్యక్షరేసునుంచి తప్పుకోవాలని సొంతపార్టీనేతలునుంచి ఒత్తిడివస్తోంది. దానికితోడు ఇటీవల ఆయన కొవిడ్ బారినపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బైడెన్ రేసునుంచి తప్పుకోవడంతో ఇపుడు కమలా హ్యారిస్‌కు అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి మార్గం సులువయింది. 2025 జనవరి 25వరకూ బైడెన్ పదవిలో కొనసాగుతారు.

# పెరిగిన దాడులు

>> వంతంగా వారి స్వగ్రామాల నుంచి వెళ్లిపోవాలని తీవ్రస్థాయిలో వత్తిడి తెచ్చారన్నారని వివరించారు.అదనం మరో 1050 హింసాత్మక ఘటనలు,దాడులు జరిగాయన్నారు. రాష్ట్ర అంతరంగిక శాఖ అనుసరిస్తున్న విధానంతో లా అండ్ ఆర్డర్ సరిగా లేదన్నారు. వినుకొండలో రషీద్ హత్య గురించి ఆయన ప్రధాని రాసిన లేఖలో ప్రస్తావించారు.రాష్ట్రంలో గత 45 రోజుల వ్యవధిలో ప్రభుత్వ రాజ్యాంగ నిర్దేశిత అంశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు.లా అండ్ ఆర్డర్ అనేది లేదని, ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం జరుపుతున్న అరాచకాలపై కేంద్ర ప్రభుత్వ ఎజేన్సీల ద్వారా విచారణ జరిపించాలన్నారు. రాష్ట్ర ప్రజాస్వామిక వ్యవస్థ లేదని,ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు.చట్ట వ్యతిరేకంగా ప్రభుత్వం రాజకీయం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ఫిర్యాదు చేసారు.ఇందుకు సంబంధించిన ఆధారాలతో సహా ఫిర్యాదు పత్రాన్ని గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు జగన్ అందజేసారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 166568
2nd Prize Rs.7000/- 67350
3rd Prize Rs.3500/-
00155 46167 47485 63006 65713
79142 79428 83909 89780 99191
4th Prize Rs.200/-
0152 1304 1909 2757 4923
7921 8075 8278 8732 9433
5th Prize Rs.100/-
1079 1378 1477 2666 4193
5640 5882 8276 8580 9558
6th Prize Rs.50/-
0120 2567 4965 6177 7791 8992
0162 2586 5032 6207 7858 9027
0541 2624 5274 6209 7943 9029
0635 2751 5282 6446 7946 9219
0668 2853 5298 6594 7948 9356
0719 2921 5326 6658 8024 9388
0825 3247 5353 6800 8088 9436
0918 3437 5439 6894 8104 9498
0954 3691 5449 6895 8176 9522
1177 3987 5450 6920 8187 9564
1365 4031 5506 7164 8273 9728
1403 4040 5738 7210 8416 9752
1440 4221 5807 7262 8671 9767
1448 4344 5880 7285 8699 9871
1602 4348 6064 7460 8772 9965
2378 4657 6068 7560 8792
2554 4830 6133 7708 8915

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 058644
2nd Prize Rs.7000/- 97458
3rd Prize Rs.3500/-
00490 01880 15146 35230 36588
63244 87724 89175 93293 98734
4th Prize Rs.200/-
0535 1230 1897 3961 4452
5436 6043 7252 7945 8900
5th Prize Rs.100/-
2783 4771 4985 5653 5785
7976 8464 8628 9673 9894
6th Prize Rs.50/-
0002 1225 2354 4751 6827 8762
0022 1285 2406 4776 6848 8859
0062 1580 2755 4829 6856 8936
0176 1761 2805 4926 7118 8937
0192 1762 2845 5090 7369 9107
0202 1790 2848 5162 7386 9037
0213 1819 2849 5217 7439 9139
0241 1937 2872 5366 7465 9200
0292 1952 2901 5393 7649 9285
0498 2015 2995 5679 7796 9303
0538 2028 3339 5819 7864 9539
0559 2074 3695 6023 7877 9722
0711 2102 3737 6333 7919 9770
0794 2109 3757 6449 8000 9815
0869 2189 4263 6628 8009 9868
0949 2220 4354 6701 8164 9932
1043 2229 4370 6766 8590
1191 2322 4741 6785 8713

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 539526
2nd Prize Rs.7000/- 59803
3rd Prize Rs.3500/-
17824 27408 33899 45590 51152
78982 81763 82994 92101 97122
4th Prize Rs.200/-
0683 1731 2096 2601 2827
3296 4617 5014 7242 9325
5th Prize Rs.100/-
0252 0308 0355 2055 2553
3291 5292 5327 5923 8709
6th Prize Rs.50/-
0043 1623 3537 5349 7065 8561
0074 1628 3707 5376 7403 8683
0381 1724 3726 5412 7478 8797
0392 1964 3893 5416 7511 8805
0402 2190 4006 5562 7586 8873
0544 2373 4059 5581 7647 8896
0729 2383 4110 5732 7665 9044
0821 2478 4555 5852 7688 9061
0916 2513 4739 5989 7774 9210
1195 3033 4879 6037 8046 9289
1196 3102 4956 6064 8071 9340
1251 3129 4975 6357 8129 9565
1389 3137 5056 6523 8155 9608
1402 3277 5094 6694 8240 9839
1427 3337 5173 6786 8270 9991
1526 3340 5218 6918 8298
1611 3348 5254 7063 8516

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 246860
2nd Prize Rs.7000/- 85992
3rd Prize Rs.3500/-
06332 08901 21635 23074 38235
44804 58787 63215 63939 87306
4th Prize Rs.200/-
0134 0477 1391 4783 5545
5747 7825 9085 9850 9860
5th Prize Rs.100/-
0464 1415 1899 2128 3196
3588 4852 5295 5344 7417
6th Prize Rs.50/-
0013 1643 3513 5290 6515 8450
0211 1716 3542 5308 6612 8452
0286 1839 3833 5358 6613 8487
0413 2052 3906 5372 6684 8546
0653 2155 3957 5404 6809 8744
0680 2113 3974 5581 6840 8852
0808 2143 4041 5566 7216 8860
0824 2411 4096 5848 7258 9067
0883 2523 4321 5962 7304 9144
0941 2534 4410 6018 7311 9329
0952 2709 4483 6030 7324 9509
0987 2812 4721 6192 7448 9583
1089 2941 4732 6215 7579 9584
1168 2982 4799 6274 7599 9802
1318 3019 5124 6334 7804 9979
1384 3075 5219 6403 7919
1584 3473 5275 6409 8021

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 369962
2nd Prize Rs.7000/- 27561
3rd Prize Rs.3500/-
01737 08522 30211 36004 45259
49715 68935 83428 95122 99166
4th Prize Rs.200/-
0104 0657 1943 2284 2784
2958 3522 7465 8184 8818
5th Prize Rs.100/-
0483 1113 3194 4051 4109
5628 7533 7727 9307 9818
6th Prize Rs.50/-
0002 1795 3770 5580 7015 8594
0168 1803 3796 5926 7104 8599
0313 1887 3836 5973 7268 8705
0318 2107 4154 6078 7273 8821
0514 2165 4162 6098 7292 8866
0666 2294 4285 6109 7340 8916
0734 2362 4287 6237 7432 9069
0745 2385 4294 6249 7573 9102
0852 2532 4327 6269 7708 9114
0963 2731 4361 6346 7867 9130
1020 2889 4479 6499 7903 9142
1204 3088 4625 6501 7916 9610
1337 3118 4830 6558 8082 9700
1379 3446 4888 6770 8209 9830
1445 3492 5101 6942 8400 9846
1579 3559 5265 6975 8491
1590 3589 5272 6982 8535

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 618437
2nd Prize Rs.7000/- 41284
3rd Prize Rs.3500/-
00669 07396 08090 13111 30678
38211 46575 52664 69270 87649
4th Prize Rs.200/-
1130 3488 3731 3886 6029
6809 7807 7828 7963 9499
5th Prize Rs.100/-
1940 4500 5299 5775 6640
6735 7230 8036 9747 9981
6th Prize Rs.50/-
0180 1334 3209 5098 7212 8766
0271 1369 3220 5224 7241 8892
0327 1536 3294 5446 7274 9003
0385 1588 3332 5912 7368 9178
0424 1703 3525 5996 7428 9199
0513 1826 3569 6100 7453 9388
0593 2060 3740 6230 7491 9442
0645 2174 3757 6341 7788 9526
0953 2639 4078 6390 8021 9609
1016 2805 4237 6515 8275 9614
1026 2840 4261 6549 8314 9651
1047 2886 4577 6641 8351 9696
1054 2930 4649 6661 8456 9745
1111 2931 4831 6819 8463 9759
1142 3020 4913 6840 8567 9788
1230 3074 4947 6881 8623
1315 3150 5019 7009 8645

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 436961
2nd Prize Rs.7000/- 47907
3rd Prize Rs.3500/-
14631 25172 25609 36305 47429
58391 58649 71159 71742 93379
4th Prize Rs.200/-
0004 1248 3094 3124 5862
6280 6589 7540 7811 9055
5th Prize Rs.100/-
0338 1556 2312 4626 5983
6734 7846 8487 9529 9618
6th Prize Rs.50/-
0102 1648 3081 4650 6351 7759
0199 1807 3152 4680 6447 7821
0281 1921 3327 4779 6515 7839
0464 1924 3491 4916 6552 8292
0616 1993 3739 4998 6626 8552
0649 2012 3786 5031 6653 8796
0658 2217 3924 5047 6700 8897
0688 2238 3935 5057 6967 8903
0696 2255 3974 5174 7043 9079
0809 2382 4068 5244 7370 9456
1092 2517 4164 5391 7376 9488
1134 2530 4214 5707 7419 9610
1160 2617 4216 5903 7424 9709
1520 2626 4402 6005 7453 9732
1540 2738 4419 6309 7494 9853
1575 2903 4546 6343 7566
1615 3047 4641 6350 7594

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 824638
2nd Prize Rs.7000/- 68435
3rd Prize Rs.3500/-
13363 24154 24971 35169 46519
57664 68753 79653 81838 92376
4th Prize Rs.200/-
1146 1555 3251 4573 5006
5373 5480 5513 6924 7352
5th Prize Rs.100/-
0405 3617 4558 4742 5432
5789 6176 7243 7402 9865
6th Prize Rs.50/-
0004 1276 3632 5508 6785 8693
0121 1756 3714 5608 6951 8808
0271 1762 3761 5661 7026 8825
0280 1986 3768 5686 7089 8837
0292 2110 4114 5710 7127 8933
0436 2323 4152 5743 7301 8974
0448 2346 4167 5768 7319 8985
0601 2464 4231 5797 7361 9037
0629 2606 4485 5905 7416 9113
0702 2716 4681 6008 7423 9132
0713 2804 4792 6026 7577 9147
0770 2824 4984 6043 7768 9294
0886 2904 5073 6164 8090 9672
0921 3127 5246 6475 8111 9790
0935 3392 5347 6551 8122 9911
1049 3467 5427 6597 8473
1136 3491 5484 6670 8481

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 779608
2nd Prize Rs.7000/- 48557
3rd Prize Rs.3500/-
04984 06499 23968 40894 51370
55292 63585 76242 93831 98139
4th Prize Rs.200/-
0942 1275 2542 3172 3783
4909 5867 5965 7908 8187
5th Prize Rs.100/-
2067 2896 4468 5205 5322
6401 7537 7553 7926 9571
6th Prize Rs.50/-
0202 1583 3395 4955 6748 8427
0311 1589 3664 5123 6811 8497
0313 1606 3757 5177 7001 8658
0341 1656 3779 5243 7052 8669
0429 1742 3818 5273 7089 9119
0539 1759 3822 5529 7116 9548
0641 1835 3829 5599 7284 9553
0709 1933 3943 5671 7600 9570
0712 2256 4070 5848 7618 9637
0759 2420 4187 5932 7883 9673
0936 2487 4275 6200 7918 9678
0987 2524 4427 6297 7923 9789
1012 2648 4541 6417 7932 9859
1185 3013 4582 6524 8006 9870
1233 3157 4734 6634 8044 9968
1316 3285 4801 6721 8396
1465 3328 4950 6739 8414

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 192261
2nd Prize Rs.7000/- 85201
3rd Prize Rs.3500/-
02916 08679 12906 28979 39311
59026 74647 81394 83511 97015
4th Prize Rs.200/-
1258 2970 5112 5750 7026
7731 8523 8947 9137 9170
5th Prize Rs.100/-
0731 3872 4563 4620 6647
7302 7787 8316 8664 9121
6th Prize Rs.50/-
0332 2190 3695 4974 6781 8423
0536 2242 3717 5018 6804 8485
0614 2311 3741 5307 6836 8613
0628 2344 3940 5333 6863 9082
0675 2413 3946 5427 6887 9151
0710 2529 3977 5653 7037 9163
0754 2590 3984 5694 7172 9245
0802 2749 3998 5762 7239 9316
0951 2930 4091 5804 7580 9464
1033 3147 4127 6016 7700 9529
1223 3252 4239 6071 7750 9550
1227 3280 4432 6158 7758 9709
1291 3281 4447 6223 7794 9856
1315 3306 4684 6230 7925 9892
1491 3307 4807 6368 7998 9965
1848 3500 4851 6534 8062
2061 3665 4922 6566 8208

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:21/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 325146
2nd Prize Rs.1000000/- 396443
3rd Prize Rs.7000/- 97188
4th Prize Rs.3500/-
08707 26749 33229 42136 46669
50262 68139 75280 90088 96483
5th Prize Rs.200/-
0328 0674 1490 2130 2463
4109 4890 4959 7820 7914
6th Prize Rs.100/-
0673 1955 2317 2410 3587
5377 5910 7951 8209 9640
7th Prize Rs.50/-
056 183 228 340 487
574 608 767 895 975
8st Prize Rs.100000/- 325146
9st Prize Rs. 50000/- 25146
10st Prize Rs. 30000/- 5146
11st Prize Rs. 1000/- 146
12st Prize Rs. 100/- 46
13st Prize Rs. 10/- 6

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 689788
2nd Prize Rs.1000000/- 537501
3rd Prize Rs.7000/- 47493
4th Prize Rs.3500/-
02142 12642 16026 53021 68182
70308 74312 79492 84902 92639
5th Prize Rs.200/-
0076 0779 1884 1970 2154
2408 3561 5366 6180 6500
6th Prize Rs.100/-
1457 1859 2699 2765 4299
4476 5609 6421 9899 9983
7th Prize Rs.50/-
024 128 241 313 439
599 660 746 887 934
8st Prize Rs.100000/- 689788
9st Prize Rs. 50000/- 89788
10st Prize Rs. 30000/- 9788
11st Prize Rs. 1000/- 788
12st Prize Rs. 100/- 88
13st Prize Rs. 10/- 8

# అఖిలపక్ష భేటీలో రాష్ట్ర సమస్యలను ప్రస్తావించాం: ఎంపి లావు

**విజయవాడ జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు. రాష్ట్రానికి సంబందించిన ప్రతి అంశాన్ని కేంద్రం దృష్టిలో ఉంచుతామన్నారు. పోలవరం,అమరావతి ప్రాజెక్టుల తదితరంశాలపైన,.కేంద్ర ఆర్థిక పరిస్థితులపై కేంద్రానికి స్పష్టతను ఇచ్చామన్నారు.డిమాండ్లను అంగీకరించాలని అన్ని పార్టీలను కోరామన్నారు. ఢిల్లీ నేడు జరిగిన అఖిలపక్ష భేటీ అనంతరం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ అమరావతి రాజధాని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై అఖిలపక్ష భేటీలో లేవనెత్తాం. పోలవరం ప్రాజెక్టు, రైల్వే ప్రాజెక్టులపై చర్చించాం. పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్ర సమస్యలను ప్రస్తావిస్తాం.

శాంతిభద్రతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను పక్కదారి పట్టించేందుకు ప్రతిపక్షం యత్నిస్తోంది అని వ్యాఖ్యానించారు.వైకాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో ఏపీలో ఆర్థిక విధ్వంసం వ్యవహారాన్ని అఖిలపక్ష భేటీలో ప్రస్తావించిన టిడిపి గత ఐదేళ్లలో చేసిన అప్పుల గురించి చర్చ, అభివృద్ధి శూన్యం అని వివరించామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసంపై శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నట్లు అఖిలపక్షం దృష్టికి తీసుకెళ్ళామన్నారు.విభజన హామీలుపై పార్లమెంటులో కీలకంగా చర్చిస్తామన్నారు.పార్లమెంటు సమావేశాలు ఉన్నంత కాలం ప్రతి రోజు ఆయా శాఖల మంత్రులను కలుస్తామన్నారు.

# కొత్త రైళ్లకు ఏపీ 'రూట్లు'!

>>రాయచోటి-వాయల్పాడు-మదనపల్లె-మదఘట్ట-ములబాగల్-కోలార్‌ల మీదుగా బెంగుళూరుకు నూతన రైలు మార్గం రూపకల్పన జరిగింది. ఈ మార్గాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాభై శాతం నిష్పత్తితో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంది. 2008-09 వార్షిక బడ్జెట్‌లో మంజూరైన 260.40 కిలోమీటర్ల నిడివిగల ఈ ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయం రూ.1,732.19 కోట్లు. నాగుల దశల్లో, ఎనిమిదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పనులు చేపట్టిన రైల్వే శాఖ కడప, పబ్బాపురం, గంగనపల్లె మీదుగా పెండ్లి మర్రి వరకు 21.20 కిలోమీటర్ల మేర నూతన రైలు మార్గాన్ని నిర్మించి వినియోగంలోకి తెచ్చింది. 2010-15 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.189.95 కోట్ల రూపాయలను డిపాజిట్ చేసింది. ప్రాజెక్టు వ్యయం భారీగా ఉండటంతో, 2021 జూన్ 17న మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన రాజకీయంతో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రైల్వే బోర్డు చైర్మన్‌లకు 2022 జూన్ 14న రాసిన లేఖల్లో కడక-బెంగుళూరుల మధ్య నిర్మించ తలపెట్టిన నూతన రైలు మార్గం ప్రాజెక్టులో కడప జిల్లా ముద్దనూరు నుంచి అనంతపురం జిల్లా ముదిగుబ్బ-పుట్టపర్తి వరకు నూతన రైలు మార్గాలు నిర్మించడం ద్వారా కడప-బెంగుళూరు రైల్వే లైన్‌ను అందుబాటులో తీసుకోరావచ్చని పేర్కొంటూ తన మార్క్ స్టైల్‌లో రైల్వే బోర్డుకు సూచించారు. దీంతో రైల్వే శాఖ మార్పులు, చేర్పులతో ఈ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తోంది. పుట్టపర్తి బెంగుళూరు రైలు మార్గంపై ఒత్తిడి ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఏది ఏమైనా అత్యంత కీలకమైన కడప-బెంగుళూరు నూతన రైలు మార్గం దారి మళ్లింపుతో నత్తనడకన ముందుకు సాగుతూనే ఉంది. ఇక రైలు మంత్రిత్వశాఖ నూతన రైలు మార్గాలు, నాలుగంచెల, మూడంచెల డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టు పనులను అయితే దాదాపుగా పూర్తి చేసేసింది. రైల్వే బోర్డు అభిజ్ఞవర్గాల సమాచారం మేరకు గత ఏడాది జులై 1 నాటికి దేశ వ్యాప్తంగా రైల్వేలో గెజిటెడ్ అధికారుల పోస్టులు 2,680 ఖాళీగా ఉండగా, నాన్-గెజిటెడ్ 02,61,233 (రెండు లక్షల అరవై ఒక్క వేల రెండు వందల ముప్పై మూడు) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యంగా భద్రతా విభాగాలలో అత్యంత ప్రధానమైన ఎఎల్‌పి కేటగిరిలో 17వేలకుపైగా ఖాళీలు ఉండగా, రైల్వే శాఖ మాత్రం కేవలం 5,696 ఖాళీల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేయడం గమనార్హం.

దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య ఇటీవల పూర్తి అయిన నూతన రైలుమార్గం మీదుగా ఇప్పటికే పలు రైళ్లను నడుపుతున్న రైల్వే శాఖ కాచిగూడ-చిత్తూరు-కాచిగూడల మధ్య తిరిగే వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును, కాచిగూడ-చెంగల్పట్టు-కాచిగూడల మధ్య తిరిగే ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు ఉత్తర-దక్షిణాది రాష్ట్రాల మధ్య తిరిగే పలు అంతరాష్ట్ర రైలు సర్వీసులను గుంతకల్లు మీదుగా మళ్లించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

గుంటూరు-గుంతకల్లు రైలు మార్గంలో డబ్లింగ్/విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టు పనులను రైల్వే శాఖ పూర్తి చేసి గుంతకల్లు రైల్వే జంక్షన్‌లో జంక్షన్ మార్పిడి కారణంగా సమయపాలన వృథా కాకుండా, కొత్తగా నూతన రైలు మార్గాన్ని వినియోగంలోకి తెచ్చింది. ప్రస్తుతం కొన్ని రైళ్లు ఈ నూతన రైలు మార్గం మీదుగా తిరుగుతున్నాయి. వీటితోపాటు గతంలో గుంతకల్లు జంక్షన్ మీదుగా తిరిగిన పలు రైలు సర్వీసులను కూడా సరుకు రవాణా నిమిత్తం నాడు నిర్మించిన గుత్తి-పెండేకల్లు మార్గం మీదుగా 2002 ఏప్రిల్ 01 నుంచి మళ్లించిన రైళ్లను కూడా నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రం తర్వాత, జిల్లా కేంద్రం ఏర్పాటుకు కూడా అన్ని రకాల వనరులున్న అర్హతలు, అనువైన పట్టణం గుంతకల్లు, రైల్వే డివిజనల్ కేంద్రం కావడంతోపాటు రైల్వే ఎస్పీ, డిఆర్‌ఎంతోపాటు 120 మందికిపైగా కేంద్ర సర్వీసులకు చెందిన అధికారులు ఉన్నా గుంతకల్లు పట్టణం మీదుగా నిత్యం రాకపోకలు సాగించే రైళ్లను భారీగా గుత్తి-పెండేకల్లు రైలు మార్గం మీదుగా మళ్లించడంతో గుంతకల్లులో రైళ్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దీంతో ప్రజలు, ప్రయాణికుల, వినియోగదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

# నేటి నుంచి అసెంబ్లీ

>> ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ముందు ఉంచారు. శాంతి భద్రతలు, మద్యం, ఆర్థిక శాఖల శ్వేతపత్రాలపై సభలోనే చర్చ పెట్టనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సోమవారం ఉదయం 8:30 గంటలకు వెంకటపాలెం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమూలలు వేసి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్తారు. పసుపు రంగు దుస్తులు, సైకిల్ గుర్తు కండువాలతో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని టిడిఎల్‌పి సూచించింది. ఈ సమావేశంలో వైకాంగ్రెస్ పార్టీకి చెందిన 11మంది శాసనసభ్యులు పాల్గొనే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లో మాజీ సిఎం జగన్‌కు విపక్షనేత హోదా ఇస్తారా! ఫ్లోర్ లీడరుగానే ఉంచుతారా అనే విషయం స్పష్టమవుతుంది.

## వారం - వర్జ్యం

తేది : 22-07-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
పాడ్యమి మ.1.12
శ్రవణం రా.10.20
వర్జ్యం రా.2.00-3.28
దు.మ.12.48-1.40, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.6.00-7.00
సా.4.55-5.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. బంధువులను నుండి విలువైన సమాచారం అందుతుంది.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** బంధువుల నుండి శుభ వార్తలు అందుకొంటారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**కర్కాటకం :** విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. పనులు నిదానంగా సాగుతాయి.

**సింహం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తలు ఆశ్చర్యపరుస్తాయి.

**కన్య :** పెద్దల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు ఆశాజనకంగా వుంటుంది. పాత బాకీలు వసూలు అవుతాయి.

**మకరం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు.

**కుంభం:** ముఖ్యమైన పనులు సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు. సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ద్విచక్రవాహనాలపైకి దూసుకెళ్లిన కారు, ఇరువురు దుర్మరణం



కాకినాడ కల్పనా సెంటర్లో బీభత్సం సృష్టించిన కారు, కారులలో లభ్యమైన మద్యం బాటిల్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 21, (ప్రభాతవార్త) :** కాకినాడ నగరం నడిబొడ్డున కల్పనా సెంటర్లో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కారు బీభత్సం సృష్టించి ద్విచక్ర వాహనాలపై దూసుకు పోవడంతో ప్రయాణం చేసు_న్న ఇరువురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పేర్రాజుపేటకు చెందిన పీత సతీష్, అవసరాల వీధికి చెందిన బి.లక్ష్మణ్ తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పలు కేసులలో నిందితుడిగా ఉన్న కాకినాడకు చెందిన చల్లా రామ్మోహన్ రెడ్డి మద్యంసేవించి కారు వేగంగా నడుపుతూ ప్రమాదానికి కారకులయ్యారు. అతని పక్కన ప్రయాణిస్తు_న్న పద్మ అనే మహిళ, రామకృష్ణారెడ్డి అపస్మారక స్థితి నుంచి బయటపడిన తర్వాత పూర్తి వివరాలు బయటకు వస్తాయి. వీరు ఇరువురు ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. కారులో మద్యం సీసాలు పోలీసులు గుర్తించారు. డీఎస్పీ హనుమంత రావు నేతృత్వంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


# ఇంధనం ఖర్చు తగ్గించేందుకు నేడు అడ్వాన్స్ టెక్నాలజి రాకెట్ ప్రయోగం

## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

## షార్‌లో మళ్లీ ప్రయోగాల సందడి

**శ్రీహరికోట (తడ), జూలై 21 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎప్పటికప్పుడు రాకెట్ ప్రయోగాల్లో ఖర్చులు తగ్గించడానికి పరిశోధనలు చేస్తూనే ఉంది. ఇందులో భాగంగా ఇంధనం బరువు తగ్గించి తద్వారా రాకెట్ల తయారీ ఖర్చును తగ్గించడం కోసం అడ్వాన్స్‌డ్ టెక్నాలజి లాంచ్ వెహికల్ అనే ప్రయోగాత్మక రాకెట్‌ను సోమవారం ప్రయోగిస్తున్నారు. శ్రీహరి కోటలోని స్పెక్స్ నుంచి ఉదయం 9 గంటలకు ఈ రాకెట్ నింగికి ఎగరనుంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శనివారం నుంచే షార్‌లో పర్యటిస్తూ రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల సీనియర్ శాస్త్రవేత్తలు, షార్ డైరెక్టర్ ఎ.రాజ రాజన్ తదితరులు ఆయన వెంట ఉన్నారు. సోమవారం ఉదయం జరగనున్న రాకెట్ తరహా ప్రయోగాలు ఇంతకుముందు కూడా నిర్వహించి ఉన్నారు. అయితే ఈ ప్రయోగం ఒక ప్రత్యేకమైనదిగా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా రాకెట్లో పంపిస్తున్న హైడ్రోజన్ వాడకం ఉన్నప్పటికీ గాలి నుంచి ఆక్సిజన్ సేకరించి రాకెట్ ప్రయోగంలో ఉపయోగపడేలా ఈ సరికొత్త ప్రయోగాన్ని నిర్వహిస్తున్నారు. ఇందువల్ల ఆక్సిజన్ సిలిండర్ల వంటివి ఏర్పాటు చేసే అవసరం లేని కారణంగా రాకెట్ బరువు తగ్గడంతో పాటు ఖర్చు కూడా తగ్గుతుందని భావిస్తున్నారు. ఇటువంటి ప్రయోగం విజయవంతమైతే ఇస్రోకు ఇది ఒక మైలురాయిగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

అయితే ఈ రాకెట్ గురించిన పూర్తి వివరాలను ఇస్రో ఇప్పటికీ అధికారికంగా ప్రకటించలేదు. తమ అధికారిక వైబ్‌సైట్లో కూడా దీని గురించి సమాచారం, ఫొటోలు, బ్రోచర్లు వంటివి పెట్టకపోవడం విశేషం.



జాబిల్లిపై దిగిన చంద్రయాన్-3లోని ల్యాండర్

# ఇస్రో ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే

## నేటి నుంచి పలు కార్యక్రమాలు

**శ్రీహరికోట (తడ), జూలై 21 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఘన విజయం తర్వాత దేశంలో విజయోత్సవాల అనంతరం ఈ ఏడాది నేషనల్ సైన్స్ డేని ఘనంగా నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఆగస్టు 23న చంద్రయాన్‌లోని ల్యాండర్, రోవర్ జాబిల్లిని ముద్దాడిన రోజును ప్రధాని నరేంద్రమోడీ జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించారు. ఈ మేరకు అంతకు నెలరోజుల ముందే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇస్రో ఆధ్వర్యంలో కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎంపిక చేసిన విశ్వవిద్యాలయాల్లో కూడా శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా జరుపుతున్న కార్యక్రమాలతో పాటు ఇకముందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కూడా ఇస్రో ఘనంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా సోమవారం నుంచి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది.

# బాబా ప్రేమతత్వ సూక్తులే 140 దేశాలకు విశదీకరించాయి

## హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివప్రతాప్ శుక్ల

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్యసాయి బాబా ఆచరించిచూపిన 'నర' సేవయే..నారాయణ సేవ' అనే ప్రేమతత్వ సూక్తులే శ్రీసత్యసాయి మిషన్‌ను 140 దేశాలకు విశదీకరించాయని హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివప్రతాప్ శుక్ల పేర్కొన్నారు. ఆదివారం ఉదయం సాయి సన్నిధిలో గురు పౌర్ణమి వేడుకలలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ సతీసమేతంగా సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. తొలుత గవర్నర్ దివ్యాంగ అనంతరం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ ప్రసాదిస్తాడన్నారు. కావున ప్రతి ఒక్కరూ నైతిక విలువలు తెలుసుకుంటూ బాబా బోధనలు పాటించి సన్మార్గంలో పయనించాలని గవర్నర్ హితవుపలికారు. వచ్చే యేడాది భగవాన్ సత్యసాయి బాబా 100వ జన్మదిన వేడుకలలో భాగంగా శ్రీసత్యసాయి దివ్యాంగ జనసేవ జన్ కార్యక్రమంను తన చేతుల మీదుగా ఈ పవిత్ర వేడుకలలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధిధులు చక్రవర్తి, నాగానంద్, డా.మోహన్, రవ్యూకో హీరా,



గురుపౌర్ణమి వేడుకల్లో మాట్లాడుతున్న హిమాచల్ ప్రదేశ్ గరవ్నర్ శివప్రతాప్ శుక్ల
బాబా మహాసమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరుపుతున్న గవర్నర్ దంపతులు

శుక్ల మాటాల్డఉతూ, దేశ వ్యాప్తంగా గురుప్ణామి వేడుకలు ఎంతో పవిత్రంగా జరుపు కుంటున్నారని, సత్యసాయి అనుగ్రహం వల్ల తాను ఇక్కడ జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అందరినీ ప్రేమించి అందరికీ సేవ చేయాల్సిన ఆవశ్యకతను బాబా నొక్కి చెప్పారని, ప్రపంచం మొత్తం ఐక్యత కోరుకుంటున్నదన్నారు. విశ్వాసాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతూ గురువు యొక్క పాదపద్మముల వద్ద తనను తాను సమర్పించుకున్నప్పుడే గురువు యొక్క ఆశీర్వాదం అంతర్లీనంగా వస్తుందని, అది మనస్సును తాకినప్పుడు మనిషి తన శరీర అనుభూతిని కోల్పోతాడన్నారు. చాలా కాలం తరువాత తాను ప్రశాంతి నిలయం చేరుకోగల గొప్ప సందర్భం, అవకాశం తనకు కల్పించి నందుకు గవర్నర్ ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అందరికీ సేవ చేస్తూ, అందరినీ విముక్తులను చేస్తూ ఎదగడానికి ఇక్కడికి వచ్చామని, జీవితంలో ఏదిఅవసరమో అది మాత్రమే భగవంతుడి నుండి వెతకాలని, మనకు ఏది ఏయ్యమైన, అవసరమైన వాటిని ఆయన మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

**హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌కు ఘనస్వాగతం, ఘన వీడుకోలు:** ప్రశాంతి నిలయంకు రెండు రోజుల పర్యటన నిమ్తితం పుట్టపర్తి విచ్చేసిన హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివప్రతాప్ శక్లకు పలువురు అధికారులు, నాయకులు ఘనంగా స్వాగతం, వీడ్కోలు పలికారు. శనివారం రాత్రి పుట్టపర్తి చేరుకున్న గవర్నర్ దంపతులకు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్పి వి.రత్న, శ్రీసత్యసాయి సెంట్రల ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర , అడిషనల్ ఎస్పి ఎన్.విష్ణులు ఘనంగాస్వాగతం పలికారు.

అలాగే ఆదివారం మధ్యాహ్నం పుట్టపర్తి ప్రశాంతి నియలంలోని శాంతిభవన్ అతిథిగృహం వద్ద గవర్నర్‌కు ఎస్‌పి వి.రత్న, ఎఎస్‌పి విష్ణు, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఎస్‌పి వాసుదేవన్, ఏఆర్‌డిఎస్‌పి విజయ్‌కుమార్, కదిరి డిఎస్‌పి శ్రీలత, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధులు, తహశీల్దార్ వేణుగోపాల్, ప్రోటోకాల్ తహశీల్దర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

## ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్

**విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త:** వర్షాలు వరదలు ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్ సరఫరా వ్యవస్థను ముద్దప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇంధన శాఖ కార్యదర్శి కె విజయానంద్ ఆదేశాలమేరకు ఎప ్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ త్వరితగతిన పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈచర్యల్లో భాగంగా అన్ని సెక్షన్ కార్యాలయాల్లో స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు , అవసరమైన సామాగ్రి సిబ్బందిని అందుబాటులో ఉంచడం ద్వారా పునరుద్దరణ చర్యలు త్వరితగతిన చేపట్టగలిగామన్నారు. వర్షాల కారణంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 5సర్కిళ్ళలోని 24 మండలాలు,



140 గ్రామాల్లో 47,999 సర్వీసు కనెక్షన్లకు విద్యుత్ అంతరాయం ఏర్పడగా నెలకొరిగిన విద్యుత్ స్తంబాలను తెగిపడిన విద్యుత్ తీగలను పడిపోయిన ట్రానా స్ఫర్మర్ల స్ట్రక్చర్లను యుద్ధప్రాతి పదికన సరిచేయడం జరిగిందన్నారు. వినియో గదారుల నుంచి టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కంట్రోల్ రూమ్‌నెంబర ్లకు వచ్చిన ఫిర్యాదులను కాల్ సెంటర్ సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసుకుని వాటిని క్షేత్రస్థాయి సిబ్బందికి త్వరితగతిన తెలియజేయటం ద్వారా తక్కువ సమయంలో విద్యుత్తును పురరుద్ధరించగలిగామన్నారు. సంస్థ పరిధిలోని 5సర్కిళ్లలో నష్టం సంభవించగా అందులో ప్రధానంగా రాజమండ్రి ఏలూరు, సర్కిళ్లలోనే ఎక్కువనష్టం వాటిల్లిందని తెలిపారు. కుక్కునూరు , వేలేరుపాడు, రాజీవ్ నగరం, మారేడుమిల్లి లోని 33/11కేవి విద్యుత్ సబ్‌స్టేషన్స్ 4దెబ్బతినగా వాటిని పునరుద్ధరించామన్నారు. సంస్థ పరిధిలోని 5సర్కిళ్లలో ఇప్పటివరకు గుర్తించిన సమాచారం మేరకు 24మండలాలకు 24,140గ్రామాలకు 140, 47,999 సర్వీసు కనెక్షన్లకు 47,99 , 33కెవి ఫీడర్లు 17కి, 17శ్రీకాకుళంలో 1, విజయనగరంలో 5, విశాఖలోని 9, రాజమండ్రిలో 1, ఏలూరులో 1, 11కేవీ ఫీడర్లు 68కి 68, 33కెవి స్తంభాలు 26కి 26, 11కెవి స్తంభాలు 355కి 314, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు 137కి 129, వ్యవసాయ కనెక్షన్లు 1837కి 1351 సర్వీసులను అతి తక్కువ సమయంలో పునరుద్ధరించినట్లు వెల్లడించారు. టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు కార్పొరేట ఆఫీసు 9440816373, శ్రీకాకుళం 9490612633, విజయనగరం 9490 610102 విశాఖపట్నం, 7382299975, రాజమండ్రి 7382299960, ఏలూరు 9440 902926 సంబందిత సెక్షన్ కార్యాలయాలకు తెలియజేసి పరిష్కారం పొందవచ్చని సీఎండీ పృథ్వీతేజ్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

# తిరుపతి ఐఐటికి 'అమర్‌రాజా సహకారం'



తిరుపతి ఐఐటిలో భాగస్వామ్య పత్రాలు ఇస్తున్న గల్ల జయదేవ్

**శ్రీకాళహస్తిరూరల్,జూలై 21 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తిరుపతి ఐఐటి పరిపాలనలో తమ వంతు సహకారం అందిస్తామని అమర్‌రాజా ప్రకటించింది. ఆదివారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటి ఆరవ స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ సంబరాలకు డైరెక్టర్ కెయన్ సత్యనారాయణ అధ్యక్షత వహించగా ఛైర్మెన్ సజ్జాన్ జిందాల్ హాజరయ్యారు. ముఖ్యఅతిధిగా ఇన్ఫోసిస్ పొండర్ ఛైర్మెన్ క్రిస్ గోపాలకృష్ణన్ డాకర్ రమాదేవి గౌరినేని హాజరయ్యారు.సుమారు 6 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన తిరుపతి ఐఐటికి సొంత భవనాల నిర్మాణానికి నాలుగు సంవత్సరాలు పట్టిందని డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. రెండు సంవత్సరాలుగా ఏర్పేడు వద్ద ఏర్పాటు చేసిన సొంత భవనాల్లో విద్యాబోధన జరుగుతుందని వివరించారు. సకల సదుపాయాలతో నిర్వహిస్తున్న తిరుపతి ఐఐటిని జాతీయస్థాయిలోని విద్యాసంస్థల్లో ఒకటి చేయాలన్నది లక్ష్యంగా వివరించారు. ఇందుకు గాను తాము తమ సిబ్బంది కృషి చేస్తున్నామన్నారు. తిరుపతి ఐఐటిలో అమర్‌రాజాకు చెందిన డాక్టర్ ఆర్ఎన్ గల్లా ఛైర్‌ప్రొఫేసర్ షిప్‌ను చేయ టానికి ముందుకు రావటం అభినందనీయం అన్నారు.

**అమర్‌రాజా భాగస్వామ్యం అభినందనీయం:** తిరుపతి ఐఐటిలో అమర్‌రాజా ఎనర్జీ మరియు మొబిలిటి ప్రముఖ ప్రొవైడర్ సమగ్ర బ్యాటరీ పరిష్కారాలకు సంతకం చేయటం అడ్వాన్స్‌డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీస్‌లో డాక్టర్ ఆర్ఎన్ గల్లా విజిటింగ్ చైర్ ప్రొఫేసర్‌షిప్‌ని స్థాపించటానికి ముందుకు వచ్చారు.ఈ విషయాన్ని ఓ ప్రకటన ద్వారా జయదేవ్ గల్లా ప్రకటించారు. విజిటింగ్ చైర్ ప్రొఫేసర్ షిప్ 2025 నుంచి పదేళ్ళ పాటు కొనసాగుతుందని ప్రకటించారు.

**అత్యుత్తమ విద్యా గౌరవం:** ఐఐటి డైరెక్టర్ ప్రొఫేసర్ కె.ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రొఫేసర్ షిప్ అనేది ఒక అధ్యాపకుడికి ఒక విద్యాసంస్థ అందించే అత్యున్నత విద్యాగౌరవం గుర్తించబడిన ప్రాంతాల్లో వారి అత్యుత్తమ పనికి గుర్తింపు అన్నారు. ముందుకు వచ్చిన అమర్ రాజాను మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నట్లు వివరించారు. ఛైర్మెన్ సజ్జాన్ జిందాల్ మాట్లాడుతూ తిరుపతి ఐఐటిలో చైర్ ప్రొఫేసర్ షిప్ అమరరాజా ముందుకు రావటం తనకు ఎంతో సంతోషంగా ఉందని అభినందించారు.ఈ ఐఐటిని ప్రపం చస్థాయి గుర్తింపు తీసుకురావటానికి కృషి చేస్తామన్నారు. 2047 నాటికి వీక్షిత్ భారత్‌లోకి అమర్‌రాజా సంస్థల సహాకారం ఎంతో దోహద పడుతుందని ఇన్ఫోసిస్ ఛైర్మెన్ క్రిస్ గోపాల కృష్ణన్ అభినందించారు. అమర్‌రాజా భాగస్వామ్యంపై ఆర్‌అండ్‌డికి మద్దతు ఇవ్వాలని, స్వీకరించాలని ప్రోత్సహించారు. అకాడమి శ్రేష్టతను గుర్తించటానికి వేగవంతం చేయటానికి ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ.వి.చార్జర్‌లు,లి-అయాన్ బ్యాటరీ ప్యాక్ అసెంబ్లీ, ఆటోమోటివ్, ఇండస్ట్రీయల్ లూబ్రికెంట్లు, కొత్త కెమిస్ట్రాలు అమర్‌రాజా సొంతం అన్నారు. అమర్ రాజా ప్రధాన టెలికాం సర్వీస్, ప్రొవైడర్లు, టెలికం పరికరాల తయారిదారులుగా యుపిఎస్‌కి ప్రధాన సరఫరాదారులుగా ఉన్నారన్నారు.

# జగన్‌కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలి..

## అబద్ధాలతో 'కూటమి' ప్రభుత్వంపై బురద జల్లి, మళ్లీ సిఎం కావాలనే కలలు

## ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే జగన్ రెడ్డినేకాదు.. ఎవరిపైనైనా కేసులు

## మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత



**అమరావతి, జూలై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు ఛీకొట్టి ఛీత్కరించినా.. వైఎస్సార్సీ నేతలు తీరుమార్చుకోవటం లేదని, వారి అబద్ధాలకు అడ్డూ, అదుపూ లేకుండా పోతోందని హోం మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. అధికారం కోల్పోవటంతో జగన్‌రెడ్డికి ఏం మాట్లాడాలో తెలియటం లేదన్నారు. అసత్యాలు, అబద్ధాలతో 'కూటమి' ప్రభుత్వంపై బురద జల్లి, మళ్లీ సిఎం కావాలనే కలలు కంటున్నారని అన్నారు. ఆ అబద్ధాలను ప్రజలు నమ్మరని మంత్రి అనిత పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి అనిత మీడి యాతో మాట్లాడారు. ప్రజల చేత ఛీత్కరించబడిన పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి నేడు ప్రజల్లో విషపు బీజాలు నాటటానికి యత్నిస్తున్నారని అన్నారు. ప్రజల్లో భయాన్ని సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. వైసిపి పాలనలో పోలీసులను చెప్పుచేతల్లో పెట్టుకుని రాజారారెడ్డి రాజ్యాంగాన్ని నడిపారన్నారు. జగన్‌రెడ్డి ఉంటే ఇక బ్రతకలేమనే అభిప్రాయంలోకి నాడు ప్రజలు వచ్చారన్నారు. జగన్‌రెడ్డి అరాచకాన్ని తట్టుకోలేకనే వైసిపికి 11 సీట్లు ఇచ్చి పాతిపెట్టారని అన్నారు. అబద్ధాలు మాట్లాడటం జగన్‌రెడ్డికి సిగ్గు అన్పిం చటం లేదో? కానీ వింటున్న జనాలు సిగ్గుపడుతున్నారని మంత్రి అనిత వ్యాఖ్యానించారు. ఎందుకు ఓడిపోయారో తెలుసుకోకుండా, శవరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. 36 రాజకీయ హత్యలు, 300కు పైగా హత్యాయత్నాలు, 30 ఆత్మహత్యలు, 560కు పైగా ప్రైవేటు ఆస్తుల ధ్వంసం చేశారని 1000 వరకు దాడులు, దౌర్జన్యాలు చేశారని అన్నారు. పరామర్శకు వెళ్లి పచ్చి అబద్ధాలు, అసత్యాలు చెబుతున్నారని అన్నారు. వాటికి సంబంధించిన వివరాలు వెంటనే ఇవ్వాలన్నారు. వివరాలు ఇవ్వకుంటే తప్పుడు ఆరోపణలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. నిజంగా రాజకీయ హత్యలు జరిగింది నాలుగు మాత్రమే అని, జరిగిన హత్యలన్ల కూడా ముగ్గురు టిడిపి నాయకులే చనిపోయారన్నారు. క్రైమ్ నెంబర్ 137-24 ప్రకారం జూన్ 4న దుగ్గిరాల పోలీసుస్టేషన్ పరిధిలో హత్య జరిగిందని, చనిపోయిన వ్యక్తి ఖాశీం. టిడిపి నాయకుడన్నారు. చంపిన వ్యక్తి కమలన వైసిపికి చెందిన వ్యక్తి అని తెలిపారు. క్రైమ్ నెంబర్ 92-24 ప్రకారం వెల్దుర్తిలో జూన్ 9న టిడిపి నేత ఎం గిరినాథ్ చౌదరిని వైసిపి నేతలు సుదేపల్లి రమేష్ తదితరుల చంపారన్నారు. పుట్లూరు మాత్రమే వైసిపి నేత ఎరకయ్య చనిపోయాడన్నారు. క్రైమ్ నెంబర్ 148-24 రాయదుర్గం పోలీసుస్టేషన్ పరిధిలో గొల్ల ఆదికేశవులను వైసిపి నేతలు కేశవరెడ్డి తదితరులు హతమార్చారన్నారు. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబ్ ఉందని దాన్ని జగన్‌రెడ్డి ఖూనీ చేశారన్నారు. సిసి కెమెరాలు ఫింగర్ ఐడెంటిఫికేషన్ ఏదీ లేన్నారు జగన్‌కు కాపలాకాయటానికి మాత్రమే పోలీసులను ఉపయోగించుకున్నారని అన్నారు.

**అసెంబ్లీకి వస్తే బంఢారం బయటపడుతుందని జగన్ నాటకం:** ఈనెల 22వ తేదీ నుంచి అసెంబ్లీ ఉండటంతో అసెంబ్లీకి వస్తే జగన్ బంఢారం బయట పడుతుందని ఢిల్లీలో ధర్నా అంటూ నాటకాలు ఆడుతున్నారని మంత్రి అనిత ఎద్దేవా చేశారు.

# శ్రీకాళహస్తిలో దుర్యోధన దుశ్శాసన వధ

## ఆకట్టుకున్న రంగస్థల కళాకారుల ప్రదర్శనలు

**శ్రీకాళహస్తి, జూలై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరా లయానికి అనుబంధమైన ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన, దుశ్శాసన వధ కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. నేటి తరానికి భారత,భాగవతం, ఇతిహాసాలంటే ఏమిటో తెలియని ఆయోమయ పరిస్థితి చోటు చేసుకుంది. ఈ తరుణంలో ప్రతి ఏటా శ్రీకాళ హస్తీశ్వరాలయం నిర్వహించే ధర్మరాజుల స్వామి తిరునాళ్ళ సందర్భంగా భారతం అంటే ఏమిటి? సారాంశం ఏమిటి? ఎందుకు యుద్ధాలు చేశారనే అంశాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించే రంగస్థల నాటక బృందాలతో ప్రదర్శిస్తున్నారు. దాంతో కొంత వరకు అయినా భారతం గురించి యువతకు అవగాహన రావటానికి ఎంతో దోహద పడుతుంది. భారత పఠనంలో ఆదివారం చివరి ఘట్టాలు దుర్యోధన దుశ్శాసన వధ వచ్చింది. ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు చుట్టుపక్కల నుంచే కాకుండా ఆదివారం కావటంతో పట్టణానికి చెందిన వేలాదిమంది భక్తులు కదలి వచ్చారు. ఆలయ ఆవరణ లోని ఓ మూల దుర్యోధనుడు, దుశ్శాసనుని మట్టివిగ్రహాల్ని



దుర్యోధన దుశ్శాసన వధ దృశ్యం

ఏర్పాటుచేశారు.నాడు భారత యుద్ధంలో దుర్యోధ నుడు నీటి మడుగులో దాక్కోటం, ఆతన్ని బయటకు రప్పించుటకు భీముడు ప్రయత్నించటం గదా యుద్ధంలో శ్రీకృష్ణుడు గడ్డిపరకను చీల్చి అటుఇటు వేయటం లాంటి సన్నివేశాల్ని ఎంతో చక్కగా ప్రదర్శించి భక్తుల మన్ననల్ని అందుకున్నారు. కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌వియస్ఎస్ మూర్తి పూజలు ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో లక్ష్మయ్య, ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, మల్లికార్జున్ ప్రసాద్, దుర్గాప్రసాద్ ఉత్సవాలను పర్యవేక్షించారు, వేదపండితుడు అర్ధగిరి పాల్గొన్నారు.



ఆదివారం జనసేన కార్యాలయంలో పార్టీ క్రియాశీలక సభ్యులకు బీమా చెక్కులు అందజేసిన నాగబాబు

# కార్యకర్తల సంక్షేమమే పవన్ లక్ష్యం: నాగబాబు

## 81 కుటుంబాలకు రూ.4కోట్ల 5లక్షల బీమా చెక్కుల పంపిణీ

**అమరావతి, జూలై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజల అదృష్టం బాగుండి 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చంద్రబాబునాయుడు వంటి గొప్ప అడ్మినిస్ట్రేటర్ ముఖ్యమంత్రి అయ్యారని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగాబాబు అన్నారు. మానవతావాది అయిన పవన్‌కళ్యాణ్ డిప్యూటీ సిఎం అయ్యారన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు దాకటముందే వైసిపి నేతలు పనికిమాలిన కామెంట్లు చేస్తున్నారని అన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చినపుడు మనం 6 నెలల సమయం ఇచ్చామని అన్నారు. అయితే ఇపుడు వారు కనీసం మూడు నెలల సమయం కూడా ఇవ్వకుండా కాట్ల కుక్కల్లా మీద పడుతున్నారని అన్నారు. వాళ్లకు యాంటీ రాబీస్ ఇంజక్షన్ వేసి సైలెంట్‌గా కూర్చొబెడతామని అన్నారు. వైసిపి హయాంలో అవినీతికి పాల్పడ్డ ఏ ఒక్కరూ కూడా తప్పించుకోలేరన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఇక్కడి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలోన క్రియాశీలక సభ్యులకు సంబంధించిన బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నాగబాబు మాట్లాడారు. సభ్యత్వం ఉన్నవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.5లక్షల బీమా చెల్లిస్తామని అన్నారు. ఇటీవల కాలంలో వేర్వేరు ప్రమాదాల్లో 81 మంది జనసేన క్రియాశీలక సభ్యులు మరణించారని తెలిపారు. వారి కుటుంబాలకు నాగబాబు చేతులమీదుగా రూ.5 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం నాగబాబు మాట్లాడారు. ఎంతోమం దికి పవన్‌కళ్యాణ్ తనకు చేతనైన సాయం అందించారని తెలిపారు. అందుకే ఈ రోజు ఆయన ఈస్థితిలో ఉన్నారన్నారు. జగన్‌రరెడ్డి తన జేబు నుంచి పది రూపాయలు తీసి ఇవ్వటం తాను ఇంత వరకు చూడలేదన్నారు. అబద్ధాలు చెప్పటంలో జగన్ డాక్టరేట్ పొందారని నాగబాబు వ్యాఖ్యానించారు.

**ఆపత్కాలంలో అండగా నిలిచే కార్యక్రమం: జనసేన ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్**

జనసేన ఎమ్మెల్సీ, పార్టీ అధ్యక్షుని వ్యక్తిగత రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ మాట్లాడుతూ, ఆపత్కాలంలో కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవాలన్న లక్ష్యంతోనే తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

# గ్రాండ్ ట్రంక్ మార్గంలో ట్రిప్లింగ్ పనులు

## తిరుపతి-విశాఖపట్నం డబుల్ డెక్కర్ సహా పలు రైళ్ల రద్దు, మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రాండ్ ట్రంక్‌రైలు మార్గంలో దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లోని విజయవాడ-గూడూరు సెక్షన్ అప్పికట్ల, నిడుబ్రోలు, చుండూరు స్టేషన్‌ల మధ్య యుద్ద ప్రాతిపదికన జరుగుతున్న మూడవ రైలు మార్గం సాంకేతిక పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైలు సర్వీసులను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు**

ప్రతి, బుధ, శుక్ర, ఆదివారాల్లో తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 22708న ఈ నెల 28, ప్రతి సోమ వారం, గురు, శనివారాల్లో విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22708 డబుల్ డెక్కర్ట్ త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 29 వరకు రద్దు చేశారు. విజయవాడ నుంచి గూడూఉల మధ్య తిరిగే నెంబర్ 12744 ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 30 వరకు, గూడూరు నుంచి విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 12743 విక్రమసింహపురి అమరావతి ఇంటర్ సిటి ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఈ నెల 31 వరకు రద్దు చేశారు. విజయవాడ-గూడూరు- విజయ వాడల మధ్య తిరిగే నెంబర్ ఈ మధ్య తిరిగే నెంబర్ 07500, 17260, 17259 మెమో ప్రత్యేక రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు. అలాగే గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్07458 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31 వరకు విజయవాడ-ఒంగోలు- విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07461/07576 ప్రత్యేక మోమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 30 వరకు రద్దు చేశారు.

**దారిమళ్లించిన రైళ్లు**

ఈనెల 22, 29 తేదీల్లో సోమవారాల్లో ఎర్నాకులం నుంచి హౌరా బయ ల్దేరే నెంబర్ 22878 అంత్యోద ఎక్స్‌ప్రెస్‌ను రేణిగుంట, ఎర్రగుంట్ల, నంద్యాల, గుంటూరు, క్రిష్ణ కెనాల్ స్టేషన్‌ల మీదుగా మళ్లించారు. అలాగే ఈ నెల 22, 29 తేదీల్లో సోమవారాల్లో శాంత్రగచ్చి నుంచి తాంబరంకు బయల్దేరే నెంబర్ 22841 అంత్యోదయ ఎక్సప్రెస్‌ను క్రిష్ణ కెనాల్, గుంటూరు నంద్యాల, ఎర్రగుంట్ల, రేణిగుంట, చెన్నై ఎగ్మోర్‌లో మీదుగా, ఈ నెల 22న సోమవారం హౌరా నుంచి బెంగుళూరు బయల్దేరే నెంబర్ 22863 ఎసి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను క్రిష్ణ కెనాల్, గుంటూరు, నంద్యాల, ఎర్రగుంట్ల, రేణిగుంట మీదుగా, ఈనెల 23, 30 తేదీల్లో మంగళ, ఆదివారాల్లో మదురై నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12651 తమిళనాడు సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను చెన్నైఎగ్మోర్, రేణిగుంట, ఎర్రగుంట్ల, నంద్యాల, గుంటూరు, క్రిష్ణ కెనాల్‌ల మీదుగా మళ్లించారు. మరో ఇరవై రైలు సర్వీసులు నిర్ణీత సమయం కంటే ఆలస్యంగా నడుపుతున్నట్లు (రీ షెడ్యూల్ చేసినట్లు) రైల్వే వర్గాలు తెలిపాయి.

వార్త

మనుషులందరూ వృద్ధులుగా మారతారు, కానీ మంచివారుగా మారడం అరుదు.

-స్వీడెన్ బర్గ్

# ఇజ్రాయెల్‌కు చెంపపెట్టు!

దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇజ్రాయిల్ పాలస్తీనా వివాదం, పరస్పర దాడులపై అంతర్జాతీయ న్యాయస్థానం స్పందించింది. 57 ఏళ్లనుంచి ఇజ్రాయిల్ ఆక్రమించిన భూభాగాల్లో పాలస్తీనాపై ఇజ్రాయిల్ పాలనను తీవ్రస్థాయిలో తప్పుపట్టింది. నవాఫ్ సలామ్ అధ్యక్షతన ఉన్న15మంది అంతర్జాతీయ న్యాయస్థానం జడ్జిలు సలహాపూర్వకమైన అభిప్రాయం వ్యక్తం చేయడం ఇప్పుడు ప్రపంచదేశాలను కూడా ఆలోచింపచేస్తోంది. ఎట్టిపరిస్థితుల్లోను పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించేదిలేదని స్పష్టంచేస్తున్న ఇజ్రాయిల్‌కు ఈ తీర్పు ఒకవిధంగా చెంపపెట్టులాంటిదే అయినా కూడా తాము ఐసిజెపరిధిలోకి రామంటూ రష్యాలాగే మొండి వాదన లేవదీసింది. అంతర్జాతీయ న్యాయస్థానం అభిప్రాయంతో పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించేదిశగా అంతర్జాతీయ అభిప్రాయం బలంగా సాధించే అవకాశాలు పాలస్తీనా వాసులకు లభించింది. వెస్ట్‌బ్యాంక్, తూర్పు జెరూసలెంలో ఆక్రమణదారుగా ఇజ్రాయిల్ అనుసరించే అనేక విధానాలను అంతర్జాతీయ న్యాయమూర్తులు తాజా ఆదేశాల్లో ప్రస్తావనకు తెచ్చారు. ఆ ప్రాంతాల్లో సహజ వనరులు ఉపయోగించుకోవడం అక్కడి భూభాగాలను తమదేశంలో కలిపేసుకోవడం శాశ్వత నియంత్రణలో ఉంచుకోవడం, పాలస్తీనావాసులపై వివక్ష చూపించడం వంటి చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయని న్యాయమూర్తులు ఏకగ్రీవ అభిప్రాయంతో తప్పుపట్టారు. ఈచర్యలన్నీ కూడా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంగించడమేనని అన్నారు. బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాలపై ఇజ్రాయిల్‌కు సార్వభౌమాధికారం ఎందుకుంటుందని ప్రశ్నించారు. పాలస్తీనా ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కులు అణిచివేస్తున్నట్లు న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఇక పాలస్తీనా ఆక్రమిత భూభాగాల్లో ఇజ్రాయిల్ ఉనికిని మరింత పెంచేందుకు వీలుగా ఇతర అగ్రదేశాలు ఎలాంటి సాయం చేయకూడదని అన్నారు. ఈఒప్పంద విధానం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని అక్కడ సెటిల్‌మెంట్ల నిర్మాణాన్ని తక్షణం నిలిపివేయాలని, ఇప్పటికే నిర్మించిన వాటిని తొలగించాలని హేగ్‌లోని అంతర్జాతీయ కోర్టు ఆదేశించింది. ఆక్రమణదారుగా తన హోదాను ఇజ్రాయిల్ దుర్వినియోగం చేసిందని, ఇలాంటి చర్యలవల్ల ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో ఇజ్రాయిల్ ఉనికి చట్టవిరుద్ధం అయిందని అన్నారు. ఇలా తీవ్రస్థాయిలో అంతర్జాతీయ న్యాయస్థానం అక్షింతలువేసినా ఇజ్రాయిల్ ప్రధాని వైఖరిలో సుతరాము మార్పురాకపోవడంవిచిత్రం. యూదులను వారి సొంత భూభాగాల్లో ఆక్రమణదారులుగా ఎలా గుర్తిస్తారన్నారు. ఐసిజెలో వెలువడిన తప్పుడు నిర్ణయాలు వాస్తవాలను మార్చలేవని ఎదురుదాడికి దిగారు. అసలు అంతర్జాతీయ కోర్టులో తన వాదనలు వినిపించేందుకు తన న్యాయవాదుల బృందాన్ని కూడా ఇజ్రాయిల్ పంపించలేదు. లిఖితపూర్వక వాదనలు మాత్రమే ఇచ్చింది. పైగా ఐసిజెకు సమర్పించిన నివేదికలు ఇజ్రాయిల్ భద్రతకు ముప్పుగా ఉన్నాయని, పక్షపాతంతో ఉన్నాయంటూ కొత్త వాదనలు లిఖితపూర్వకంగా ఇచ్చారు. వాస్తవానికి ఐక్యరాజ్యసమితి అసెంబ్లీ 2022లోనే అంతర్జాతీయకోర్టు తన సలహాపూర్వక అభి ప్రాయం చెప్పాలని కోరింది. ఇజ్రాయిల్ ఆక్రమిత పాలస్తీనా ప్రాదేశిక ప్రాంతంలో న్యాయపరమైన సమస్యలు, విధి విధానాలు, కార్యాచరణలపై స్పందించాలని కోరడంతో హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం ఈతీర్పును ప్రకటించింది. న్యాయమూర్తులు తమ తీర్పులో పాలస్తీనాప్రాంతాల్లో ఇజ్రాయిల్ తిష్టవేసుకోవడం అక్రమమని వెంటనే ఆక్రమిత ప్రాంతం నుంచి వైదొలగాల్సిందేనని రూలింగ్ ఇచ్చింది. గడచిన ఫిబ్రవరిలోనే అంతర్జాతీయ కోర్టు ఐక్యరాజ్యసమితి పరిధిలోని దేశాల విజ్ఞప్తిమేరకు విచారణ ప్రారంభించింది. సమితి సభ్యదేశాలు కూడా ఇజ్రాయిల్ పాలస్తీనా వివాదానికి ముగింపు ఇవ్వాలని కోరడంతో విచారణను కోర్టు వేగవంతం చేసింది. 57 ఏళ్లుగా సాగుతున్న ఈ ఆక్రమణ వివాదం ఇలాగే కొనసాగితే మధ్యప్రాచ్యదేశాల సుస్థిరతకు ముప్పు ఏర్పడుతుందని సమితి నిపుణులుసైతం హెచ్చరించారు. ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఉన్న అమెరికా ఇతరమిత్రదేశాలు న్యాయబద్ధంగా అక్కడినుంచి ఉపసంహరించుకునేందుకు సుతరాము ఇష్టపడటంలేదు. ఇజ్రాయిల్ దాడులను అడ్డుకునేందుకే 1964లో పాలస్తీనా విమోచన గ్రూపులు ఒక సమాఖ్యగా ఏర్పడ్డారు. పాలస్తీనా విమోచన సంస్థగా ఏర్పాటు కావడం ఆనాడు యాసర్ అరాఫత్‌ను తమ నేతగా ఎంచుకోవడం జరిగింది. పీఎల్వోగా పిలిచే ఈ సంస్థ ఆధ్వర్యంలోనే ఇజ్రాయిల్, పాలస్తీనాల మధ్య దాడులు మరింత ముమ్మరం అయ్యాయి. 1993లోఫ్రాన్స్‌లోని ఓస్లోలో శాంతి చర్చలుజరిగినా ఒక కొలిక్కిరాలేదు. ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రత్యేక దేశంగా అంగీకరించేదిలేదని స్పష్టంచేయడంతో అప్పటినుంచి ఉగ్రవాదం రూపంలో దాడులు పరస్పరం జరుగుతూనే ఉన్నాయి. తాజాగా వెస్ట్ బ్యాంక్, గాజాస్ట్రిప్ ప్రాంతాల్లో జరుగుతున్న ఇజ్రాయిల్ దాడుల్లో వేలాదిగా పౌరులు మరణించారు. అంతకు ముందు పాలస్తీనాకు మద్దతుగా హమాస్ నిర్వహించిన దాడుల్లో తమ ఇజ్రాయిల్ ప్రజలు 1200 మందికిపైగా మరణించారని, తమ సార్వభౌమత్వంపై దాడిని ఎంత మాత్రం అంగీకరించేదిలేదంటూ ఇజ్రాయిల్ పాలస్తీనాపై ముప్పేటదాడిని కొనసాగిస్తోంది. ఐక్యరాజ్య సమితీ కూడా ఇప్పటికీ ఈ దాడిపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. సరికదా దౌత్యపరమైన చర్చలు కూడా చేయకపోవడంతో పాలస్తీనావాసుల్లో సమితిపట్ల విశ్వాసం సన్నగిల్లు తోంది. ఇంతజరుగుతున్నా కాల్పుల విరమణకు ఇజ్రాయిల్ ససేమిరా అనడం నిర్లక్ష్యవైఖరిని స్పష్టంచేస్తోంది. ఇప్పు డు అంతర్జాతీయ న్యాయస్థానం వెలువరించిన తీర్పుతో అయినా నైతిక బాధ్యతగా ఆక్రమిత పాలస్తీనాను ఖాళీ చేయాల్సిన అవసరం ఇజ్రాయిల్‌కు గుర్తు చేస్తోంది. అయినా కూడా ఇజ్రాయిల్ సానుకూలంగా స్పందిస్తుందని ఎంతమాత్రం భావించలేం.

> బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.



జార్జ్ ఎలియట్

> సమస్యలను చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపై వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.



స్వామి వివేకానంద

# విద్యకు ఆరుశాతం నిధులు కేటాయించాలి!

**సాధారణంగా కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి ఒకటో తేదీ ప్రవేశపెడతారు. సార్వత్రిక ఎన్నికల వల్ల ఫిబ్రవరిలోమధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. నూతనంగా కొలువు తీరిన కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఈ నెల 23న పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. దేశంలోని బడుగు బలహీన వర్గాలకి నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికైనా పాలకులు రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రజలకు నాణ్యమైన విద్యను అందిస్తారని, ప్రపంచస్థాయి విద్యను అందుకోవడం కోసం భారతీయ విద్యార్థులు పాశ్చాత్య దేశాలకు వలస వెళ్లడాన్ని నియంత్రిస్తారని ఆశిద్దాం.**

పాకాల శంకర్‌గౌడ్

సమాజాన్ని చీకట్లోంచి వెలుగులోకి తీసుకువెళ్లే ఉద్యమమే విద్య. ఈ క్రాంతి ఉద్యమం నిరంతరం చైతన్యశీలంగా నిర్వహించాల్సిన బాధ్యత పాలకులు, పౌరసమాజంపై ఉంది. 21వ శతాబ్దంలో భారతీయ యువత ప్రపంచంతో పోటీపడాలని వారికి నాణ్యమైన విద్యను అందించాలని, వారిలో సృజనాత్మకతను పెంచాలని భారతప్రభుత్వం 29 జులై 2020 రోజున నూతన జాతీయ విద్యా విధానం ఎన్‌పి2020ను తీసుకొచ్చింది. నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం భారతదేశ జిడిపిలో విద్యారంగానికి కనీసం ఆరుశాతం నిధులను కేటాయించాలి. గత ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వం బడ్జెట్లో కేవలం 2.9 శాతం నిధులు (1,12,899 కోట్లు)మాత్రమే కేటాయించింది. ప్రపంచంలో నాణ్యమైన విద్యను అందించే దేశాలు వాటి బడ్జెట్లో ఆరుశాతంకన్నా ఎక్కువ నిధులనే కేటాయిస్తున్నాయి. ఉదాహరణకి నార్వే, చీలి దేశాల్లో 6.6 శాతం, ఇజ్రాయిల్, న్యూజిలాండ్‌లు 6.2 శాతం, ఇంగ్లాండ్ 6.1శాతం, అమెరికా ఆరు శాతం నిధులు కేటాయించి నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. స్వతంత్ర భారతంలో ఇప్పటివరకు విద్యారంగానికి ఆరుశాతంపైగా నిధులు కేటాయింపు ఎప్పుడూ జరగలేదు. ఇది పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనం. 1964లో కొఠారి కమిషన్ ప్రతిపాదన ప్రకారం దేశ జిడిపిలో విద్యారంగానికి కనీసం ఆరుశాతం బడ్జెట్ కేటాయింపులు చేయాలని సూచించాలి. 1986 జాతీయ విద్యావిధానం కూడా కొఠారి కమిషన్ చేసిన ప్రతిపాదనను అంగీకరించింది. ఈ ప్రతిపాదన ఇప్పటికీ అమలు కాలేదు. 26.5 కోట్ల మంది విద్యార్థులు, 14.9 లక్షల పాఠశాలలు, 95 లక్షల మంది ఉపాధ్యాయులతో భారతీయ విద్యావ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యావ్యవస్థగా గుర్తింపు పొందింది. అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అతిపెద్ద విద్యావ్యవస్థలో ఉన్న మనం విద్యారంగంలో అనేక విద్యాసంస్కరణలు తీసుకొచ్చినప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్య అందించడంలో సఫలీకృతం కాలేకపోయాం. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ ప్రకారం భారతదేశంలోనాణ్యమైన విద్య అందించకపోవడానికి ప్రధాన కారణాలుగా విద్యారంగానికి సరైన బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం. దేశంలో 33 శాతం టీచర్లు అర్హత కలిగిన వారు అందుబాటులో లేకపోవ డం, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు టీచర్లు అందిపుచ్చుకోకపోవడం, మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు రాణించేలా వారిలో సృజనాత్మకతను పెంచేలా కరికులం లేకపోవడం. దేశంలోని మెజారిటీ బడుల్లో మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడం



ప్రధానంగా మంచినీరు, పారిశుధ్య నిర్వహణ, విద్యుదీకరణ తరగతి గదులు చాలినంత అందుబాటులో లేకపోవడం. పై సమస్యలన్నింటికీ మూల కారణం బడ్జెట్లో విద్యారంగానికి నిధులు అధికంగా కేటాయించకపోవడం. ప్రజల జీవన ప్రమాణాలు వారి సామాజిక ఆర్థిక స్థితిగతులు వారికి అందించే విద్యపై మాత్రమే ఆధారపడి ఉంటాయి. ప్రపంచాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం విద్య మాత్రమే అనినెల్సన్ మండేలా చెప్పినమాటలు నేటిపాలకులు గమనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. అసర్ రిపోర్ట్ -2023ప్రకారం భారతదేశంలోని 26 రాష్ట్రాల్లో 28 జిల్లాల్లో 34,745 మంది 14-18 వయసు గల వారిని సర్వే చేస్తే వారిలో 42.7శాతం ఇంగ్లీష్‌లో కనీసం రెండు వాక్యాలు కూడా చదువలేకపోతున్నారు. రెండవ తరగతి పాఠ్యపుస్తకాలు వారి ప్రాంతీయభాషల్లో చదవడం లేదు. కేవలం 43శాతం మాత్రమే చతుర్విధ ప్రక్రియలు చేయగలుగుతున్నారు. ఈ రిపోర్టు ఆధారంగా విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు లోపించాయని మనకు స్పష్టంగా తెలుస్తుంది. 86.8 శాతం విద్యార్థులు మాత్రమే ఏదోఒక కాలేజీలో కానీ స్కూల్లో కానీ చదువుతున్నారు. మిగతావారు చదువుకోవడం లేదు. ప్రఖ్యాత అమెరికా సంస్థ బిఎవి గ్రూప్ వార్టన్ స్కూల్ ఆఫ్ యూనివర్సిటీ తయారు చేసిన వార్షిక నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యను అందించడంలో అమెరికా, ఇంగ్లాండ్ మొదటిరెండు స్థానాల్లో ఉండగా భారతదేశం 32వ స్థానంలో ఉంది. ఈ సర్వేను 78 దేశాల్లో వేలమంది ప్రజలతో ఈ సంస్థ నిర్వహించడం విశేషం. భారత ప్రభుత్వం పార్లమెంట్లో అధికారికంగా తెలిపిన వివరాల ప్రకారం భారతదేశం నుండిఉన్నత చదువులకు వివిధ దేశాలకు వెళ్తున్న విద్యార్థులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నారు. గతంతో పోలిస్తే 2023వ సంవత్సరంలో 68శాతం పెరుగుదలతో 750365 మందివిద్యార్థులు ఉన్నత చదువుల కోసం వేరే దేశాలకు తరలివెళ్లారు. ఒక సర్వే ప్రకారం ఇది ఇలాగే కొనసాగితే 2024 సంవత్సరంలో భారతదేశంనుండి 18 లక్షల విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం వేరే దేశాలకు వెళ్లే అవకాశం ఉంది. దేశంలో ప్రపంచస్థాయి నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడంతో ఈ విధంగా విద్యార్థులు వేరే దేశాలకు వెళ్తున్నారు. సాధారణంగా కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి ఒకటో తేదీ ప్రవేశపెడతారు. సార్వత్రిక ఎన్నికల వల్ల ఫిబ్రవరిలోమధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. నూతనంగా కొలువు తీరిన కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఈ నెల 23న పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. దేశంలోని బడుగు బలహీన వర్గాలకి నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికైనా పాలకులు రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రజలకు నాణ్యమైన విద్యను అందిస్తారని, ప్రపంచస్థాయి విద్యను అందుకోవడం కోసం భారతీయ విద్యార్థులు పాశ్చాత్య దేశాలకు వలస వెళ్లడాన్ని నియంత్రిస్తారని ఆశిద్దాం. •

# రోజురోజుకు పెరుగుతున్న మంచినీటి వ్యాపారం



మోటె చిరంజీవి

ఒకప్పుడు ఊళ్లో ఉన్నటువంటి ప్రజలంతా మంచినీళ్ల బాయి కాడికివెళ్లి, బాయి నీళ్లు తాగే వాళ్లు. తర్వాత నల్ల నీళ్లు తాగడం ఆరంభించారు. తరువాత మినరల్ వాట ర్‌కి అలవాటుపడ్డారు. ఇప్పటికీ కొన్నిచోట్ల నల్ల ద్వారా వచ్చే నీటినే పట్టుకొని మంచినీటిగా తాగుతున్నారు ప్రజలు. చాలా వరకు గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుని వాటి ద్వారా మినరల్ వాటర్‌ను తాగుతున్నారు. అంతలా మినరల్ వాటర్‌కు అలవాటుపడ్డారు. క్యాన్ల ద్వారా తీసుకుపోయే వాటర్ పోయి, వాటర్ బాటిల్స్ ద్వారా నీటిని తాగుతున్నారు. ఈ బాటిల్స్ కూడా 200 ఎంఎల్, 500 ఎంఎల్, 1 లీటర్, 2లీటర్లు, ఇరవై లీటర్లుగా అందు బాటులో ఉన్నాయి. ఆయా కంపెనీలను బట్టి మినరల్ వాటర్ లీటర్‌కు రూ.20 నుండి రూ.1500 వరకు ప్రజలు కొనుక్కొని తాగుతున్నారు. నీటి వ్యాపారం కాసుల వర్షం కురిపిస్తుంది. విచ్చలవిడిగా ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి నీటి శుద్ధి పేరుతో సాధారణ నీటిని నింపి ప్రజల గొంతును తడుపుతున్నారు. నిబంధనలకు నీళ్లు వదిలి ప్రమాణాలకు పాతరేస్తున్నారు. అత్యధిక శాతం కుటుంబాలు మినరల్ వాటర్ తాగడానికి అలవాటుపడడం వ్యాపారులకు వరంగా మారింది. గ్రామస్థాయి నుండి పట్టణస్థాయి వరకు ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్‌నే తాగుతున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సుమారు వెయ్యి నుంచి రెండువేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్‌ఓ ప్లాంట్లు గ్రామీణ స్థాయిలో తక్కువగాను, పట్టణ స్థాయిలలో ఎక్కువగాను ఉన్నాయి. నీటి శుద్ధి పేరుతో గ్రామస్థాయిలో అయితే రూ.10మించకుండా, పట్టణాల్లో అయితే లీటర్‌కు రూ.15 చొప్పున సరఫరా చేయగా వేసవిలో రూ.20కి పెంచి విక్రయించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రతి వార్డుకు, ప్రతి డివిజన్‌కు పదుల సంఖ్యలో ఆర్వోప్లాంట్‌లు పుట్టుకొచ్చి నీటి వ్యాపారం జరుపుతున్నారు. చాలా చోట్ల అనుమతి లేకుండానే నీటిని విక్రయిస్తున్నారు. నీటి శుద్ధి పేరిట వ్యాపారం చేస్తున్నటువంటి వారిపైఅధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఆర్వో (రివర్స్ అస్మసిస్) ప్లాంట్ల నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా శుద్ధ నీటి పేరుతో మోసం చేస్తున్నారు. మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ అర్హత కలిగిన వారిని టెక్నీ



షియన్‌గా నియమించాలి. పిహెచ్ (పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్) స్థాయి పది కంటే తగ్గకుండా చూడడంతోపాటు కాల్షియం, మెగ్నీషియం ఎంత మోతాదులో ఉందో గమనించాలి. శుద్ధి చేసిన నీటిలో టిడిఎస్ (టోటల్ డిజాల్వ్ సాలిడ్స్) స్థాయి గరిష్టంగా లీటర్‌కు 500 మిల్లీ గ్రాముల లోపు ఉండాలి. టిడిఎస్ సమతుల్యత పాటించకుండా నిర్దేశిత స్థాయిలో నీటి శుద్ధి చేయకుండానే నీటిని అమ్ముతున్నారు. తాగునీటిలో టిడిఎస్‌లో లెడ్, ఫ్లోరిన్, నైట్రేట్, క్లోరైడ్ వంటివి స్థాయి ఎక్కువగా ఉంటే దీర్ఘకాలంలో కాలేయం, జీర్ణకోశ, నరాల సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. గత 70 సంవత్సరాల్లో ప్రపంచ జనాభా మూడు రెట్లు పెరగగా నీటి వాడకం ఆరు రెట్లు పెరిగింది. ప్రైవేట్ కంపెనీలు అత్యధిక లాభాలకు నీటిని అమ్మడం అంటే అది మానవ జీవనానికి ఇబ్బందే. 75 శాతం వరకు నీటి వ్యాపారం కొన్ని యూరోపియన్ దేశాలు, అమెరికా బహుళజాతి కంపెనీల అదుపులో ఉంది. ఈ కంపెనీలు వివిధ దేశాల ప్రభుత్వాలపై నీటిని, నీటి నిర్వహణను ప్రైవేట్‌పరం చేయాలని ఒత్తిడి తీసుకువచ్చి విజయం సాధించాయి. 2002లో భారత ప్రభుత్వం జాతీయ జలవిధానాన్ని అమల్లోకి తెచ్చింది. జల విధానం రాకముందే భారతదేశంలో 1990లో జల వనరుల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ఇదే సంవత్సరం పార్లే కంపెనీ మనదేశంలో బిస్లరీ పేరుతో వాటర్‌బాటిల్స్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం మనదేశంలో సుమారు 3000 వరకు అనుమతి పొందిన, 12వేల వరకు అనుమతిపొందనివాటర్ బాటిల్ కంపెనీలు ఉన్నాయని అంచనాఉంది. ఇవేకాకపెప్సీ, కోకోకోల వంటి బహుళజాతి కంపెనీలు వివిధ బ్రాండ్ల పేరుతో నీటి వ్యాపారం చేస్తున్నారు. ఇవేకాక బేయిలీ, హిమాలయన్ మినరల్ వాటర్, మాణిక్చంద్ ఆక్సిరిచ్ మినరల్ వాటర్, టాటా ప్లస్, రైలు నీర్‌లు భారతదేశంలో అతిపెద్ద వాటర్ కంపెనీలు. 2022 సంవత్సరంలో రూ. 43,663 కోట్ల నీటి వ్యాపారం జరగగా, 2024 నాటికి రూ.50 వేల కోట్లకుపైగా నీటివ్యాపారం జరుగుతుందని అంచనా. ప్రకృతి సహజమైన నీరు సకల ప్రాణులకు ఏ విధంగా లభిస్తుందో, వాటర్ ప్లాంట్ ద్వారా కూడా సహజసిద్ధమైన వాటర్ మాదిరిగా లభించేలా ఆర్వోప్లాంట్లపైన అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి. వాటర్ ప్లాంట్ ద్వారా తాగు నీటిని అధిక రేట్లకుసరఫరా చేస్తున్నటువంటి వారిపై ఫిర్యాదు చేస్తేతగిన చర్యలు తీసుకున్నప్పుడే శుద్ధమైన నీటిని ప్రజలకు అందించగలుగుతాం. పాలకులు కూడా గ్రామ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యను అధిగమించడానికి ఉచితంగా మంచినీటిని సరఫరా చేసేందు కు ఉచితంగా సరఫరా చేసే మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. నల్లాలద్వారా విడుదల చేసేటటువంటి నీటిని శుద్ధిచేసి ప్రతి ఇంటికి సరఫరా చేయాలి. అధికంగా మొక్కలు పెంచుతూ, పర్యావరణా న్ని కాపాడుకున్నప్పుడు మాత్రమే నీటికాలుష్యం తగ్గి, శుద్ధమైన నీరు ప్రజలకు అందుతుంది. •

# 'సెల్' చెరలో బాల్యం బందీ!

డాక్టర్ కొల్లు శ్రీనివాస్

సెల్‌ఫోన్‌ల ఆగమనం ప్రపంచవ్యాప్తంగా కమ్యూనికేషన్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ మార్పుకు భారతదేశమేమీ మినహాయింపు కాదు. సెల్‌ఫోన్‌లు అనేకప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, బాల్యంపై వాటి ప్రభావం తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విధాన రూపకర్తలలో ఆందోళనకు గురిచేస్తోంది. మొబైల్ ఫోన్‌లకు సంబంధించిన అతిపెద్ద మార్కెట్‌లలో భారతదేశం ముందు వరుసలో ఉంది. దీనికిగల కారణం దేశంలో నానాటికీ పెరుగుతున్న యువజనాభా, వారి అవసరాల కోసం డిజిటల్ టెక్నాలజీని ఎక్కువగా స్వీకరించడం. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం, దేశంలో 2023 నాటికి 1.2 బిలియన్లకు పైగా మొబైల్ వినియోగదారులున్నారు. ఇందులో ముఖ్యంగా యువవినియోగదారులు అధిక సంఖ్యలున్నారు. ఇంటర్నెట్, మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 2022 సర్వేలో భారతదేశంలోని ఇంటర్నెట్ వినియోగదారులలో 40శాతం మంది 12నుండి 29సంవత్సరాల మధ్య వయస్సుగలవారని వెల్లడైంది. ఇది పిల్లలు, యుక్తవయసులలో మొబైల్ ఫోన్‌ల అధిక వ్యాప్తిని నొక్కి చెబుతుంది. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ 2023 సర్వే ప్రకారం పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నపాఠశాల పిల్లల్లో 42.9 శాతం మంది సోషల్ మీడియా ఖాతాలను కలిగి ఉన్నారు. 79శాతం మంది తమ మొబైల్‌లలో రోజుకు కనీసం రెండు గంటలు గడుపుతున్నారు. అదనంగా ఈ పిల్లల్లో 62.6శాతం మంది తమ తల్లిదండ్రులు మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తుండగా 30.2 శాతం మంది తమ సొంత ఇంటర్నెట్ ఆధారిత మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి ఫ్లాట్‌ఫారమ్‌లలో చాటింగ్ చేయడానికి 52.9శాతం మంది పిల్లలు స్మార్ట్‌ఫోన్ ఫీచర్లను ఉపయోగిస్తున్నారని సర్వే కనుగొంది. సెల్‌ఫోన్ల వినియోగం అనేది ముఖ్యంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రత్యేకించి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. మొబైల్ ఫోన్‌లలోని వివిధ అప్లికేషన్లు, ఫ్లాట్‌ఫారమ్‌లు విద్యావనరుల అందుబాటును సులభతరం చేశాయి. అలాగే పట్టణ గ్రామీణ విద్య మధ్య అంతరాన్ని చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గించాయి. మరీ ముఖ్యంగా కొవిడ్ సమయంలో దేశంలోని అన్ని పాఠశాలలు, శిక్షణా కేంద్రాలు ఆన్‌లైన్ బోధనకు మారినందుకు ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఫోన్ అనేది అనివార్యం అయింది. యునిసెఫ్ 2021లో జరిపిన ఒక అధ్యయనం ప్రకారం భారతదేశంలో 67శాతం మంది పాఠశాల వయస్సు పిల్లలు లాక్‌డౌన్ సమయంలో రిమోట్ లెర్నింగ్ కోసం మొబైల్ పరికరాలను ఉపయోగించారు. ఇక విద్యాపరమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ అధిక సెల్‌ఫోన్ వాడకం పిల్లల్లో అనేక మానసిక, ప్రవర్తనా సంబంధిత సమస్యలను లేవనెత్తింది.



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ 2020లో నిర్వహించిన ఒక అధ్యయనంలో ఎనిమిది నుండి 16సంవత్సరాల వయస్సుగల పిల్లల్లో 23 శాతం మంది వ్యసనం, ఆందోళన, నిరాశ లక్షణాలతో ప్రదర్శించినట్లు కనుగొన్నారు. సోషల్ మీడియా గేమింగ్ యాప్‌లకు వ్యసనపరులు కావడం ఈ మానసిక ఆరోగ్య సవాళ్లకు కారణం అవుతుంది. అలాగే ఎక్కువ సమయం సెల్‌ఫోన్‌తో గడపడంవల్ల పిల్లల మానసిక ఆరోగ్యంతోపాటు శారీరక ఆరోగ్యం కూడా ప్రభావితమవుతుంది. కంటి అలసట, సరైన భంగిమ, నిద్ర భంగం వంటి సమస్యలు సర్వసాధారణం అవుతున్నాయి. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 2022లో ప్రచురించిన నివేదికప్రకారం రోజూ మూడు గంటల కంటేఎక్కువ సేపు సెల్‌ఫోన్‌లను ఉపయోగించే 30 శాతం మంది పిల్లలు వివిధ కంటి సమస్యలతో బాధపడుతున్నారు. అదనంగా స్క్రీన్‌ల నుండి వెలువడే నీలి కాంతి నిద్ర విధానాలకు అంతరాయం కలిగిస్తుంది. ఇది నిద్రలేమికి దారి తీయడంతోపాటు మొత్తం ఆరోగ్యం, విద్యాపనితీరును ప్రభావితం చేస్తుంది. శారీరక, మానసిక దుష్ప్రభావాలతోపాటు సామాజిక అభివృద్ధినికూడా మొబైల్ ఫోన్స్ ప్రభావితం చేస్తున్నాయని ఇటీవలి అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇండియన్ జర్నల్ ఆఫ్ పీడియాట్రిక్స్ 2021లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం సెల్‌ఫోన్‌లతో ఎక్కువ సమయం గడిపే పిల్లలు ఒంటరితనానికి అలవాటుపడటంతోపాటు అతి తక్కువ సామాజిక నైపుణ్యాలను కలిగిఉండి ముఖాముఖి పరస్పర చర్యలలో పాల్గొనే తత్వాన్ని కోల్పోతున్నారని బహిర్గతం అయింది. సెల్‌ఫోన్ వినియోగాన్ని నియంత్రించడంలో తల్లిదండ్రులు, సమాజం పాత్ర కీలకం. 2022లో నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చేసిన ఒకసర్వేలో 60శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లల మొబైల్ ఫోన్ వినియోగం గురించి ఆందోళన చెందుతున్నారని పేర్కొనడం జరిగింది. ఇవన్ని అరికట్టాలంటే పెద్దల పర్యవేక్షణలో పిల్లలు రోజూ రెండు గంటలకు మించి మొబైల్స్ వాడకుండా చూడడంతోపాటు పిల్లలకు ప్లేగ్రౌండ్‌అందుబాటులో ఉండేలా చేయడం ద్వారా వారిని యాంత్రిక జీవనవిధానం నుంచి బయటకు తీసుకు రావొచ్చు. ఆటలద్వారా వారిలో మానసికోల్లాసాన్ని కలిగించవచ్చు. చాలామంది పిల్లలకు సైబర్ నేరాల గురించి తెలియక వ్యక్తిగత వివరాలను షేర్ చేస్తుంటారు. వీటిపై వారికి అవగాహన కల్పించాలి. అలాగే సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలను షేర్ చేయకుండా చూడాలి. దాంతోపాటు పిల్లలకు ఇంటర్నెట్ సేఫ్టీ రూల్స్ గురించి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మొబైల్ ఫోన్ విద్యాప్రయోజనాలు, కనెక్టివిటీని అందచేస్తున్నప్పటికీ అధికనష్టాలూ గణనీయంగా ఉన్నాయి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ఆరోగ్య సంరక్షణ నిపుణులతో కూడిన బహుముఖ విధానం అవసరం. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమతుల్యంగా బాధ్యతాయుతంగా ఉపయోగించడాన్ని ప్రోత్సహించడం ద్వారా పిల్లలు అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాలను తగ్గించడంతోపాటు సెల్‌ఫోన్‌ల ప్రయోజనాలు గరిష్టంగా ఉండేలా చూసుకోవచ్చు. భారతదేశం డిజిటల్ యుగంలో ప్రయాణం చేయడానికి ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాలతో పోటీ పడుతున్నప్పటికీ యువ జనాభా ఆరోగ్యం, శ్రేయస్సు సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడంకూడా తప్పనిసరి. •

# ప్రజావాక్కు



## వర్షాకాలంలో సమస్యలు నివారించాలి

వానాకాలం వస్తూనే అనేక రోగాలను తెస్తుంది. దోమలు, ఈగలు చెత్తాచెదారం నుండి పుట్టుకొస్తాయి. అలాగే తాగు నీరు నుండి సంక్రమించే వ్యాధులు అనేకం. ఇటీవల నగరంలో డయేరియా, డెంగీ ప్రబలుతున్నాయి. కావునా మున్సిపల్ అధికారులు తక్షణం వీటిపై చర్యలు తీసుకోవాలి. నిత్యం జంటనగరాల్లో ఫాగింగ్ చేయాలి. ఎప్పటికప్పుడు చెత్తని తరలించాలి. మున్సిపల్ వాటర్ పైప్‌లైన్లు తనిఖీ చేయాలి. తాగేనీరు కలుషితం కాకుండా చూడాలి. నిత్యం మురుగు కాలువలపై మందు చల్లాలి. చెత్త డబ్బాలను ఎప్పటికప్పుడు శుభ్రంచేయాలి. తాగు నీటిని పరీక్షించాలి. శుభ్రత లేని హోటల్స్‌ను తనిఖీ చేయాలి. ప్రజలు కూడా తమ వంతుగా ఇళ్లలో బయటా నిలువ నీరు లేకుండా చూడాలి. చెత్తని రోడ్డుపై కాక చెత్త డబ్బాలలో వేయాలి. మున్సిపల్ వారికి సహకరించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## దరఖాస్తులకు రసీదు ఇవ్వాలి

పల్లె నుండి పట్నం వరకు ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ సమస్యల నిమిత్తం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు తప్పనిసరిగా అధికారులు రసీదు ఇవ్వాలి. వీటి వలన ప్రతి దరఖాస్తుకు జవాబుదారీతనం ఉంటుంది. నిర్లక్ష్యం ఉండదు. తగిన సమయంలో దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుంది. ప్రతి దరఖాస్తుపరిస్థితిని తెలుసుకోవడానికిగాను ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను రసీదుపై ఇవ్వాలి. సమయం వృధా కాకుండా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలి. పెండింగ్ దరఖాస్తులను ఒక వారం నెలసమయంలో ప్రతి కార్యాలయంలో ఉన్న సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలనుపరిష్కరించాలి. పేదప్రజలకున్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## జోలికి వెళ్లొద్దు

జంక్‌ఫుడ్ వినియోగంతో స్థూలకాయం, మధుమేహాల వంటి వాటితోపాటు కేన్సర్లు, కుంగుబాటు, మానసిక అనారోగ్య సమస్యలు కమ్ముకొస్తున్నాయని శాస్త్రీయ ఆధారాలు నిరూపిస్తున్నాయి. కాబట్టి జంక్‌ఫుడ్ జోలికి వెళ్లకుండా ఉండాలి. ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా ఈ జంక్ ఫుడ్‌ను ఎక్కువగా తింటుంటారు. కాబట్టి ఈఫుడ్‌ను పిల్లలకు అందుబాటులో లేకుండా చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## పింఛను పెంచాలి

కేంద్రం ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో దశాబ్దాలుగా పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగుల ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్-1995 కింద గత రెండు దశాబ్దాలుగా ఎదుగుబొదుగు లేని కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే వస్తున్నది. కేంద్రప్రభుత్వానికి అనేక విన్నపాలు చేసినా, ఎంపిలు పార్లమెంటులో ప్రతీ సెషన్‌లోనూ ప్రస్తావించినా, ఏలినవారి కఠిన హృదయం కరుగలేదు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏ చదువు, ఉద్యోగం చేయనివారికి నెలకు నాలుగువేల రూపాయలు వృద్ధాప్యపింఛను ఇస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఈపిఎస్ 95లో రిటైర్డ్ అయిన వారికి కనీస పింఛను పదివేల రూపాయలకు పెంచాలి.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## అభివృద్ధి పథంలో భారత్

భారత్ ఇప్పుడు సరికొత్త అభివృద్ధి పథంలోనే ప్రయాణం చేస్తుంది. అది వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ రూపంలో కావొచ్చు లేదా లక్షిత జిల్లాల అభివృద్ధి కార్యక్రమంలో కావొచ్చు, లేక లక్షిత పురపాలిక అభివృద్ధి కార్యక్రమంలో కావొచ్చు. ముఖ్యంగా వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్‌లో సరిహద్దు రాష్ట్రాలైన అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయా లద్దాక్ లాంటి రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ఉపాధి కల్పన అనే సరికొత్త కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మరి దీనివల్ల అభివృద్ధికి దూరం అయిపోయాం అనే భావన ఆ ప్రాంత ప్రజలలో రాకుండా వారికొక విశ్వాసాన్ని కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.

-భారత అవినాష్, జనగామ

## ఆటోల భద్రత ప్రశ్నార్థకం

విద్యార్థులను బడికి చేర్చే ఆటోలలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటో డ్రైవర్ల అత్యాశ తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. పల్లెల నుంచి ఆర్‌టిసి బస్సులు లేకపోవడంతో తల్లిదండ్రులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధాన పట్టణాల్లో ఉదయం 9 గంటలలోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత నగరవీధుల్లో కిక్కిరిసిన బడి ఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒక్కొక్క ఆటోలో కనీసం పదినుంచి పన్నెండు మంది విద్యార్థులరు కుక్కేస్తున్నారు. ఆటో సమాచారాన్ని సంబంధిత పాఠశాలలకు తల్లిదండ్రులే అందించాలి. స్కూల్ యజమాన్యాలు, స్కూళ్లకు ఎక్కువ మంది పిల్లలను తీసుకువచ్చే ఆటోలను అనుమతించకూడదు.

-కె.నారాయణ, నల్గొండ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కేరళలో ఉధృతమవుతున్న 'నిఫా'

## వైరస్‌తో 14యేళ్ల బాలుడి మృతితో సర్కారు అప్రమత్తం

**తిరువనంతపురం, జులై 21:** కొవిడ్‌కంటే ప్రమాదకరమైనదిగా పేర్కొంటున్న నిఫా వైరస్ కేరళలో మరోసారి ప్రభలుతోంది. మలప్పురం జిల్లాలో 14 ఏళ్ల బాలుడు ఈ వైరస్‌సోకి మృతిచెందాడని రాష్ట్ర ఆరోగ్యమంత్రి వీణాజార్జ్ ప్రకటించారు. బాలుడికి నిఫా సోకినట్లు పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ధృవీకరించడంతో అధికారులు మేలుకున్నారు. బాలుడితో కాంటాక్ట్ అయిన 214 మందిని పరిశీలనలో ఉంచారు. వీరిలో 60 మందిని హైరిస్క్ కేటగిరీగా గుర్తించి వారిని ఐసొలేటఖ్ చేసారు. వారి నుంచి శాంపిల్స్ సేకరించి పరీక్షిస్తున్నారు. మరోవైపు మలప్పురంలో 24గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసారు. ఈ వైరస్ ప్రభలిన ప్రదేశానికి మూడు కిలోమీటర్లమేర ఆంక్షలు విధించారు. నిఫా వైరస్ జంతువులనుంచి నేరుగా మనుషులకు సోకుతుందని తేలింది. దీన్ని జునోటిక్‌గా పేర్కొంటారు. తొలిసారి నిఫా వైరస్‌ను 1999లో గుర్తించారు. నిఫా ఆతిథ్య జీవుల జాబితాలో పందులు, ఫ్రూట్ బ్యాట్ అనే గబ్బిలాలు, కుక్కలు, మేకలు, గొర్రెలు, పిల్లులు గుర్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఫ్రూట్ బ్యాట్స్‌లో ఇవి సహజంగానే ఉంటాయి. వాటిపై ఎటువంటి ప్రభావం చూపించలేవు. ఈ గబ్బిలాలు పండ్లపై వాలితే వాటిని తీసుకోవడం ద్వారా వైరస్ మనుషుల్లోకి ప్రవేశిస్తుంది. రోగినుంచి వెలువడే స్రావాలద్వారా కూడా ఇతరులకు ఈ వైరస్‌సోకుతుంది. రోగులను ఆసుపత్రుల్లో చేరాల్సిన అవసరం ఉంటుంది కొందరిలో లక్షణలు కనిపించకుండా అసింప్టోమేటిక్‌గా ఉంటారు. మరికొందరిలో తీవ్రశ్వాస ఇబ్బందులు మెదడుకు సంబంధించిన సమస్యలు వస్తాయి.



తొలుత జ్వరం తలనొప్పి కండరాల నొప్పులు వాంతులు గొంతు బొంగురుపోవడం వంటి లక్షణాలుంటాయని వైద్యులు చెపుతున్నారు. రోగి పరధ్యానంగా ఉండటం,మత్తుగా ఉండటం వంటి లక్షణాలుంటాయి.మెదడు దెబ్బతినడం వణికిపోవడం, నిమోనియా, శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఇలా రోగి24 గంటల నుంచి 48గంటల్లో కోమాలోకి చేరుకుంటాడు.

కాగా నిఫా వైరస్‌కు కచ్చితమైన వైద్యం అంటూ ఏదీలేదు. ఇప్పటివరకూ అనుమతిపొందిన ఏ మందు కూడా అందుబాటులోకి రాలేదు. రోగిని ఐసొలేషన్‌లో ఉంచి తగినంత నీరు అందిస్తారు. దీనితోపాటు రోగి లక్షణాలకు మాత్రమే చికిత్స ఇస్తారు. మోనోక్లోనల్ యాంటి బాడీస్ చికిత్స విధానంపైనే ఎక్కువ జరుగుతోంది. నిఫా వైరస్ నియంత్రణకు పలు యాంటీవైరల్‌డ్రగ్స్‌ను సిఇపిఐ ప్రయోగాత్మకంగా పరీక్షించింది కానీ అవి జంతువుల్లో మాత్రమే మంచి ఫలితాలను చూపించాయి. నిఫాను గుర్తించేందుకు ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహిస్తారు. దీనితోపాటు పాలిమరైజ్ చైన్ రియాక్షన్ పరీక్షలో కూడా కచ్చితమైన సమాచారం వస్తుంది. ఈ పరీక్షలో అత్యంత సున్నితమైన మార్పులు గుర్తించే అవకాశం ఉంది. పీసీఆర్‌పరీక్షకు ప్రాధాన్య మిస్తారు. నిఫా కట్టడికి కరోనా తరహాలోనే కాంకటాక్ట్ ట్రేసింగ్; క్వారంటైన్, ఐసొలేషన్ వంటి చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. 2018లో కేరళ ప్రభుత్వం సమర్థవంతంగా నిఫా వైరస్‌ను అరికట్టిన తీరునుప్రపంచ ఆరోగ్యసంస్థ కూడా అభినందించింది. అత్యంత సత్వరమే స్పందిం చడం వంటిచర్యలతో వైరస్ వ్యాప్తిని అడ్డుకో గలిగింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ సూచనల ప్రకా రం ఫ్రూట్ బ్యాట్స్, పందులకు దూరంగా ఉం డాలి. నిఫా వ్యాప్తి ఉన్న ప్రాంతాల్లో ఆహారం పరంగా జాగ్రత్తలు అవసరం. వేడిగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు చేతులు శుభ్రంచేసుకోవడం, వైరస్ వ్యాప్తిని కట్టడిచేసేలా మాస్క్‌లు ధరించడం శానిటైజర్లు వినియోగిం చడం వంటి వ్యక్తిగత భద్రతా చర్యలు అత్యవసరమని వైద్య ఆరోగ్యశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# రిజర్వేషన్ల కోటా తగ్గించండి: హసీనా సర్కారుకు సుప్రీం ఆదేశం



**ఢాకా, జులై 21:** బంగ్లాదేశ్‌లో వివాదాస్పదంగా మారిన ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోటా తగ్గించాలని ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశించింది దీనితో గత కొన్ని రోజులుగా ఆందోళనచేస్తున్న విద్యార్థులకు ఉపశమనం లభించింది. వారం రోజులుగా జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. సుమారు 100 మందికిపైగా నిరసనకారులు మృతిచెందారు. ఉద్యోగాలు లేక అసహనంతో ఉన్న విద్యార్థులు ప్రభుత్వంతెచ్చిన రిజర్వేషన్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. 1971లో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినవారి కుటుంబసభ్యులకు 30శాతం కోటా కల్పిస్తూ ప్రభుత్వ రిజర్వేషన్లను ప్రవేశపెట్టింది. దీన్ని రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ విద్యార్థులు తీవ్ర నిరసన కార్యక్రమాలుచేపట్టారు. 2018లోనే ఈ విధానం అమలుచేయాలని ప్రభుత్వం భావించింది. విద్యార్థులు నిరసన తెలియజేయడంతో వెనక్కితగ్గింది. జూన్‌లో బంగ్లా హైకోర్టులో కోటాను పునరుద్ధరిస్తూ తీర్పు వెలువడటంతో మళ్లీ ఆందోళనలు మిన్నంటాయి. దీనిపై అత్యవసరంగా విచారణచేపట్టిన సుప్రీంకోర్టు స్వాతంత్ర్యసమరయోధుల కోటాను ఐదుశాతానికి తగ్గించాలని ఆదేశించింది. 93శాతం నియామకాలు ప్రతిభ ఆధారంగానే చేపట్టాలని వెల్లడించింది. మిగిలిన రెండుశాతం మైనార్టీలు, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులకు కేటాయించాలని స్పష్టం చేసింది. జనవరిలో జరిగిన ఎన్నికల్లో ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం నాలుగోసారి అధికారంలోకి వచ్చింది. ఆమెకు తాజా ఆందోళనలు తీవ్రసవాల్ విసిరాయి. యూనివర్సిటీలు మూతపడ్డాయి. ఇంటర్నెట్ సేవలను నిలిపి వేసారు. ప్రజలు బయటకు రావొద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసే పరిస్థితి ఏర్పడింది. మంగళవారం ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఢాకా వర్సిటీలో పోలీసులు విద్యార్థులకు మధ్య ఘర్షణలతో ఇవి ప్రారంభం అయ్యాయి. వీటిని అదుపుచేసేందుకు టియర్ గ్యాస్ రబ్బర్ బుల్లెట్లు కూడా ప్రయోగించడంతో అల్లర్లు మరింత తీవ్రమయ్యాయి. దీనితో ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. సైన్యం రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. కనిపిస్తే కాల్చివేత ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ క్రమంలో అనేకమంది మృతిచెందారు. మరణాలపై అక్కడి ప్రభుత్వం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. స్థానికగా వెలువడుతున్న వార్తలను బట్టిచూస్తే 103మందికిపైగా మరణించినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ వ్యవస్థ వివక్షా పూరితంగా ఉందని ఆందోళన కారులు ఆరోపించారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్రపోషించిన ఆవామీ లీగ్‌పార్టీకి చెందిన హసీనా మద్దతుదారులకు అనుకూలంగా ఉందని నిరసన వ్యక్తంచేసారు. దానిస్థానంలో ప్రతిభ ఆధారిత నియామకాల వ్యవస్థనుప్రవేశపెట్టాలని డిమాండ్‌చేసారు. హసీనా మాత్రం రిజర్వేషన్ వ్యవస్థను సమర్థించారు. దేశం కోసం పోరాడిన వారికి గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు.

తాజాగా జరుగుతున్న ఆందోళనల్లో ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీ మద్దతుదారులు సైతం పాల్గొన్నారు. వీరివల్లే హిం సాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని అధికార పక్షం ఆరోపించింది.

# ప్రధాని మాట్లాడేటప్పుడు అడ్డుపడకండి..

### విపక్షాలకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ విజ్ఞప్తి

### అఖిలపక్ష భేటీలో ప్రత్యేకహోదా డిమాండ్ చేసిన బీహార్, ఒడిశా, ఎపి

**న్యూఢిల్లీ,జులై 21:** పార్లమెంటు ఉభయ సభల్లో సభ్యులు మాట్లాడేటపుడు ఇతర సభ్యులు అడ్డుపడవద్దనికేంద్రరక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కోరారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు ఆదివారం ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన ఈ అభ్యర్థన చేసారు. రాష్ట్రపతిప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానం చెప్పేందుకు ప్రధాని మాట్లాడుతుండగా ఉభయసభల్లో సభ్యులు అడ్డుతగలడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ రాజ్‌నాథ్ ఈ విజ్ఞప్తి చేసారు. ఇదెంత మాత్రం పార్లమెంటరీ సాంప్రదాయం కాదని అన్నారు. అఖిలపక్ష సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఈ సమాచారం మీడియాకు వెల్లడించారు. సభ్యులంతా ప్రజాస్వామ్య పరిపుష్టతకు కృషిచేయాలని, సభా కార్యక్రమాల్లో జోక్యంచేసుకోవడం కానీ, అంతరాయం కలిగించడం కానీ చేయరాదని అఖిలపక్ష సమావేశంలో రాజ్‌నాథ్ విజ్ఞప్తిచేసినట్లురిజిజు తెలిపారు. వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు మంచి సూచనలుచేసిన అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సభలను సజావుగా నడిపేబాధ్యత ఇటుప్రభుత్వంతోపాటు అటు విపక్షాలు కూడా ఉంటుందన్నారు. కాగా బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇవ్వాలని అఖిలపక్ష సమావేశంలో జెడియు వైఎస్ఆర్సీపీ కోరినట్లు కాంగ్రెస్‌నేత జైరామ్ రమేష్ మీడియాకు చెప్పారు. ఒడిశాకు ప్రత్యేక హోదా ఇవ్వాలనికూడా కోరామని బిజెడినేత సస్మిత పాత్ర తెలిపారు. ఈనెల 22నుంచి ఆగస్టు 12వరకూ పార్లమెంటువర్షాకాలబడ్జెట్ సమావేశాలు జరగనుండగా 23వ తేదీ సోమవారం 2024-25 సంవత్సరానికి పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. కాగా సభాధ్యక్షుడి ఆదేశాలను ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఎక్కడా విమర్శించ కూడదని ఎంపిలకు స్పష్టం చేసారు.సభలో వందేమాతరం, జైహింద్ సహా నినాదాలేమీ చేయకూడదని తేల్చి చెప్పారు. సభలో ప్లకార్డులు, తదితరాలు ప్రదర్శించడమూ పద్ధతి కాదని పార్లమెంటరీ ఆచార సాంప్రదాయాలపై సభ్యులు దృష్టిపెట్టేలా రాజ్యసభ సభ్యులకోసం హేండ్ బుక్‌ను రాజ్యసభ సెక్రటేరియట్ తీసుకువచ్చింది. ఇదిలా ఉంటే నీట్‌ప్రశ్నాపత్రం లీకేజి, రైల్వే భద్రత తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధం అయితే ఈ సమావేశాల్లోనే 90 ఏళ్లనాటి పౌరవిమానయానచట్టం స్థానంలో కొత్తచట్టాన్ని తీసుకురావడంతోపాటు ఆరు బిల్లులను ప్రవేశపెట్టాలని కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుత కేంద్రపాలనలో ఉన్న జమ్ముకాశ్మీర్ బడ్జెట్‌కు పార్లమెంటు ఆమోదం తెలపాల్సి ఉంది.




# 42 మంది మహిళలను హత్యచేసిన సీరియల్ కిల్లర్

## మృతదేహాలను ముక్కలు చేసి..సంచుల్లో కుక్కి, పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న డంప్‌యార్డ్‌లో పడేసిన సైకో

**నైరోబి, జులై 21:** కెన్యా రాజధాని నైరోబిలో 42 మంది మహిళలను చంపి వారి శవాలను ముక్కలు చేసిసంచుల్లో కుక్కి పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే ఉన్న చెత్తయార్డులో పడేసిన సీరియల్ కిల్లర్‌ను నైరోబి పోలీసులు అరెస్టు చేసారు. అంతేకాకుండా ఆతడి ఇంటిని సోదా చేస్తే సెల్లోటేపు, నైలాన్ సంచులు, పారిశ్రామికరంగంలో ధరించే రబ్బర్ చేతి తొడుగులు, ఒక పెద్ద కత్తి, తుపాకీ వంటివి లభించాయని తెలిపారు. ఆతని భార్యతో సహా మొత్తం 42 మంది మహిలలను హత్యచేయడంతోపాటు వారిని ముక్కలు చేసి సంచుల్లో కుక్కి వివిధ ప్రాంతాల్లో పడేసినట్లు పోలీసులు గుర్తించారు. కొల్లిన్స్ జుమైసీ ఖలూషా అనే 33 ఏళ్ల ఈ వింత మానసికరోగి ప్రవర్తనపై పోలీసులు సైతం విస్తుపోతున్నారు. ఖలూషా ప్రమాదకర వైఖరి లింగవివక్షకు నిదర్శనంగా ఉందని, కేవలం మహిళలపైనే దేశంలోజరుగుతున్న హింసను స్పష్టం చేస్తోందన్నారు. ఒక మూతపడిన క్వారినుంచి గుర్తించలేనంతగా మారిన తొమ్మిది మంది మహిళల మృతదేహాలు లభించడంతో పోలీసులు దృష్టిపెట్టారు. నైరోబిలోని ముకురు మురికివాడ ప్రాంతంలోని డంపింగ్ యార్డునుంచి వీటిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఈ సమీపంలోనే ఒక గదిలో ఉన్నాడని, మహిళలను ప్రలోభపెట్టి, వారిని హత్యచేసి వారి మృతదేహాలను సైతం మాయం చేయడం హాబీగా పెట్టుకున్నట్లు తేలింది. 2022నుంచి ఈ సీరియల్ కిల్లర్ యధేచ్ఛగా వీటికి పాల్పడు తున్నట్లు పోలీసులు గుర్తించారు. డిటెక్టివ్‌లు అనేక మొబైల్ ఫోన్లు, గుర్తింపు కార్డులు, నైలాన్ సంచులు స్వాధీనం చేసుకున్నారు. ముఖురు క్వాన్జెంగా ప్రాంతంలోని ఒక పోలీస్ పోస్టుకు 100 మీటర్ల దూరంలో ఈ మృతదేహాలు లభిం చాయి. కాగాపోలీస్ వైఫల్యంపై పోలీస్ పోస్టుకు చెందిన అధికారులను బదలీచేసినట్లు తాత్కాలిక పోలీస్ చీఫ్ డగ్లస్ కాంజా ప్రకటించారు. రెండేళ్లుగా ఎలాంటి అనుమానాలు రానీయకుండా జాగ్రత్తపడినా మృతదేహాలు లభించిన మూడురోజుల్లోనే కొల్లిన్స్‌ను అరెస్టుచేసారు. అతడిని ఒక బార్‌లో పట్టుకున్నట్లు వెల్లడించారు. పదిఫోన్లు, ల్యాప్‌టాప్, గుర్తింపుకార్డులు, మహిళల దుస్తులు మీడియాకు చూపించారు. బాధితుల్లో ఒకరి మొబైల్‌ను జియో లొకేటింగ్ చేయడంద్వారా కాలిన్స్ ఆచూకీని గుర్తించామని పోలీసులు తెలిపారు. తొమ్మిదిమృతదేహాలు లభించడంతో జనవరిలో 20 ఏళ్ల వేనీ దారుణ హత్య మళ్లీ బయటకు వచ్చింది. నైరోబిలోని ఒక అద్దె ఇంట్లో రీటా మృతదేహాన్ని గుర్తించారు. ఈ కేసు ఇంకా పరిష్కారం కాలేదు. కెన్యాలో 2016-23 మధ్య 500 మందికిపైగా మహిళల హత్యలు నమోదయ్యాయని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది.



# ఉగ్రవాదులను భారత్‌లోకి చేరవేస్తున్న పాక్ సైన్యం!



**శ్రీనగర్,జులై 21:** సరిహద్దుల్లో భారత్‌లోకి ముష్కరులను పాకిస్థాన్ సైన్యం దగ్గరుండి మరీ పంపిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారం సేకరించారు. అంతేకాకుండా జమ్ములోనే శిక్షణపొందిన పాక్‌మాజీ సైనికులు కూడా ఈ ముష్కర మూకల కార్యకలాపాల్లో తోడ్పాటునిస్తున్నట్లు గుర్తించారు.

పాక్ ఆక్రమిత కశ్మీర్‌నుంచి కొందరు ఉగ్రవాదులను పాకిస్తాన్ సైనికులు దగ్గరుండి మరీ భారత్‌లోకి పంపి స్తున్నారు. సరిహద్దుల్లో ఎక్కడినుంచి చొరబడితే భారత సైన్యం కంటబడకుండా తప్పించుకోవచ్చో కూడా పాక్‌సైనికులు ఉగ్రవాదులకు దిశానిర్దేశనం చేస్తున్నారు. పీవోకేలోని కోట్లీ ప్రాంతంలో కొన్ని చోట్ల పఠాన్ దుస్తుల్లో ఉన్న ఉగ్రవాదులను పాక్ సైనికులు సరిహద్దుల గుండా భారత్‌లోకి పంపిస్తున్న ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. పాక్‌లోని వివిధప్రాంతాలనుంచి ఉగ్రవాదులను సరిహద్దుల వరకూ తీసుకువస్తున్న సైన్యం వారికి తమ బంకర్లలోనే ఆశ్రయం కల్పించి పరిస్థితులు అనుకూలంగా ఉన్నదు వారిని భారత్‌లోకి పంపిస్తోంది. ఆ ఫోటోలలో ఆయుధాలతో ఉన్న ఉగ్రవాదులతోపాటు పాక్ సైన్యానికి చెందిన ఎస్ఎస్‌జీ కమాండోలు కూడా కనిపిస్తున్నారు. పాక్ సైనికులు చేస్తున్న కుట్రలను భారత సైన్యం నిర్ధారించింది. పాకిస్థానీ రేంజర్ల రక్షణలో సరిహద్దుల్లోంచి పాక్ ఉగ్రవాదులు భారత్‌లో చొరబడుతున్నారని భారత్ సైన్యంలోని ఓ ఉన్నత స్థాయి వ్యక్తి వెల్లడించారు. ఈ విధంగా భారత్‌లోకి చొరబడిన ఉగ్రవాదుల సంఖ్య 50నుంచి 55వరకూ ఉండవచ్చన్నారు.



# భారత సంతతి వ్యక్తిపై కాల్పులు, మృతి

**వాషింగ్టన్, జులై 21:** అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల భారతీయులు భారత సంతతి వ్యక్తులు వరుసగా దాడులకు గురవడం, ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా భారతసంతతి వ్యక్తిపై ఓ వ్యక్తి కాల్పులుజరిపాడు. కారుప్రమాదంలో ఇద్దరిమధ్య జరిగిన వివాదమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇండియానాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక మీడియా కథనాలప్రకారం గావిన్ దసౌర్(29) ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన వ్యక్తి కొన్నేళ్లక్రితం అమెరికాలో స్థిరపడ్డారు. మెక్సికోకు చెందిన ఒక యువతితో ఇటీవలే వివాహమయింది. ఈ క్రమంలోనే భార్యతో సరదాగా బయటకు వెళుతుండగా కారుప్రమాదం జరిగింది. వెంటనే దసౌర్ తనవద్ద ఉన్న తుపాకీ తీసుకుని కారు నుంచి కిందకు దిగాడు. వెనక వాహనంలో ఉన్న డ్రైవర్‌తోవాగ్వాదానికి దిగాడు. ఆగ్రహానికి గురైన ఆడ్రైవర్ తన దగ్గర ఉన్న తుపాకీతో దసౌర్ మెడపై కాల్పులుజరిపాడు. రక్తపు మడుగులో పడి ఉన్న దసౌర్‌ను అతడి భార్య ఆసుపత్రికి తరలించింది. చికిత్సపొందుతూ ఆయన ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆత్మరక్షణకోసమే కాల్పులు జరిపానని నిందితుడు అంగీకరించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన విడియోసోషల్ మీడియాలో వైరల్‌కావడంతో ఈఘటన వెలుగులోకి వచ్చింది.

# ప్రథమ మహిళపై దర్యాప్తు షురూ

## పాస్టర్‌నుంచి డియోరి బ్యాగ్ స్వీకరణపై వివాదం

**సియోల్, జులై 21:**దక్షిణ కొరియా ప్రథమ మహిళ కిమ్ కియోన్ ఒక పాస్టర్‌నుంచి ఖరీదైన బ్యాగ్‌ను కానుకగా తీసుకున్న అంశం వివాదాస్పదం కావడంతో విచారణ ప్రారంభించారు. ఆమెను దర్యాప్తు సంస్థలు ప్రశ్నించినట్లు ప్రాసిక్యూషన్ అధికారులు ఆదివారం తెలిపారు. స్టాక్ కుంభకోణంలో కూడా అధికారులు ఆమెను ప్రశ్నించారు. సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ ప్రాసిక్యూటర్ కార్యాలయంలో ఆమె హాజరైనట్లు తెలిపారు. కిమ్ స్వీకరించిన బ్యాగ్ విలువ 2200 డాలర్లు కొరియా చట్టాలప్రకారం దేశ ప్రథమ మహిళలు 750 డాలర్లకంటే అధిక విలువైన బహుమతులను స్వీకరించడం చట్ట విరుద్ధం. ఇప్పటికే దేశాధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ తీవ్ర ప్రజావ్యతిరేకత ఎదుర్కొంట్ను్న సమయంలో ఈ ఆరోపణలు వెలుగులోకి రావడం ఇబ్బందికరంగా మారింది. కిమ్ కియోన్‌కు ఒక పాస్టర్ డియోర్ బ్యాగ్ ఇస్తున్నట్లు గత ఏడాది విడియోలు వచ్చాయి. పాస్టర్ రహస్య కెమేరాలో వీటిని చిత్రీకరించారు. బ్యాగ్ ఖరీదు 2250 అమెరికన్ డాలర్లు అని తెలుస్తోంది. ఆఫుటేజిలో ఆమె బ్యాగ్‌ను స్వీకరిస్తున్నట్లు స్పష్టంగా లేకపోయినా ఆగిఫ్ట్‌గురించి అధ్యక్ష కార్యాలయం ధృవీకరించింది. అలాగే దానిని ప్రభుత్వ ఆస్తి కింద భద్రపరిచినట్లు అప్పట్లో తెలిపింది.



### యుపి దారిలోనే మధ్యప్రదేశ్

# నేమ్ పేట్లు విధిగా ప్రదర్శించాలని ఆదేశాలు



**భోపాల్, జులై 21:** కన్వర్ యాత్ర నేపథ్యంలో ఆ మార్గంలో ఉన్న దుకాణదారులు నేమ్‌ప్లేట్లు పెట్టుకోవాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ఇచ్చిన ఆదేశాలు రాజకీయ వివాదాన్ని రేపుతున్నాయి. ఇపుడు అదే దారిలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తాజాగా ఉజ్జయినిలోని హోటళ్లు తోపుడు బండ్లపై విక్రయాలు చేసేవారు వాటిపై తమ పేర్లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించింది. క్యూఆర్ కోడ్, ఫోన్‌నెంబరు కూడా జతచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలు ఉల్లంఘించిన వారికి రూ.2000నుంచి రూ.5000వేలవరకూ జరిమానా విధిస్తామని, వారి స్టాల్స్ తొలగిస్తామని హెచ్చరించింది. యాత్రీకుల భద్రత దృష్ట్యా ఈనిర్ణయం తీసుకున్నామని ముస్లింలు తమ లక్ష్యం కాదని ఉజ్జయిని మేయర్ ముఖేష్ తత్వాల్ తెలిపారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేమ్‌ప్లేట్‌లు ఒకే పరిమాణం రంగులో ఉండాలని మొదట చెప్పినందుకు అమలులో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఈ నిబంధనలు సడలించాం. దుకాణాల యజమానులు వారిపేర్లు ఫోన్‌నెంబర్లుప్రదర్శిస్తే సరిపోతుంది. ఎందుకంటే ఉజ్జయిని హిందువులకు పవిత్రమైన నగరం దుకాణాల యజమానులు వివరాలు తెలుసుకునే హక్కు భక్తులకు ఉంటుందని ఆయన అన్నారు. ఈ నిబంధనలను ఇప్పటికే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తుండగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర సింగ్ ధామి తాము కూడా ఇదే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విపక్షాలు దీనిని తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. భారతీయ సంస్కృతిపై ఇదొక దాడి అని కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. కాగా కన్వర్ యాత్ర జులై 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్రలో ఏటా శ్రావణ మాసంలో పక్షంరోజులపాటు శివభక్తులు గంగా నదీజలాలను సేకరిస్తుంటారు.

# జిందాల్ సిఇఒపై కోల్‌కతా పోలీసులు కేసు

**కోల్‌కత్తా, జులై 21:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న స్టీల్ కంపెనీ సిఇఒ దినేశ్‌కుమార్ సరోగిపై కోల్‌కత్తా పోలీసులు ఆదివారం కేసు నమోదుచేసారు. ఇటీవల దినేశ్‌కుమార్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని కోల్‌కత్తాకు చెందిన ఓ మహిళ ఎక్స్‌వేదికగా ఆరోపించారు. నేను కోల్‌కత్తానుంచి అబూదాబికి విమానంలో ప్రయాణించే సమయంలో దినేశ్‌కుమార్ సరోగి అనే వ్యక్తి నాపక్క సీట్లో కూర్చున్నారు. తాను జిందాల్ స్టీల్ సిఇఒనని పరిచయం చేసుకుని మాటలు కలిపారు. అనంతరం ఆయన ఫోన్‌లోని పోర్న్ విడియోలు నాకు చూపిస్తూ అసభ్యంగా తాకారు. దీనితో ఒక్కసారిగా షాక్ అయ్యాను. భయంతో అక్కడినుంచి వాష్ రూమ్‌కి పారిపోయి ఎయిర్‌స్టాఫ్‌కి ఫిర్యాదు చేసాను. దాంతో వారు నన్ను తమ సీటింగ్ ఏరియాలో కూర్చోబెట్టారు. నేను కనిపించకపోయేసరికి నాగురించి తెలుసుకోవడానికి దినేశ్ ఎయిర్‌లైన్స్ సిబ్బందికి పలుమార్లు ఫోన్ చేసారని తెలిపారు.ఈ కేసులో నిందితుడిపై ఇప్పటికే అబూదాబి పోలీసులు కేసు నమోదు చేసారు. మహిళ తల్లితండ్రులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కోల్‌కత్తాలోని బిధాన్ నగర్ సిటీపోలీసులు ఆదివారం దినేశ్ కుమార్‌పై కేసుపెట్టారు. ఘటన అనంతరం బాధిత మహిళ అతడిపై చర్యతీసుకోవాలని జిందాల్ స్టీల్ అండ్ పవర్ బిజెపి ఎంపి నవీన్ జిందాల్‌ను కోరారు. వెంటనే స్పందించిన ఆయన తాము ఇటువంటి వాటిని క్షమించమన్నారు. ఈ విషయంపై దర్యాప్తుచేయాలని తమ బృందాన్ని కోరామని నివేదికల ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# నడకమార్గంలో విరిగిపడిన కొండచరియలు



### కేదార్‌నాథ్‌లో ఘోరప్రమాదం

**డెహ్రాడూన్, జులై 21:** ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్ కేదార్‌నాథ్ భక్తుల నడక మార్గంలో ఆదివారం ఉదయం పెనుప్రమాదం చోటుచేసుకుంది. చిర్బాస సమీపంలో కొండపై నుంచి అకస్మాత్తుగా భారీ మొత్తంలో చరియలు, బండరాళ్లు పడిపోయాయి. దీనితో అదే సమయంలో యాత్రకు వెళుతున్నవారిలో ముగ్గురుభక్తులు మరణించగా మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఈ ఘటనపై ఉదయం 7.30 గంటల సమయంలో సమాచారం అందిందని జిల్లా విపత్తునిర్వహణ అధికారి నందన్‌సింగ్ రాజ్వార్ తెలిపారు. ఈ సమాచారం అందినవెంటనే భద్రతా సిబ్బంది ఎన్డీఆర్ఎఫ్, డిడిఆర్ఎఫ్, వైఎంఎఫ్, పరిపాలన బృందాలు ఘటనా స్థలానికిచేరుకున్నాయి. సహాయక చర్యలుచేపడుతున్నట్లు వెంబడించారు. శిథిలాలనుంచి ముగ్గురుని రెస్క్యూటీమ్ బయటికు తీసింది అయితే వారు మృతిచెందినట్లు చెప్పారు. తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తిని రక్షించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గత ఏడాది ఆగస్టునెలలో కూడా గౌరీకుండ్‌లో పెద్దప్రమాదం జరిగింది. కొండ కూలిపోవడంతో మూడుదుకాణాలు నేలమట్టం అయ్యాయి. ఈప్రమాదంలో పలువురు మృతిచెందారు. చాలామంది అదృశ్యమయ్యారు. మందాకిని నదిలో సుమారు డజనుమంది మృతదేహాలను వెలికితీసారు. మరో రెండురోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలుజారీచేసింది. ఈ క్రమంలో నైనిటాల్, ఉధమ్‌సింగ్‌నగర్, చంపావత్, పౌరీలలో వర్షం పడుతుందని రెడ్ అలర్ట్ జారీచేయగా ఉత్తరాఖండ్‌లోని మిగిలిన ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్‌ప్రకటించారు. భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున కొండలపై నుంచి మరిన్ని రాళ్లు పడే అవకాశం ఉంది. దీనితోపాటు నదులు వాగులు వంకలు పొంగి పొర్లనున్నాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ప్రయాణించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# అమెరికాలో విద్యార్థిని మృతిపై స్పందించిన 'పెమ్మసాని'

## మృతదేహాన్ని తెనాలి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు

## ఇండియన్ కమ్యూనిటీ నేతలతో ఫోన్‌లో సంప్రదింపులు

**అమరావతి, జూలై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికాలో కారుప్రమాదంలో మృతిచెందిన జెట్టి హారిక మృతదేహాన్ని ఇండియాకు తరలించటానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పందించారు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన జెట్టి హారిక అమెరికాలోని ఓక్లామా ప్రాంతంలో ఆదివారం ఉదయం కారు ప్రమాదంలో మృతి చెందింది. ఈ విషయంతెలుసుకున్న తల్లి దండ్రులు విలవిలలాడుతున్నారు. ఘటనపై కేంద్రమంత్రి పెమ్మసాని స్పందిస్తూ అమెరికాలోని ఇండియన్ కమ్యూనిటీ నాయకులతో ఆయన ఫోన్లో సంప్రదింపులు జరిపారు. ఏ సమస్య లేకుండా హారిక మృతదేహాన్ని ఆమె తల్లిదండ్రులకు అప్పగించాలని సూచనలుచేశారు. ఏదైనా ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం తరపున తాను మాట్లాడతానని పెమ్మసాని హామీనిచ్చారు. ఏ ఇబ్బంది వచ్చినా తానున్నానంటూ భరోసా నిచ్చారు. ఈ నేపథ్యంలో అమెరికా అధికారులతో మాట్లాడిన ఇండియన్ కమ్యూనిటీ నాయకులు హారిక మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించే ప్రయత్నాలను మొదలు పెట్టారు.



విశాఖ శ్రీకనకమహాలక్ష్మి అమ్మవార్ల నుండి సారె తెచ్చిన ఇఓ బృందానికి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ కెఎస్ రామారావు

# దుర్గమ్మకు విశాఖ కనకమహాలక్ష్మి అమ్మవార్ల ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 21, ప్రభాతవార్త:** అమ్మల గన్నమ్మ బెజవాడ దుర్గమ్మ శాకంబరి మాతగా ఆదివారం దర్శనమిచ్చి భక్తులను అనుగ్రహిం చింది. ఈ సందర్భంగా శాకంబరి ఉత్సవాలకు పూర్ణాహుతి నిర్వహించి స్వస్తి పలికారు. భక్తులు కామధేను మాతకు ప్రత్యేక పూజలునిర్వహించిన అనంతరం ప్రారంభమైన గిరి ప్రదక్షణ కుమ్మరి పాలెం, నాలుగుస్తంబాలసెంటర్, కబేళా, పాల ఫ్యాక్టరీ, కెబిఎన్ కాలేజ్, బ్రాహ్మణవీధి మీదుగా దుర్గమ్మ ఆలయానికి చేరుకుంది. అనం తరం



శాకంబరి ఉత్సవాల సందర్భంగా అలరిస్తున్న కూరగాయలు, పండ్లతో ముస్తాబు

అశేషసంఖ్యలో ఈ ఉత్సవాలకు హాజరయ్యారు.

**దుర్గమ్మకు విశాఖ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆషాడం సారె:** దుర్గమ్మవారికి విశాఖపట్నంలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం నుండి ఆదివారం ఆషాడం సారె అందింది. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం ఇఓ రాంబాబు, ఇతర అధికారులతో కలిసి ఆషాడం సారె తీసుకురాగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు స్వాగతం పలికి దుర్గమ్మ వారి చెంతకు తీసుకువెళ్ళారు.

**డొనార్‌సెల్‌కు రు.1లక్షవిరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే స్వర్ణతాపడం పనులకు హైదరాబాద్‌కుచెందిన మేరుగు గోపాల్ యాదవ్ రు.1లక్షను ఆదివారం అందించారు.

**వేదోక్తంగా గురుపూర్ణిమ వేడుకలు:** దుర్గమ్మ శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప,దీప నైవేద్యాలు సమర్పించారు.

**దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయ మూర్తులు:** దుర్గమ్మను ఆదివారం నాడు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి జ్యోతిర్మయి దంపతులు, జస్టిస్ కృష్ణమోహన్ తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు.

**సేవాదారులకు ఇఓ అభినందన:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న శ్రీ శాకంబరి మాత ఉత్స వాలు మరియు శుక్ర, శని, ఆదివారాల్లో భక్తులకు సేవలందించడానికి ఏర్పాటు చేసిన సిబ్బందికి ఇఓ ఆదివారం అభినందించారు.

**వైభవోపేతంగా ఆషాడం సారె :** ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పించడానికి వస్తున్న భక్తజనం ఆదివారం వైభవంగా



శాకంబరి ఉత్సవాల పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

ఆలయంలో వేదోక్తంగా గురుపూర్ణిమ వేడుకలు జరిగాయి. ఆదివారం వేదపండి తులు శ్వావస్య మహర్షి దంపతులకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వ ర్యంలో గురుపూజ, గురువందన కార్యక్రమం నిర్వహించారు.

**కోలాహలంగా గిరిప్రదక్షణ:** ప్రతి పౌర్ణమి పర్వ దినాన జరుగుతున్న గిరి ప్రదక్షణ కార్యక్రమం ఆదివారం కోలాహలంగా నిర్వహించారు. ముందుగా ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ నిర్వహిస్తూ సారెను సమర్పించారు. ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలకు ఇఓ కెఎస్ రామారావు మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, వేద మంత్ర పఠనాలతో స్వాగతాలు పలికారు. భక్తబృందాలవారు దుర్గమ్మ దర్శనాన్ని చేసుకున్నారు. అనంతరం 6వ అంతస్తులోని దుర్గమ్మ వారివద్ద ఆషాడం సారెనుండి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తబృందాలవారికి వేదాశీర్వచనాలందించారు.

# రాహుల్‌కు ఉమెన్‌చాంది పబ్లిక్ సర్వెంట్ అవార్డు

**తిరువనంతపురం, జులై 21:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేరళ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఉమెన్ చాంది సంస్మరణార్థం ఏర్పాటుచేసిన తొలి ఉమెన్ చాంది పబ్లిక్ సర్వెంట్ అవార్డుకు ఆపార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఎంపికచేసారు. ఉమెన్ చాంది ప్రథమ వర్ధం పూర్తయిన మూడురోజుల అనంతరం ఉమెన్ చాందీ ఫౌండేషన్‌ఈ అవార్డునుప్రకటించింది. ఈ అవార్డుకింద ఒక లక్ష రూపాయల నగదు, ప్రఖ్యాత కళాకారుడు చిత్రనిర్మాత పుష్పరాజ్ రూపొందించిన శిల్పాన్ని ఒదచేస్తారు. కాగా రాహుల్ గాంధీ చాలా ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. భారత్‌జోడో యాత్ర నిర్వహించి దేశవ్యాప్తంగాప్రజల సమస్యలను విన్నారు. వాటికి పరిష్కారాలకోసం ప్రయత్నించారని అందుకే ఎంపి శశిథరూర్ అధ్యక్షతన ఏర్పాటయిన నిపుణుల జ్యూరీ రాహుల్ గాంధీని ఈ అవార్డుకు ఎంపికచేసిందని ఒక ప్రకటనలో ఉమెన్‌చాంది ఫౌండేషన్ వెల్లడించింది.

# నెహ్రూ తర్వాత మూడోసారి బాధ్యతలు చేపట్టిన ఘనత మోడీదే

## గత ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా పనిచేసిన దేశవ్యతిరేక శక్తులు

## రాజ్యాంగాన్ని మారుస్తామన్న రాహుల్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

## దేశ రాజకీయాలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు




**హైదరాబాద్ (పంజగుట్ట), జులై 21, ప్రభాతవార్త:** సిద్ధాంత పరంగా, కార్యకర్తల ఆధారంగా ప్రజాస్వామ్యయుతంగా నడుచుకునే పార్టీ బీజేపీయేనని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం సోమాజీగూడలో జరిగిన కార్యక్రమంలో దేశ రాజకీయాలపై పలు విషయాలను ఆయన వెల్లడించారు. దేశంలో జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన ఘనత మోదీ దేనన్నారు. గత ఎన్నికల్లో దేశ వ్యతిరేక శక్తులు బీజేపీకి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారాలు, అనేక కుట్రలు చేశాయన్నారు. బీజేపీ మళ్ళీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్‌లను తొలగిస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అనేకసార్లు అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించాలని కుట్ర చేసిందది కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. జమ్మూకాశ్మీర్‌లో దేశ వ్యతిరేక శక్తులను పెంచి పోషించేందుకు వీలుగా ఉన్న ఆర్టికల్ 370 ని తొలగించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుచేసి బడుగు బలహీనవర్గాలకు,మహిళలకు హక్కులు కల్పించిన ఘనత ప్రధాని మోడీదే నన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు కూడా సాధించకుండా రాహుల్ గాంధీ ప్రధాని అయిపోయినట్లు కలలు కన్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓడిపోయినా సంబరాలు చేసుకున్న పార్టీ కాంగ్రెస్‌ను మొదటిసారి చూస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోయిన అసహనంతో పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగం సమయంలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలతోవిషం చిమ్మారన్నారు. దేశాన్ని చీల్చడం, దేశ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహం కల్పించడమే వారి లక్ష్యమని దుయ్యబట్టారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉగ్రవాదం, కుటుంబ పాలన, అవినీతి పెరిగిపోతుందని దేశ ప్రజలు గ్రహించబట్టే ఆ పార్టీని అధికారం దరిదాపులోకి కూడా రానివ్వలేదన్నారు. బొగ్గు కుంభకోణం, కామన్‌వెల్త్ కుంభకోణం, 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం వంటి అనేక కుంభకోణాలతో సుమారు 12 లక్షల కోట్ల అవినీతికి పాల్పడినచరిత్ర కాంగ్రెస్ పార్టీదే నన్నారు.

రానున్న పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం మరోసారి బయ టపడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. లోక్‌సభ జరుగకుండా అడ్డుపడడం, రాజ్యాంగం గురించి అబద్ధాలు ప్రచారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యవహరించేందుకు సిద్ధమైందని ప్రజలు ఈ విషయాలను గమనించాలని కోరారు.

# సంప్రదాయాలు కొనసాగాలంటే పిల్లలకు సంస్కారం నేర్పాలి

## త్రిదండి చినజీయర్‌స్వామి

## ఘనంగా శ్రీవైష్ణవ సేవాసంఘం రజతోత్సవాలు



శ్రీవైష్ణవ సేవాసంఘం రజతోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాదాబాద్ (తుర్కయంజాల్) జులై 21, ప్రభాతవార్త:** శ్రీ వైష్ణవ సేవాసంఘం రజతోత్సవాలను మన్నెగూడలోని బిఎంఆర్ సార్ధ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. శ్రీ వైష్ణవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శృంగారం తిరువేంగళా చార్యులు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ మన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ మన సాంప్రదాయాలు రాబోయే తరాలకు కొనసాగాలంటే పిల్లలకు ముందుగా సంస్కారం నేర్పించాలన్నారు. సమాజంలో మంచి మనస్థత్వం, చక్కటి పరివర్తనకు ద్వారాలు తెరవాలన్నారు. మన దేవాలయాలను రక్షించుకోవాలన్నారు. స్వార్థాన్ని వీడి సమాజ హితానికి పాటు పడాలన్నారు. అనాదిగా వస్తున్న పరంపరలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ దేవాలయ భూములను కబ్జాకు గురికాకుండా కాపాడుతామని అన్నారు. దేవాలయ భూములకు జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందన్నారు. విశిష్ట అతిథులుగా ప్రభుత్వ మాజీ సలహాదారులు డాక్టర్ కె.వి.రమణాచారి, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచార్యులు హాజరయ్యారు. అనంతరంనడాక్టర్ సముద్రాల వెంకట రంగ రామానుజాచార్యులు రచించిన ఆర్ష వైజ్ఞానికనప్రతిభ గ్రంథాన్ని, శ్రీ వైష్ణవ సేవా సంఘం రజతోత్సవ ప్రత్యేక సంచిక శ్రీ సుదర్శనంను ఆవిష్కరించారు. ఇంటర్, పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన శ్రీ వైష్ణవ విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. కాగా పేద శ్రీ వైష్ణవ కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహానికి ఖర్చుల నిమిత్తం రూ.50,116లు ఇవ్వాలని శ్రీ వైష్ణవ సేవాసంఘం తరపున నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్‌లు మల్‌రెడ్డి రాంరెడ్డి, డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, సత్యం శ్రీరంగం, సంఘం ప్రధాన కార్యదర్శి సేనాపతి మోహన్, కొత్తకుర్మ శివకుమార్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాహితీరంగంలో అక్షరయోధుడు దాశరథి

## తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** తెలంగాణ సాహితీ రంగంలో దాశరథి అక్షరయోధుడని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పదునైన అక్షరాలను ఆయుధాలుగా మలిచి అణచివేతకు వ్యతిరేకంగా దాశరథి పూరించిన శంఖారావం తరువాతి కాలంలో తెలంగాణ సాధనకు ప్రజలను ప్రేరేపించిందని పేర్కొన్నారు. సోమవారం దాశరథి శత జయంతిని పురస్కరించుకుని సాహితీ రంగానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. స్వేచ్ఛ, స్వరాజ్యం కోసం దాశరది అహరహం పరితపిం చారని పేర్కొన్నారు. దాశరథి స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ కోసం ఉద్యమించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నారని గుర్తు చేశారు. సామాజిక సమస్యలపై అనునిత్యం పోరాటం సాగించిన దాశరథి తరతరాలకు ఆదర్శప్రాయుడని తెలిపారు. ఆయన ఆశయాల మేరకు కరువు కాటకాలు, అనాథలు, అన్నార్తులు లేని తెలంగాణ సాధనకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తున్నదన్నారు. ఈమేరకు దాశరథి సాహితీ పురస్కారానికి ఎంపికైన మట్టికవి జూకంటి జగన్నాథంకు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు.

# ములుగులో వరదల వల్ల నిలిచిన రాకపోకలు

**ములుగు క్రైమ్,ప్రభాతవార్త:** ములుగు జిల్లాలో గడిచిన మూడు రోజులు కుడుతున్న భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా ములుగు సబ్ డివిజన్ పరిధిలో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో స్పందించిన ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్ వా హన దారులకు, ప్రజ లకు ప్రత్యా మ్నాయ మార్గాలను సూచించారు.

ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగల రాళ్లవాగు బ్రిడ్జి తెగిపోయినందున ఘన్‌పూర్ వెళ్లేవారు అబ్బాపూర్ లేదా వెంకటాపురం మీదుగా వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు. బొగ్గుల వాగు మీదుగా జగ్గన్నగూడెం వెళ్లేవారు సర్వాపూర్ నుండి హై లెవెల్ బ్రిడ్జి గుండా అంకన్నగూడెం ద్వారా జగ్గన్నగూడెం వెళ్ళవచ్చని చెప్పారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సబ్ డివిజన్ పరిధిలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటకు ఎవరు రావద్దని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, మత్స్యకారులు చాపలు వేటకు వెళ్లవద్దని డీఎస్పీ తెలిపారు.

# భద్రాద్రి వద్ద డేంజర్‌లోకి గోదావరి!

## మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవాహం

## నేడు రెండో ప్రమాద హెచ్చరికకు అవకాశం ?

## 25 గేట్లు ఎత్తిన ప్రాజెక్టు అధికారులు

## జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఏజెన్సీలో గోదావరి కన్నెర్ర చేసింది. మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహరిస్తుంది. ఆదివారం ఉదయం 10 గంటలకు 35.80 అడుగులు ఉన్న గోదావరి మధ్యాహ్నం 12 గంటలకు 35.90 అడుగులకు చేరుకుని రాత్రి 9 గంటలకు 44 అడుగుల వద్ద ప్రవహిస్తుంది. భద్రాద్రి వద్ద గోదావరి 44 అడుగులు దాటి ప్రవహిస్తుండడంతో జిల్లా అధికార యంత్రాంగం మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. 48 అడుగులు దాటితే రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. ఇదిలా ఉండగా ఆదివారం కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా కుండపోత వర్షాలు కురిసాయి. భద్రాచలం ఏజెన్సీకు ఎగువ భాగాన ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కూడా భారీగా వర్షాలు పడ్డాయి. మరోవైపు మహారాష్ట్రలో కూడా వర్షాల జోరు ఉండడంతో వరదనీరు దిగువ భాగానికి చేరుకుంటూ ఉండడంతో భద్రాచలం ఏజెన్సీ జలమయం అయింది. పేరూరు వద్ద గోదావరి మెల్లగా పెరుగుతోంది. దుమ్ముగూడెం వద్ద కూడా గోదావరి ఉధృతి బాగానే ఉంది. ఇదిలా ఉండగా చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరుకుంది. దీంతో ప్రాజెక్టు అధికారులు, ప్రాజెక్టులో మొత్తం 25 గేట్లు రెండు అడుగుల మేర పైకి ఎత్తి 69,520 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచి పెట్టారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరగడంతో రామాలయం కరకట్ట స్నానఘట్టాలు నీట మునిగాయి. దీంతో భక్తులకు పుణ్య స్నానాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కళ్యాణకట్ట వరకు కూడా వరద నీరు వచ్చింది. 1986లో 75 అడుగులు దాటి గోదావరి ప్రవహించింది. ఇదే భద్రాచలం వరద చరిత్రలో అత్యధిక వరద రికార్డుగా ఉంది. అయితే ప్రస్తుతం బాగానే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో 2,3 ప్రమాద హెచ్చరికలను దాటి గోదావరి ప్రవహిస్తే భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం పూర్తిగా జలమయం అయ్యే అవకాశం ఉంది. మరోవైపు భద్రాద్రి దిగువన ఉన్న కూనవరం శబరి కూడా ఉధృతంగా ఉంది. పోలవరం బ్యాక్ వాటర్ కూడా భద్రాచలం వరకు వస్తోంది. ఇప్పటికే ఆంధ్రలోని కూనవరం, వీ.ఆర్.పురం, చింతూరు మండలాల ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో తెలంగాణ, ఆంధ్ర, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మూడవ ప్రమాద హెచ్చరికను దాటి గోదావరి ప్రవహించినట్లు అయితే ఇక పూర్తిగా భద్రాచలం ఏజెన్సీ జలదిగ్బంధంలో చిక్కుకునే అవకాశం ఉంది. గోదావరి ముందస్తు రక్షణ చర్యలపై అధికార యంత్రాంగం నిమగ్నం అయ్యి ఉంది. జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు తగు సూచనలు, సలహాలు అందజేస్తూ రక్షణ చర్యలు చేపడుతున్నారు. మరోవైపు రాష్ట్ర మంత్రులు, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికార యంత్రాంగానికి ఫోన్ చేసి వరద ప్రభావిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముందస్తుగా నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలని, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్యులను అందుబాటులో ఉంచుకోవాలని, మెడికల్ పరంగా అవసరమైన కిట్లను సిద్ధం చేసుకోవాలని ఇప్పటికే సూచించడం జరిగింది. ప్రజలు కూడా అనవసరంగా వరద ప్రాంతాల్లోకి వెళ్లవద్దని, వాగులు, వంకలు దాటవద్దని, ప్రభుత్వం సూచిస్తోంది.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఆర్టీసీ ఉద్యోగులకు అపాయింటెడ్ డేను ప్రకటించండి

## ఎస్‌డబ్ల్యుయు, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ హనుమంతు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** ఈనెల 23 నుంచి జరుగనున్న అసెంబ్లీ సమావేశాలలో టీజీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ విలీనం అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎస్‌డబ్ల్యుయు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ హనుమంతు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు హనుమంతు ముదిరాజ్ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అతి తక్కువ సమయంలోనే మహిళలకు మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతీ ఇంటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతీ ఇంటికీ రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఇల్లు లేని దళితులు ఇల్లు కట్టుకోవడానికి రూ.6 లక్షలు మంజూరు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం వంటి చారిత్రక హామీలను అమలు చేసిందని పేర్కొన్నారు. అలాగే, రైతులకు దేశంలోనే సాహసోపేతంగా రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయా రన్నారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల ఆత్మ గౌరవం అయినటువంటి ప్రభుత్వ విలీనం అపాయింటెడ్ డేట్‌ను కూడా త్వరలో జరుగనున్న అసెంబ్లీలో ప్రకటించి యావత్ టీజీఎస్‌ఆర్టీసీ కార్మికులకు కానుకగా అందించి ఆర్టీసీ కార్మికుల జీవితాలలో వెలుగు నింపాలని విజ్ఞప్తి చేశారు. 90 శాతం పూర్తయి అడుగు దూరంలో ఉన్న అపాయింటెడ్ డే కోసం ఆర్టీసీ కార్మికులు ప్రతీ రోజు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారనీ, అదే విధంగా యూనియన్‌లను అనుమతించాలనీ, 2013కు సంబంధించి బాండ్ డబ్బులను డ్రైవర్లకు మాత్రమే చెల్లించి మిగతా ఉద్యోగులకు చెల్లించకపోవడంతో వారంతా అసహనానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆలస్యం చేయకుండా అసెంబ్లీ సమావేశాలలోఅపాయింటెడ్ డేట్‌ను ఎన్నికల ఎజెండాలో ఇచ్చిన హామీ మేరకు ప్రకటిస్తే సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఉద్యోగుల జీవితాల్లో చిరస్థాయిగా నిలుస్తారని ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ పేర్కొన్నారు.

# ఖర్గేకు ప్రధాని మోడీ జన్మదిన శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, జులై 21:** కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పుట్టిన రోజు (జులై 21) సందర్భంగా ప్రధాని మోడీ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు. మీరు దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటూన్నాను' అని సోషల్‌మీడియా ప్లాట్‌ఫారం ఎక్స్‌లో ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఖర్గే 1942 జులై 21న జన్మించారు. కర్ణాటకకు చెందిన దళిత నేత అయిన ఖర్గే సాధారణ కుటుంబ నేపథ్యం నుండి వచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పలు కీలకపదవులు చేపట్టారు. రెండు దశాబ్దాల తర్వాత గాంధీ కుటుంబయేతర తొలి కాంగ్రెస్ అధ్యక్షునిగా ఖర్గే నిలిచారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కూడా మల్లికార్జున్ ఖర్గేకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోని అణగారిన, పేద ప్రజల హక్కులను కాపాడేందుకు ఖర్గేకు కృషి చేశామన్నారు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ఖర్గేకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# పెరుగుతున్న గోదావరి నీటి మట్టం...

## - ఆందోళన చెందుతున్న లంక గ్రామస్తులు



**మామిడికుదురు.జూలై 21 ప్రభాతవార్త.**
రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు వచ్చి చేరడంతో గోదావరి నీటి మట్టం పెరుగుతోంది. దీంతో మండలంలోని లంక గ్రామాలైన పెదపట్నం, అప్పనపల్లి,పెదపట్నంలంక, బి.దొడ్డవరం, పాశర్లపూడిలంక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆదివారం అప్పనపల్లి, బి.దొడ్డవరం,పెదపట్నం లంక గ్రామాల్లో రెవెన్యూ అధికారులతో కలసి పర్యటించి వరద ఉధృతి పై సమీక్షించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మృతుని కుటుంబానికి చెక్కు పంపిణీ

**సీతానగరం జూలై 21 ప్రభాతవార్త.**
మండలంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన దూళ్ళ దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ కొణిదెల నాగేంద్రబాబు 5లక్షల భీమా చెక్కును అందజేశారు. మండలంలో రాజంపేట గ్రామానికి చెందిన దుర్గా ప్రసాద్ గత ఏడాది నవంబర్ 21వ తేదీన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. క్రియాశీల సభ్యుడిగా ఉన్న దుర్గా ప్రసాద్ కుటుంబ సభ్యులకు మంగళగిరి కార్యాలయంలో చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, మండల ఇన్చార్జి మట్ట వెంకటేశ్వరరావు, క్రియాశీల సభ్యత్వ వాలంటీర్ కవల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిటకిట లాడిన బాబా ఆలయాలు

**మామిడికుదురు.జూలై 21 ప్రభాతవార్త.**
గురు పౌర్ణమి సందర్భంగా మామిడికుదురు మండలంలోని శ్రీషిర్డీసాయి బాబా ఆలయాలు ఆదివారం భక్తులతో కిటకిట లాడాయి.తెల్లవారుజాము నుండే భక్తులు బాబా దర్శనం కోసం ఆలయాల వద్ద బారులు తీరారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మండలం లోని పెదపట్నం వేంచేసియున్న షిర్డీసాయి బాబా వారిని దర్శించుకున్నారు.అదేవిధంగా మొగలికుదురు, మామిడికుదురు, పాశర్లపూడి, లూటుకుర్రు గ్రామాలలోని ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అన్ని ఆలయాల వద్ద భారీ ఎత్తున అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు.

# మండలంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు..

## - సాయిబాబాకు జీడిపప్పు దండ అలంకరణ..

**అంబాజీపేట,జూలై 21, ప్రభాతవార్త..**
గురు పౌర్ణమి సందర్భంగా మండలంలోని వాకలగరువులో శ్రీ సంతాన సిద్ధివినాయక, దత్తాత్రేయ, షిరిడీ సాయిబాబా ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక భక్తుడు పేరాబత్తుల లక్ష్మినారాయణరావు కుమార్డు ఆర్టిస్ట్ కల్యాణ్ తేజ చెన్నైలో తయారు చేయించిన జీడిపప్పు దండను సాయిబాబా వారికి అలంకరించారు. జూన్ 2 నుండి 50 రోజుల పాటు నిర్వహించిన సప్త సప్తాహ ఏకాహ మహోత్సవం ఆదివారంతో ముగిసిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సాయిబాబాకు అలంకరించిన జీడిపప్పు దండను కమిటీ ఆధ్వర్యంలో వేలంలో ఎ.వేమవరంకు చెందిన భక్తుడు రాకుర్తి నాగముని రూ.8 వేల 600 లకు దక్కించుకున్నారని తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నసమారాధన చేపట్టారు. అలాగే కొర్లపాటివారిపాలెంలో ఉన్న శ్రీ గురుదత్త సద్గురు శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ఆలయ అర్చకులు కంచినాదం ఫణి శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలను చేశారు. చిరతపూడి, గంగలకుర్రు అగ్రహారం, ఇరుసుమండ, పుల్లేటికుర్రు తదితర గ్రామాలలో సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# శాకాంబరీ దేవిగా శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారు..



**అంబాజీపేట,జూలై 21, ప్రభాతవార్త..**
ఆషాడమాసంను పురస్కరించుకుని అంబాజీపేట పశు వుల సంత మార్కెట్ ఆవరణలో కొలువైయున్న శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారు శాకాంబరీదేవిగా భక్తులకు ఆదివారం దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ, భక్తులు సమకూర్చిన వివిధ రకాల కూరగాయలతో ఆలయ అర్చకులు చంద్రమౌళి కామేష్ శర్మ అమ్మవారిని శాకాంబరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామ ఆడపడుచులు అమ్మవారిని దర్శించుకున్నారు.



# ఆదిత్యలో ఘనంగా గురుపౌర్ణమి

**గండేపల్లి జూలై 21 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం షిరిడీ సాయిబాబా ఆలయం లో గురుపౌర్ణమి పురస్కరించుకుని ఆదిత్య విద్యా సంస్థల అధినేతలు డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,లక్ష్మీ రాజ్యం దంపతుల ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, ప్రత్యేక హారతులతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి శృతి రెడ్డి దంపతులు,కార్యదర్శి ఎన్.కృష్ణ దీపక్ రెడ్డి,డా. సుగుణ రెడ్డి దంపతులు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో చాన్స్ లర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ఆదిత్య యాజమాన్యం కుటుంబ సభ్యులు వివిధ కళాశాలల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ,శ్రీరామ్ శర్మ, ఆధ్వర్యంలో పూజా విధులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.భక్తులకతీర్ధప్రసాదాలు అందజేశారు.

# వీరేంద్ర కుమార్‌ను స్వదేశం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు..

## - ఆర్డీవో సత్యనారాయణ

**అంబాజీపేట,జూలై 21, ప్రభాతవార్త..**
జీవనోపాధి కోసం గల్ఫ్ దేశం వెళ్లి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సరెళ్ళ వీరేంద్ర కుమార్ ను స్వదేశం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కొత్తపేట ఆర్డిఓ జి.వి.వి. సత్యనారాయణ తెలిపారు. మండలంలోని ఇసుకపూడి మెరకపేటకు చెందిన వీరేంద్ర కుమార్ ఈనెల 9న ఇక్కడ నుండి బయలుదేరి10న కత్తర్ దేశంలో దిగి, అక్కడనుండి 11వ తేదీ సాయంత్రం సౌదీ అరేబియాకు పంపించి ఎడారిలో ఒంటెల కాపరిగా నియమించారని కుటుంబ సభ్యులకు వాట్సాప్ లో వీడియో మెసేజ్ పంపించడంతో తల్లితండ్రుల ఆందోళనకు గురైన సంగతి తెలిసిందే. మధ్యవర్తి, ఏజెంట్ మోసంతో సౌదీ అరేబియా ఎడారిలో చిక్కుకుని అనారోగ్యం పాలయ్యానని తెలపడంతో బంధువులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వీరేంద్ర కుమార్ స్వదేశం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవడంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ వి.మహేష్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్డీవో జి.వి.వి.సత్యనారాయణ వీరేంద్ర కుమార్ కుటుంబ సభ్యులను కలుసుకుని ప్రభుత్వ చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వీరేంద్రకుమార్ కథనం సామాజిక మాధ్యమాలు,పత్రికలలో రావడంతో స్థానిక ప్రజాప్రతినిధులు,రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయ్యారన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం



కేంద్ర రాయభార కార్యాలయాన్ని సంప్రదించిందని త్వరలో వీరేంద్రకుమార్ ను క్షేమంగా తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మీరెవ్వరూ అధైర్యపడొద్దని వీరేంద్రకుమార్ తల్లితండ్రులు సత్తిరాజు,మరియమ్మ, సోదరుడు రవికుమార్ లకు ధైర్యం చెప్పారు.ఆయన వెంట తహసీల్దార్ జె.విమలకుమారి, ఆర్ఐ ఎండీ.ఇబ్రహీం,సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబురావు,ఎంపీటీసీ ముత్తాబత్తుల ప్రశాంత్, పళ్ళ శ్రీనివాసరావు, బొంతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వైజ్ఞానిక విశ్వగురువు

# శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి విశ్వ గురు పౌర్ణమి వేడుకలు...

**కాకినాడరూరల్ ,జూలై 21** ఆధ్యాత్మిక విశ్వగురువు,సైంటిఫిక్ సెయింట్ శ్రీ విశ్వగురువు గురువిశ్వస్ఫూర్తి వారి దివ్య ఆశీస్సులతో కాకినాడ స్ఫూర్తి కుటుంబ సభ్యులు తూరంగి ఒక ప్రైవేటు అతిథి భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు తరపట్ల సత్యనారాయణ,విశిష్ట అతిథిగా శ్రీ ప్రకాష్ విద్యాసంస్థ డైరెక్టర్ చిట్టూరి విజయ ప్రకాష్ ,గౌరవ అతిథిగా ప్రకృతి వైద్యులు సద్గురు సచ్చిదానంద యోగి పాల్గొన్నారు.చిన్నారులు మాలిక, త్రివేణి నృత్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన వైజాగ్ స్ఫూర్తి కుటుంబ సభ్యులు సదాశివం మాట్లాడుతూ విశ్వ మానవాళికి సాటి మానవులను మనిషిగా



గుర్తించి గౌరవించాలని అన్నారు. తరపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ స్ఫూర్తి కుటుంబం ప్రచురించిన గ్రంథాలను ప్రతి ఒక్కరూ చదవాలని కోరారు. మనుషులలో అంధకారాన్ని , తొలగించి వెలుగు దీపాన్ని వెలిగించే దీపం గురువు అని గురువు యొక్క విశిష్టతను వివరించారు. భౌతికవాదాన్ని ప్రజల వద్ద కు తీసుకొనివచ్చిన ఘనత గురు విశ్వాస్ఫూర్తి కే దక్కుతుందన్నారు. మనస్సు మల్టీ మనిషి పల్టి అనే హాస్య తరంగాలు మనస్సుకు హత్తు కొంటాయని మనో విజ్ఞాన శాస్త్రాన్ని అధ్యయనం చేసిన శ్రీ విశ్వస్ఫూర్తి అని కొనియాడారు.ప్రతి ఒక్కరు మానవతా వాదనికి ప్రతీక గా నిలవాలన్నారు.ప్రకృతి వైద్యులు సద్గురు యోగి మాట్లాడుతూ గురువు అంటే వ్యక్తి కాదు వ్యవస్థ అని గురువు యొక్క గొప్పతనాన్ని వివరించారు. అనంతరం భక్తులకు అన్న మాహ ప్రసాదాన్ని వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో కాకినాడ స్ఫూర్తి కుటుంబ సభ్యులు మాధవరపు వీర రాఘవరాము, యం. గంగాభవాని,కాకినాడ స్ఫూర్తి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం...

## - కల్పనా సెంటర్లో బీభత్సం సృష్టించిన కారు ఇరువురు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 21(ప్రభాతవార్త):**
కాకినాడ నగరం నడిబొడ్డున కల్పనా సెంటర్లో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కారు బీభత్సం సృష్టించి ద్విచక్ర వాహనల పై దూసుకు పోవడంతో ప్రయాణం చేస్తున్న ఇరువురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పేర్రాజుపేటకు చెందిన పీత సతీష్, అవసరాల వీధికి చెందిన బి లక్ష్మణ్ ప్రమాద స్థలంలో మృతి చెందారు. మరొక వాహనంపై ఇస్తున్న జక్కం దుర్గాప్రసాద్ తీవ్ర గాయాలు తో అపస్మారక స్థితిలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పలు కేసులలో నిందితుడుగా ఉన్న కాకినాడకు చెందిన చల్లా రామ్మోహన్ రెడ్డి మద్యం సేవించి కారు వేగంగా నడుపుతూ ప్రమాదానికి కారకులు అయ్యారు. అతని పక్కన ప్రయాణిస్తున్న పద్మ అనే మహిళ, రామకృష్ణారెడ్డి అపస్మారక స్థితి నుంచి బయటపడిన తరువాత పూర్తి వివరాలు బయటకు వస్తాయి.



వీరు ఇరువురు ప్రస్తుతం ప్రభుత్వ







ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కారులో మద్యం సీసాలు పోలీసులు గుర్తించారు. ఇటువంటి ఘోర ప్రమాదం పట్ల కాకినాడ నగరవాసులు తీవ్ర దిగ్భ్రాంతి కి లోనయ్యారు . డీఎస్పీ హనుమంతరావు నేతృత్వంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## ముక్కామలలో ఘనంగా గురుపూజా మహోత్సవం..

**అంబాజీపేట,జూలై 21, ప్రభాతవార్త..**
మండలంలోని ముక్కామలలో గురుపూజా మహోత్సవమును ఆదివారం ఘనంగా నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా ముక్కామల శ్రీ కంచి కామకోటి శైవాగమ పాఠశాల గౌరవ అధ్యక్షులు వెలవలపల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో అధ్యక్షులు వెలవెలపల్లి చంద్రశేఖర్ శర్మ పర్యవేక్షణలో గురువులు అయిలూరి రామలింగశాస్త్రి, యలమంచిలి సుబ్రహ్మణ్య శాస్త్రి లకు శైవాగమ పాఠశాల విద్యార్థులు పాదపూజ, గురుపూజ సన్మానం నిర్వహించారు. ముక్కామల శ్రీ కంచి కామకోటి శైవాగమ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల ఆది శైవ అర్చక సంఘం అధ్యక్షులు కొత్తలంక విజయభాస్కర్ (బుజ్జి), కార్యదర్శి గూడూరి వీరభద్రం, గౌరవ అధ్యక్షులు పుల్లేటికుర్తి సత్యనారాయణ శాస్త్రి, సభ్యులు వెలవెలపల్లి వ్యాఘ్రేశ్వర శర్మ, కొత్తలంక సాంబశివరావు, వెలవలపల్లి బాబి, చంద్రమౌళి బుల్లి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## యువశక్తి ఆధ్వర్యంలో మంత్రి సుభాష్ కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం

**కొత్తపేట రూరల్ జూలై 21,ప్రభాత వార్త**
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం బిళ్లకుర్రు మట్టపర్తి వారి పాలెం గ్రామానికి చెందిన మట్టపర్తి వెంకటేష్ అనే యువకుడు గత కొంతకాలం నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న గల్ఫ్ శెట్టి బలిజ యువశక్తి వారు 40 వేల రూపాయలు, మంత్రి వాసంశెట్టి సుభాష్ 10వేల రూ మొత్తం కలిపి 50 వేల రూపాయలు ఆదివారం బిళ్ళకుర్రు మట్టపర్తి వారి పాలెం గ్రామంలో గౌ. కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ చేతులు మీదుగా యువకుడు వైద్య చికిత్సకు 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కట్టా భాస్కర్, గుబ్బల శ్రీను, వాసంశెట్టి చినబాబు,బొక్కా ప్రసాద్, ముషినీ వెంకట రమణ, మట్టపర్తి రామారావు,పితాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ వాసవి మాతకు ఆషాడం సారెను సమర్పించిన ఆర్యవైశ్య మహిళలు

**అంబాజీపేట,జూలై 21, ప్రభాతవార్త..**
ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అంబాజీపేట ఆర్యవైశ్య మహిళా సభ్యులు ఆషాడం సారెను ఆదివారం సమర్పించారు. స్థానిక బస్ స్టేషన్ సమీపంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ వద్ద ఆషాడమాసంను పురస్కరించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. అంబాజీపేటకు చెందిన150 మంది ఆర్యవైశ్య మహిళలు సమకూర్చిన 31 రకాల మిఠాయిలు (స్వీట్లు), వివిధ రకాల పండ్లు,వస్త్రాలుతో అమ్మవారికి సారె సమర్పించి, అమ్మవారి ఆలయ ప్రాంగణంలో లలితా సహస్ర పారాయణం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వెలుగొందేలా దీవించాలని ప్రతి ఏటా ఆషాడమాసంలో వాసవి మాతకు సారెను సమర్పిస్తామని తెలిపారు. అనంతరం అమ్మవారికి సమర్పించిన సారెను ఆర్యవైశ్య మహిళలకు,భక్తులకు పంపిణీ చేశారు.

## శాకాంబరిగా శ్రీ విజయ కనకదుర్గా దేవి అమ్మవారు

### - అషాడ పౌర్ణమి సందర్భంగా అత్యధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

**కొత్తపేట రూరల్ జూలై 21,ప్రభాత వార్త**
బొరుసువారిసావరం లో వేంచేసియున్న శ్రీ విజయకనకదుర్గాదేవి అమ్మవారు ఆదివారం శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆషాడమాసం పౌర్ణమి ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు బిక్కవోలు సత్యనారాయణచార్యులు, లక్ష్మణకుమార్ ఆలయ కమిటీ, భక్తుల సహకారంతో వివిధ రకాల కూరగాయలు,పండ్లతో అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు.పౌర్ణమి ని పురస్కరించుకొని అమ్మవారికి విశేష అభిషేకం, స్త్రీ లచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# గురువులు పరబ్రహ్మస్వరూపులు..

### - గురు పూర్ణిమ మహోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..

### - శ్రీ వేణు దత్తాత్రేయాయ స్వామి వారికి ప్రత్యేక పూజలు..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,జూలై 21, ప్రభాతవార్త..**
గురువులు పరబ్రహ్మస్వరూపులని, ప్రతి ఒక్కరూ గురువుల పట్ల గౌరవ భావంతో మెలగాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా మంగళగిరి ఏపీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమీపంలోని సీకే కన్వెన్షన్ హాల్లో గురు పౌర్ణమి మహోత్సవ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. హిమాలయ వాసి, సాక్షాత్తు భగవత్ స్వరూపులు భగవాన్ శ్రీశ్రీశ్రీ రామదూత స్వామి వారి అనుగ్రహంతో శ్రీ వేణు దత్తాత్రేయాయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి





చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ధర్మం గతి తప్పినప్పుడు దైవం మానుషరూపేనా అన్నట్లు భగవంతుడు గురువు రూపంలో జన్మించి ధర్మాన్ని హితబోధ చేస్తారన్నారు.వేద వ్యాసుడి ఉపదేశాన్ని పాటిస్తూ సత్యం, ధర్మం, ధ్యానం ద్వారా జీవన గమ్యం ఏర్పరుచుకోవాలన్నారు. మానవాళి ముక్తి కోసం ఎంతో జ్ఞానాన్ని అందించిన వ్యాసమహర్షి వారిని మనం నిత్యం స్మరించుకోవాలన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ రామదూత స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. అంతకుముందు రామదూత స్వామి వారిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులకు శ్రీశ్రీశ్రీ రామదూత స్వామి వారు అనుగ్రహ భాషణం చేశారు.

## లంకల గన్నవరంలో ప్రజల పాలిట శాపంగా మారిన అధికారుల నిర్లక్ష్య ధోరణి

**పి. గన్నవరం జూలై 21 (ప్రభాత వార్త)**
మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో అధికారుల నిర్లక్ష్య ధోరణి ప్రజల పాలిట శాపంగా మారింది. లంకల గన్నవరం గ్రామంలో సురక్షిత త్రాగునీటి సరఫరా సరిగ్గా జరగకపోవడంతో ప్రజలందరూ గుక్కెడు నీళ్ల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి వస్తుంది. ఇప్పటికే గ్రామంలో రోజు విడిచి రోజు పంచాయతీ కుళాయిల ద్వారా త్రాగునీరు





పంపిణీ జరుగుతుంది. అయితే గత నెల రోజులుగా త్రాగునీరు పంపిణీ విషయంలో తరచు ఇబ్బందులు. ఎదురవుతున్నాయి. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం త్రాగునీరు రంగు మారి మురికిగా రావడంతో ప్రజలు ఈ నీరు తాము ఎలా తాగాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ట్యాంకుల శు భ్రత లేకపోవడం, సురక్షిత త్రాగునీరు సరఫరా చేసే పైపైన్ల వద్ద ఉన్న వాల్స్ సరిగ్గా మూసి లేకపోవడంతో మురికి నీరు చేరుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలో 2021లో నిర్మాణం చేపట్టిన సురక్షిత మంచినీటి సంపు నిర్మాణం 2022లో వచ్చిన గోదావరి వరదల సమయంలో ధ్వంసం అయింది. ఈ విషయాన్ని కప్పిపుచ్చేందుకు అధికారులు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. అయితే సంపును వినియోగంలోనికి తీసుకురావచ్చా లేదా పూర్తి స్థాయిలో ధ్వంసం అయినట్లేనా ఆయన అంశంపై అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. దీనిపై అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## డ్వాక్రా యానిమేటర్స్ సమస్యలపై ఎమ్మెల్యే నెహ్రూకు వినతి

**గండేపల్లి జులై 21 (ప్రభాతవార్త) :** జగ్గంపేటనియోజకవర్గంలోని డ్వాక్రా యానిమేటర్స్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాల పరిమితి గల సర్కులర్ ను రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, పదిలక్షల వరకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మాకు రావలసిన బకాయి వేతనాలు చెల్లించాలని, ఉద్యోగస్తులను అక్రమంగా తొలగించవద్దని, రాజకీయ వేధింపులు ఆపాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు వినతి పత్రం అందజేశామని దీనిపై



ఆయన సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల అధ్యక్షురాలు ఈశ్వరి,గోకవరం మండల అధ్యక్షురాలు ప్రమీల,గండేపల్లి మండల అధ్యక్షురాలు అమ్మాణి,కిర్లంపూడి మండల అధ్యక్షురాలు మేరీ నాలుగు మండలాల యానిమేటర్స్ పాల్గొన్నారు.

## మురారిలో ఘనంగా గురు పౌర్ణమి మహోత్సవం

**గండేపల్లి జూలై 21 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం మురారిలో వేంచేసి ఉన్న శిరిడి సాయిఆలయం వద్ద గద్దె అబ్బున్న ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారిని గ్రామంలోని మహిళలు శిరిడి సాయి సేవకులు ఊరంతా ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు.గద్దె వెంకట సత్యనారాయణ



చౌదరి దంపతుల కుమారుడు వెంకటరామారావు జ్ఞాపకార్థం వారి సోదరీమణులు ఉండవల్లి సత్యవేణి, మల్లెపూడి దుర్గ భవాని లు స్వామివారి సేవకులకు వికలాంగులకు సమాజ సేవ చేసే వారికి నూతన వస్త్రాలు అందించి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉండ వల్లి బుల్లిరాజు,అత్రు విశ్వనాథం,అడపా రాజు,బోళ్ళ దొరబాబు, సేవా తాతారావు, తుమ్మల చిన్నోడు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## వాసవి ఆలయంలో భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

**గోకవరం జులై 21 ప్రభాత వార్త**
గోకవరం లోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ మండపం వద్ద ఉన్న బాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు శ్రీరామచంద్రమూర్తి మరియు కుమార శర్మ గార్ల ఆధ్వర్యంలో తెల్లవారుజామున బాబా వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అనంతరం ఆర్యవైశ్య



సంఘ మహిళలచే బాబా గారి సాయి వ్రత పూజలు నిర్వహించారు . అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం అధ్యక్షులు అత్తిలి సుబ్రమణ్యం ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు బత్తుల నానాజీ ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళా సంఘ సభ్యులు భక్తులు పాల్గొన్నారు ఆదివారం శాకంబరీ అమ్మవారిగా వాసవి మాత దర్శనమిచ్చారు. ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించారు. ఆర్యవైశ్య సంఘం మహిళలచే అమ్మవారిని రకరకాల కూరగాయలు పళ్ళతో అలంక రించారు . ఆషాడ మాసంలో అమ్మవారిని ఈ విధంగా అలంకరించడం వల్ల పంటలు బాగా పండి ప్రజల సుఖ సంతోషాలతో ఉంటారనే నమ్మకంతో ప్రతి ఆషాడమాసంలో అమ్మవారిని ఈ విధంగా అలంకరిస్తామన్నారు తెల్లవారుజాము నుంచి అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు దర్శించుకున్నారు.



## క్రీడలకు ప్రోత్సాహం

**అమలాపురం,జూలై 21,ప్రబాతవార్త**
గ్రామీణ స్థాయి నుండి క్రీడలను అభివృద్ధి చేసి,తద్వారా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి వారిని ఒలింపిక్ స్థాయికి తీసుకు వెళ్లేందుకు లక్ష్యంగా పెట్టుకుంటు న్నామని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లాడ శరత్ బాబు తెలిపారు.హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ లో కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యం లో జిల్లా క్రీడాభారతి అధ్యక్షులుగా శరత్ బాబు,సెక్రెటరీగా పప్పుల శ్రీరామ్ చంద్ర మూర్తి ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి సన్మాన గ్రహీతగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి తమవంతు ప్రోత్సాహం అందిస్తామని అన్నారు.తొలిత జ్యోతి ప్రజ్వలన చేసి శరత్ బాబు,శ్రీరామచంద్ర మూర్తి సన్మానించిన అనంతరం ఈనెల 23 తేదీ నుంచి 25 తేదీ వరకు ఇండోర్లో జరగబోయే జాతీయ స్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన బి.అప్పన్న ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోనసీమ పవర్ లిఫ్టింగ్,బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రతినిధులు ఎనుముల కృష్ణ పద్మరాజు, ఒంటెద్దు వెంకన్నాయుడు, గారపాటి చంద్రశేఖర్,దొమ్మేటి వెంకటరమణ,యాళ్ల బాబి, రాంబాబు,వాసంశెట్టి నరేష్, గుబ్బల గణేష్ బాబు,హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దత్తుని ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**అన్నవరం జులై 21 ప్రభాతవార్త**
ఆది గురువు బ్రహ్మ విష్ణు మహేశ్వర త్రిమూర్త్యాత్మక స్వరూపుడు , ఆది గురువు జ్ఞాన ప్రదాత , శ్రీ గురు దత్తాత్రేయ స్వామివారి దేవాలయంలో శ్రీ సత్య దత్త వైదిక సమాఖ్య ఆధ్వర్యంలో ఆషాఢ శుద్ధ పౌర్ణమి “ గురు పౌర్ణమి “ సందర్భంగా దత్తుని ఆలయంలో విశేష పూజా కార్యక్రమములు నిర్వహించడం జరిగినది. దత్తాత్రేయ స్వామివారికి ప్రాతఃకాలార్చన , అనంతరం భక్తులు గోత్రనామములతో దత్తుని మూల మూర్తికి పంచామృతాభిషేకం , సహస్ర నామార్చన , పుష్పార్చన , దత్తుని మూల మంత్రములతో హోమము నిర్వహించారు. దత్తునికి అత్యంత ప్రీతికరమైన అన్న ప్రసాద వితరణ ( అన్నదానం ) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రదోషకాలంలో పుష్పార్చన , పంచ హారతి సేవ , పల్లకీ సేవ , దత్త నామ సంకీర్తన , పవళింపు సేవ



కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారని శ్రీ సత్య దత్త వైదిక సమాఖ్య అధ్యక్షుడు మహేంద్రవాడ జగదీష్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారణాసి సుబ్రహ్మణ్య శర్మ, భమిడిపాటి రామకృష్ణ శర్మ , కిషోర్ శర్మ , అల్లంరాజు పవన్ కుమార పాల్గొన్నారు.

## సోమవారం జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు సెలవు

### ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

### - కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 21 ప్రభాతవార్త**
గోదావరి పరివాహక ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ధవలేశ్వరం బ్యారేజీ వద్ద ఆదివారం సాయంత్రం నాటికి మొదటి ప్రమాద హెచ్చరిక సోమవారం ఉదయం నాటికి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద నీరు చేరుతుందని జల వనరుల అధికారులు అంచనా వేస్తున్న నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు... రేపు సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (గ్రీవెన్స్) కార్యక్రమం కూడా రద్దు చేయడం జరిగిందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





## భారతీయ జనతా పార్టీలో భారీ చేరికలు

**కాకినాడ రూరల్,జూలై21(ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ మండలం తమ్మవరం గ్రామంలో కాకినాడ పార్లమెంటరీ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు సమక్షంలో గొల్లపల్లి ప్రసాదరావు ఆధ్వర్యంలో 20 మంది భారతీయ జనతా పార్టీలోకి చేరారు. అసెంబ్లీ కన్వీనర్ పితాని లీలావతి , రంబాల వెంకటేశ్వరరావు వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అభివృద్ధి ప్రధాన అజెండాగా సాగిస్తున్న పరిపాలన చూసి పార్టీ లోకి వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాదా మూర్తి, మండల ఉపాధ్యక్షులు కండిల్లి వెంకట్, గొల్లపల్లి ప్రసాద్ రావు, చొప్పర్ల మంగపతి రాజు, సిద్ది గంగ బాబు,గొల్లపల్లి వెంకట్రావు, వెదురుపాక స్వామి, గొల్లపల్లి కృష్ణ,చిట్టిబాబు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ సభ్యత్వం కుటుంబానికి ఆర్థిక భరోసా

### - జనసేనపార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి

**గండేపల్లి జూలై 21 (ప్రభాతవార్త):**
జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యులు గోకా యేసు రాజు, గుమ్మల దొడ్డి గ్రామానికి చెందిన వల్లేటి బాప సుబ్రహ్మణ్యం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.వీరు ఇరువురు జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడంతో 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ చెక్ ను మంగళగిరి పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగేంద్రబాబు చేతుల



మీదుగా అందజేసినట్లు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తెలిపారు.జనసేన సభ్యత్వం కుటుంబానికి ఆర్థిక భరోసా అని రమేష్ అన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## పంట రుణాల మాఫీలో బ్యాంకర్లపై విచారణ

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** వ్యవసాయ పంట రుణాల మాఫీ విషయంలో కొన్ని బ్యాంకుల వ్యవహారంపై విచారణ జరిపిస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. పంట రుణాల మాఫీకి సంబంధించి బ్యాంకుల వారీగా క్షేత్రస్థాయిలో సమాచారాన్ని తెప్పిస్తున్నామన్నారు. ఈ మేరకు ఒక ప్రకటనలో రుణ మాఫీ విషయంలో ఒక సొసైటీ పరిధిలో ఒకే రోజు 500 మందికి రుణాలు ఇచ్చినట్లు సమాచారం వచ్చిందన్నారు. ఇదే తరహాలో 7 బ్యాంకుల నుండి సమాచారం అందిందని తెలిపారు. ఒకే రోజు ఇంత పెద్ద సంఖ్యలో పంటల రుణాల మాఫీ మంజూరు ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన కారణాల సమాచారం అందిన తర్వాత వాటిని నిర్ధారించుకుంటామని చెప్పారు. తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే వాటిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పంట రుణాలకు సంబంధించి తప్పుడు సమాచారమిచ్చే బ్యాంకులపై కఠినచర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు.

## వర్షాలతో సింగరేణిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. ఉపరితల గనుల్లోకి వరద నీరు, బురద వచ్చి చేరడంతో బొగ్గు తీత నిలిచిపోయింది. ఉపరితల గనుల్లోని భారీ యంత్రాలు సైతం నడిచే పరిస్థితి లేక 80 శాతం బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. భూపాల్లి జిల్లా ఉపరితల బొగ్గు గనుల్లోకి భారీగా వరద నీరు చేరింది. ఓపెన్ కాస్ట్ రోడ్లన్నీ బురద మయంగా మారాయి. 6 వేల టన్నుల బొగ్గు వెలికితీత పనులు నిలిచిపోగా, దాదాపు కోటి రూపాయలకు పైగా సింగరేణి నష్టపోయింది. పెద్దపెద్ద మోటార్ల సాయంతో నీరును ఎప్పటికప్పుడు తోడేస్తున్నారు. ఇక పెద్దపల్లి జిల్లా రామగుండం ఉపరితల గనుల పరిధిలోనూ 80 వేల టన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. బురద రోడ్లలో భారీ యంత్రాలు సైతం కదలలేని పరిస్థితి నెలకొంది. అలాగే మంచిర్యాల జిల్లాలో వరద నీటి చేరికతో ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. మూడో రోజులుగా వర్షాలతో ఉపరితల గనుల్లో బొగ్గు తీత నిలిచిపోయింది. శ్రీరంపూర్, ఇందారం, రామకృష్ణాపూర్ గనుల్లోకి వర్షపు నీరు చేరింది. మందమర్రి ఉపరితల గనుల్లో నీటి చేరికతో యంత్రాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. ఇల్లందు, కోయగూడం ఉపరితల గనుల్లోకి వరద నీరు వచ్చిచేరింది. దాదాపు 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 35 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులకు అంతరాయం కలిగింది.

## మహిళా సంక్షేమ శాఖ సిడిపిఒ పరీక్ష రద్దుపై ఆందోళన

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** అంగన్వాడీలకు సంబంధించి సిడిపిఒ పోస్టులకు నిర్వహించిన పరీక్షను రద్దు చేయడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పరీక్ష లీకేజీ అయిందనే ప్రచారంతో ఈ పరీక్షను రద్దు చేసింది. కాగా మహిళా, శిశు సంక్షేమ శాఖలో సమగ్ర శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి (సిడిపిఒ) ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షను రద్దు చేయడంపై అభ్యర్థులతో పాటు, వాటిని రాసిన అర్హులైన అంగన్వాడీ ఉద్యోగులు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన స్పందించకపోవడం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిడిపిఒ పరీక్ష రాసి ఉద్యోగులకు ఎంపికైన అభ్యర్థులకు మూడు వారాల్లో నియామక పత్రాలు ఇవ్వాలని కోర్టు ఆదేశించినా దాన్ని విస్మరించడం సరికాదని అంటున్నారు. దీనిపై కోర్టు ధిక్కరణ కేసు వేసినట్లు తెలిపారు. ఈ కేసు విచారణ దశలో ఉండగానే సిడిపిఒ పరీక్షను రద్దు చేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. పరీక్ష లీకేజీకి కారణమైన వారెవరో వెల్లడించకుండా పరీక్ష రద్దు చేయడం సరైంది కాదని తప్పు పడుతున్నారు.


## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అనుమానాస్పద మృతి

### స్నానానికి వెళ్లిన కొడుకుకు ప్రమాదం..

### కాపాడటానికి వెళ్లిన తల్లిదండ్రులకు తప్పని ముప్పు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఘటన సనత్‌నగర్ ప్రాంతంలో ఆదివారం వెలుగు చూసింది. విద్యుత్ షాక్ తగలడం వల్ల ముగ్గురి మృతదేహాలు ఇంట్లోని బాత్‌రూంలో పడున్నట్లు స్థానికులు తెలిపారు. సనత్‌నగర్ జెక్ కాలనీలోని ఆకృతి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ రెండో అంతస్తు ఫ్లాట్ నెంబర్ 204లో ఈ విషాధ ఘటన చోటు చేసుకుంది. ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసులు వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం పనిమనిషి వచ్చినపుడు ఇంట్లో ఎవరూ కనిపించకపోవడంతో తన పని చూసుకుని వెళ్ళిపోయింది. ఎప్పట్లాగా సాయంత్రం 3:00 గంటలకు ఆమె తిరిగి పని చేయడానికి ఆ ఫ్లాట్‌కు రాగా, అప్పటికీ ఎవరూ కనిపించకపోవడంతో అనుమానం వచ్చి అపార్ట్‌మెంట్ నిర్వహకులకు చెప్పింది. ఈ ప్రమాదాన్ని అపార్ట్‌మెంట్ సిబ్బంది గమనించి తక్షణమే పోలీసులకు సమాచారమందించగా, ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు బాత్రూమ్ తలుపులు పగలగొట్టి చూడగా, ముగ్గురు కుటుంబీకులు విగతజీవులై పడున్నారు. మృతుల్లో తల్లిదండ్రులు, వారి కొడుకు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. స్నానానికెళ్ళిన కుమారుడు హరికృష్ణ(30)కు బాత్‌రూమ్‌లో షాక్ తగలగా, లోపలి నుంచి శబ్దం వినిపించడంతో కంగారు పడిన అతడి తల్లిదండ్రులు మాధవి(50), వేంకటేశ్(55)లు హుటాహుటీన ఏం జరిగిందో చూడడానికి వెళ్ళి వారు కూడా కూడా విద్యుద్ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. వర్షం కారణంగా షార్ట్ సర్క్యూట్ అయి ప్రమాదం సంభవించి ఉండవచ్చని స్థానికులు అనుమానించినా, అటువంటి ఆనవాళ్ళు లేకపోవడంతో అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్ సాయంతో ఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు. విద్యుద్ఘాతం ఏ విధంగా సంభవించిందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఉజ్జయినీ మహాకాళీకి సిఎం రేవంత్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పణ



ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## లష్కర్‌లో బోనాలు సంబురాలు

**హైదరాబాద్ (బేగంపేట) జులై 21, ప్రభాతవార్త:** అమ్మ వారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దంపతులు, హర్యానా గవర్నర్, సీఎస్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ,కార్పోరేటర్లు. లష్కర్ బోనాలతో సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయం సందడిగా మారింది.ఆదివారం తెల్లవారు ఝామునుంచే తరలి వస్తున్న భక్తులతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తోంది. తెల్లవారు ఝామున గం 3లకు హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కుటుంబంతో తరలి వచ్చి అమ్మ వారికి తొలిబోనం సమర్పించారు. వారుజామున అమ్మవారికి హారతి, కుంకుమ, పుష్పార్చనలు జరిగాయి, అమ్మవారికి సాకలు సమర్పించి విశేష నివేదన చేసారు.మహాకాళీ అమ్మవారి దర్శనానికి తెల్లవారు ఝాము తర్వాత నుంచి భక్తులు పోటెత్తారు.ఈ సందర్భంగా ఆలయం వద్ద హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ఆదివారం సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారిని దర్శించుకుని అమ్మ వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.అనంతరం సీఎం అమ్మ వారికి పత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై అమ్మ వారి చల్లని చూపు ఉండాలని ప్రార్థించారు. ముఖ్యమంత్రితో పాటు పూజలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,రాజ్యసభ సభ్యులు ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్,శ్రీగణేష్,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డా.కోట నీలిమ,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆషాడమాస ప్రతిష్టాత్మకమైన బోనాల్లో భాగంగా శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారికి బోనాలు సమర్పించడం జరిగిందన్నారు.అందరికీ అమ్మ వారి ఆశీర్వాదం ఉండాలని హృదయ పూర్వకంగా ప్రార్థిస్తున్నా అన్నారు.సకాలంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వారిని వేడుకుంటున్నానని అన్నారు.హైదరాబాద్ జంట నగరాలోనే కాకుండా వందల సంవత్సరాల నుంచి సంస్కృతి సంప్రదాయాలతో ఈ బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయని అన్నారు.ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కావ్యాకిషన్ రెడ్డి మహాకాళీ అమ్మ వారికి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి రమాట్లాడుతూ మన రాష్ట్రంలో కొన్ని వందల సంవత్సరల నుండి బోనాల పండుగ సంప్రదాయం ఉందన్నారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా బోనాల పండుగ మనకు మాత్రమే ప్రత్యేకం అన్నారు.రాష్ట్రం,దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని మహాకాళీ అమ్మ వారిని కోరుకున్నామన్నారు.హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,బండారు విజయలక్ష్మిలు అమ్మ వారిని దర్శించుకున్నారు.సీఎస్ శాంతికుమారి,మంత్రి సీతక్కలు అమ్మ వారికి బోనం సమర్పించారు.ఎంపీ ఈటెల రాజేందర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ ముందుగా అమ్మ వారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మొక్కులు చెల్లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి స్త్రీలను గౌరవించే పూజించే సాంప్రదాయం. ఏదేశంలో అయితే స్త్రీలు పూజింపబడతారో ఆదేశం చల్లగా ఉంటుందన్నారు. బోనాల సందర్భంగా ఈ ఆషాడ మాసంలో పెళ్లిళ్లైన ప్రతి ఆడబిడ్డని అత్తగారింటి నుంచి తీసుకుని వచ్చి పసుపు బియ్యం పోసి ఆడబిడ్డల ఆశీర్వాదం పొంది కుటుంబం అంతా గొప్పగా జరుపుకునేదే బోనాల పండుగ అని అన్నారు.బతుకమ్మ,ఉగాది,ఏ పండుగ అయినా సామూహికంగా,మనిషి జీవన విధాన్ని ఉట్టిపడే పతనతదతిలో పండుగలు జరుపుకునేటువంటి గొప్ప సంప్రదాయం ఉన్న ప్రాంతం తెలంగాణా అన్నారు.భారతీయ జనతా పార్టీ వచ్చే కాలంలో అధికారంలోకి వస్తే అమ్మ వారికి గొప్ప బోనం సమర్పిస్తామని మొక్కుకోవడం జరిగిందని ఈటెల అన్నారు.ఇంకా రాజ్యసభ సభ్యులు ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, అనిల్ కుమాం యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,మంత్రులు పొన్నం ప్రభాకర్ , సీతక్క, సీఎస్ శాంతికుమారి, బీసీ కమీషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేష్,మహంకాళీ జిల్లా బీజేపీ అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, కార్పొరేటర్లు చీరె సుచిత్రా, శ్రీకాంత్, సరళ, కొంతం దీపిక, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ కొత్త కోట శ్రీనివాసరెడ్డి, శైలజా రామయ్యర్, జీహెచ్ఎంసీ కమీషనర్ కాటా ఆమ్రపాలి, నార్త్‌జోన్ డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ ప్రజాప్రతినిధులు అమ్మ వారిని దర్శించుకున్నారు.

## ముగిసిన పోస్టుల తొలి దశ భర్తీ ప్రక్రియ

### త్వరలోనే కీ విడుదల

### సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** సింగరేణిలో జరుగుతున్న పోస్టుల భర్తీ తొలి దశ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. 272 పోస్టుల భర్తీ కోసం హైదరాబాద్‌లోని 12 కేంద్రాల్లో రెండు రోజులు పాటు నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు ఆదివారంతో పూర్తయ్యాయని సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఒక ప్రకటనలో తెలిపారు. వీటికి సంబంధించిన కీని త్వరలో విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ పరీక్షకు 64.57 శాతం మేర 12,045 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు.

ఈ పరీక్షలను అత్యంత పటిష్టంగా, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నిర్వహించడం జరిగిందని చెప్పారు. 20వ తేదీన మూడు షిఫ్టులలో జూనియర్ ఎస్టేట్స్ అధికారి, మేనేజ్మెంట్ ట్రెయినీ, జనరల్ డ్యూటీ మెడికల్ అధికారి, మేనేజ్మెంట్ ట్రెయినీ హైడ్రోజియాలజిస్ట్, మేనేజ్‌మెంట్ ట్రెయినీ సివిల్, జూనియర్ ఫారెస్ట్ అధికారి, మేనేజ్మెంట్ ట్రయినీ ఐఈ, సబ్ ఓవర్ సేర్ ట్రెయినీ సివిల్ పోస్టులక పరీక్ష నిర్వహించినట్లు వివరించారు.

ఈ పోస్టులకు మొత్తం 11,724 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 60.53 శాతం మేర 7,073 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. అలాగే ఆదివారం జరిగిన రెండు షిఫ్టులలో మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్, మేనేజ్మెంట్ ట్రెయినీ పర్సనల్ పోస్టులక పరీక్ష నిర్వహించగా, 6,931 మంది అభ్యర్థులకు 71.73 శాతం చొప్పున 4,972 మంది పరీక్షలకు హాజరయినట్లు వెల్లడించారు. ఈ విధంగా రెండు రోజుల్లో మొత్తం 18,665 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 65 శాతంగా 12,045 మంది పరీక్షలకు హాజరయ్యారని పేర్కొన్నారు. సిసి కెమెరాల నిఘా మధ్యన పూర్తి పారదర్శకంగా, ఐరిష్, బయోమెట్రిక్ విధానంలో పరీక్షలను నిర్వహించినట్లు తెలియచేశారు. కాగా ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని మభ్య పెట్టినట్లయితే అటువంటి మోసగాళ్ల వలలో పడొద్దని, ఇటువంటి సమాచారాన్ని తమ విజిలెన్స్ సిబ్బంది, లేదా పోలీసులకు తెలియచేయాలని సిఎండి బలరామ్ విజ్ఞప్తి చేశారు.

## క్రిప్టోకరెన్సీ పేరిట అమాయకులకు టోకరా

### సైబర్ నేరగాడి అరెస్టు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** క్రిప్టో కరెన్సీ పేరిట అమాయకులను మోసం చేస్తున్న రాజస్తాన్‌లోని జోధ్‌పూర్‌కు చెందిన ఓ సైబర్ నేరగాడిని సైబర్ సెక్యూరి టీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఈ విభాగం అదనపు డిజి శిఖా గోయల్ మీడియాకు వెల్లడించారు. జోధ్‌పూర్‌లోని మిల టరీ విభాగంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న అరుణ్ జౌదరి (34) కొంతకాలంగా ఒక పథకం ప్రకారం క్రిప్టోకరెన్సీ వ్యాపారం పేరిట అమాయ కులను మోసం చేస్తున్నాడు. కరీం నగర్‌కు చెందిన ఓ వ్యక్తిని ఇదే రకంగా మోసం చేసి లక్షా 58 వేల రూపాయలను కాజేశాడు. తమిళనాడు లోనూ ఇలాంటివి రెండు కేసులు ఇతనిపై నమోదయ్యాయి. కాగా కరీంనగర్‌లో నమోదైన కేసుపై విచారణ చేబట్టిన స్థానిక పోలీసులు సైబర్ సెక్యూరి టీ బ్యూరో అధికారుల సహకారంతో నిందితుడు అరుణ్ చౌదరిని జోధ్ పూర్‌లో అరెస్టు చేసి అక్కడి కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిల్ వారంట్‌పై హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో తిరిగి హాజరు పరిచి రిమాండు నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించారు.



జెఎన్‌టియు ఇంజినీరింగ్ విభాగం జారీచేసిన 'యోగ్యతాపత్రం'ను చూపిస్తున్న త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి

## త్యాగరాయ గానసభ కళాక్షేత్ర కట్టడం సురక్షితం

### జెఎన్‌టియు ఇంజినీరింగ్ విభాగం పరిశీలన.. 'యోగ్యతాపత్రం' అందజేత

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 21, ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ కళాక్షేత్ర కట్టడం సురక్షితంగా ఉందని జెఎన్‌టియు ఇంజనీరింగ్ విభాగం నిపుణులు ధృవీకరించారని గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి వివరించారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో హాస్యావధాని శంకరనారాయణ, గానసభ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి చక్రపాణి, పాలకమండలి సభ్యులు బండి శ్రీనివాస్, గుండవరపు గీతా దేవిలతో కలిసి మాట్లాడారు. గానసభ నాణ్యతా ప్రమాణాలపై జెఎన్‌టియు వారి సూచనలు, సలహాలు కోరామని, ఇందుకు స్పందించిన వర్సిటీ ఇంజినీరింగ్ శాఖకు చెందిన 10 మంది నిపుణుల బృందం గానసభ కట్టడాన్ని సమూలంగా పరిశీలించారని వివరించారు. ఇదే విషయాన్ని అధికారికంగా నిపుణుల బృందం గానసభ నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది లేదని, అన్ని పారామీటర్స్‌లోనూ దృఢంగా ఉందని నిర్ధారించి 'యోగ్యతా పత్రం'ను అందించారని వివరించారు. ఇదే పత్రాన్ని మీడియా ప్రతినిధుల సమావేశంలో చూపించారు. గానసభ నిర్మాణం నాణ్యతకు సంబంధించి ఎవరికైనా అనుమానాలున్నట్లయితే ధ్రువీకరణపత్రాన్ని పరిశీలించుకోవచ్చని అన్నారు.

## అనుమానంతో భార్య, చిన్నకుమార్తె హత్య

### అనంతరం రైలుకిందపడి భర్త ఆత్మహత్య

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జులై 21, ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. భార్యతో పాటు 10 నెలల కుమార్తెను హత్య చేసి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన భార్య స్వప్నపై ఉన్న అనుమానంతో ఆమెను హతమార్చినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆటో నడుపుతూ జీవనం సాగించే గణేష్‌కు భార్య, తరుణి, తనుశ్రీ, నక్షత్ర ముగ్గురు ఆడపిల్లలు. కాగా శనివారం రాత్రి సమయంలో భార్య స్వప్న, చిన్న కుమార్తె నక్షత్రను గొంతు నులిమి చంపిన అనంతరం సుచిత్ర రైల్వేట్రాక్‌పై గణేష్ ఆత్మహత్యకు పాల్పడినట్లు బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ తెలిపారు. ఘటనాస్థలికి చేరుకున్న బోయిన్‌పల్లి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. గణేష్ కుటుంబం గత మూడు సంవత్సరాలుగా బోయిన్‌పల్లి ఆర్యసమాజ్ వద్ద నివాసం ఉంటున్నట్లు, గత కొంతకాలంగా భార్యభర్తల మధ్య గొడవ, అనుమానంతో జరిగి ఈ ఘటన జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

## కమ్మరి, వడ్రంగి కులవృత్తులను కాపాడాలి

### కులవృత్తుల సమస్యలపై నిర్వహించిన మహాధర్నాలో ఎంపి ఈటల రాజేందర్



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 21, ప్రభాతవార్త:** కమ్మర, వడ్రంగి కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి సమస్యలు తక్షణమే పరిష్కరించి, కుల వృత్తులను కాపాడాలని పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివారం తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో కమ్మర, వడ్రంగి కుల వృత్తుల సమస్యలపై మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కు ముఖ్య అతిధిగా హాజరై ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ లో ఉన్న లక్షలాది మంది విశ్వకర్మల ఆక్రందనలు అర్థం చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విశ్వ కర్మయోజన పథకం అమలు చేయా లని డిమాండ్ చేశారు. విశ్వకర్మల అభివృద్ధి సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్రప్రభుత్వ పథకలు తెలంగాణ రాష్ట్రంలో అమలయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సీజ్ చేసిన కర్రకోత మిషన్లను పునరుద్ధరించాలని, కర్రకోత మిషన్లకు అనుమతి ఇచ్చి కొన్ని దశాబ్దాలుగా దీనిపై జీవనలోపాధి సాగిస్తున్న గ్రామీణ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

కమ్మరి, వడ్రంగి పనిచేసుకునే వ్యాపారులకు 50శాతం కాకుండా పూర్తిగా ఉచిత కరెంట్ ఇవ్వాలని, ప్రభుత్వ భవనాల నిర్మాణంలో తలుపులు, దర్వాజాలు, కిటికీలు వంటి కర్రవస్తువుల పనులలో స్థానిక కమ్మరి, వడ్రంగి కులస్థులకే అవకాశం ఇవ్వాలని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ చేతి వృత్తులపై ఆధారపడే కుటుంబాలకు ఐదు లక్షల నుండి 25 లక్షల వరకు 25పైసల వడ్డీకే మిషనరీ, ముడి సరుకుల కై ప్రభుత్వ గ్యారంటీతో ఋణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి మాట్లాడుతూ కుల వృత్తిదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కమ్మరి, వడ్రంగి కుల వృత్తిదారుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, ప్రధాన కార్యదర్శి రాళ్లబండి విష్ణుచారి, నాయకులు తాటికొండ శ్రీరాములు చారి, కుందారం గణేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

## ఆగస్టు 7న అమృత్‌సర్‌లో జాతీయ ఒబిసి 9వ మహాసభ

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల


**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 21, ప్రభాతవార్త:** అఖిల భారత జాతీయ ఓబిసి 9వ మహాసభ ఆగస్టు 7న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ పట్టణంలో జరుగుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మహాసభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మహాసభ విజయవంతం కోసం తెలుగు రాష్ట్రాలలోని బిసిలే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ఓబిసిలు పాల్గొంటారని, అలాగే ఈ మహాసభలో కేంద్ర మంత్రులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఓబిసి నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే కులగణనలో బిసి కులగణన చేపట్టాలని, చట్ట సభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి అమోదించాలని, దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలకు కే ంద్రంలో ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, మహిళా రిజర్వేషన్‌లలో బిసి మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని, విద్యా, ఉద్యోగ రంగాలలో క్రీమిలేయర్‌ను ఎత్తివేయాలని, దేశ జనాభాలో 60 శాతం మంది ఓబిసిలు ఉంటే కేంద్రం కేవలం 27 శాతం రిజర్వేషన్‌లు అమలు చేసి అన్యాయం చేస్తున్నదని, మేము ఎంతో, మాకంత రిజర్వేషన్‌లు కేటాయించాలని జాజుల డిమాండ్ చేశారు. ప్రైవేటు రంగంలోనూ, న్యాయమూర్తు నియామకాల్లో బిసి, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లు కల్పించాలని, అన్ని రంగాలల్లో బిసిలకు రాజ్యాధికారంలో వాటా కల్పించాలని కోరారు.

# రెండు డిజి పోస్టుల ఖాళీల భర్తీకి సర్కారుకు కుదరని లెక్కలు


### సీనియర్లుగా సిటీకొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, నిఘావిభాగం అధిపతి శివధర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తొలిసారిగా పోలీసు శాఖలో డిజి పోస్టుల ఖాళీల భర్తీ విషయంలో సర్కారుకు లెక్కలు కుదరడం లేదు. మామూలు గా అయితే ఇది పెద్ద సమస్య కాదు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వీటి భర్తీ కష్టంతో కూడుకున్నదవడంతో దీనిపై సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయానికే కట్టుబడాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. రాష్ట్ర పోలీసు శాఖలో మూడు క్యాడర్ డిజి పోస్టులు మరో మూడు ఎక్స్ కేడర్ డిజి పోస్టులు వున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఈ పోస్టులను కేంద్ర హోం శాఖ మంజూరు చేసింది. ప్రస్తుతం రాష్ట్ర పోలీసు శాఖలో డిజి హోదాలో నలుగురు అధికారులు వుండగా రెండు పోస్టులు ఖాళీగా వున్నాయి. డిజిపిగా వున్న జితేందర్ (1992 బ్యాచ్)తో పాటు హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా, రోడ్ సేఫ్టీ డిజిగా వున్న అంజనీ కుమార్ (వీరిద్దరు 1990 బ్యాచ్), ఎసిబి డిజి సి.వి ఆనంద్ (1991 బ్యాచ్) డిజి హోదాలో వున్నారు. నిబంధనల ప్రకారం మూడు కేడర్ డిజి పోస్టుల్లో డిజిపిగా వున్న జితేందర్‌తో పాటు హో ం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా, ఎసిబి డిజి సి.వి ఆనంద్‌లు వుండగా ఎక్స్ కేడర్ పోస్టులో రోడ్ సేఫ్టీ డిజిగా వున్న అంజనీ కుమార్ వున్నారు. ఎక్స్ కేడర్ పోస్టులో ఇంతకు ముందు వున్న పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రాజీవ్ రతన్ గత ఏప్రిల్ నెలలో గుండెపోటుతో మరణించగా తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూ రో (టి.నాబ్) డైరక్టర్‌గా వున్న సందీప్ శాండిల్యా గత మే నెలలో పదవీ విరమణ చేశారు. వీరి స్థానాల్లో ఇద్దరిని ఎక్స్ కేడర్ డిజిలుగా నియమించాల్సి వుంది. తెలం గాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డైరక్టర్‌గా సందీప్ శాండిల్యా పదవీ విరమణ చేసినా ఆయనను అదే స్థానంలో సర్కారు ఏడాదిపాటు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీచేసే సినా యూనిఫాం లేని డ్యూటీలో ఆయన వున్నారు. ఈ లెక్కన ఎక్స్ కేడర్ డిజి పోస్టు ఖాళీగా వున్నట్లు లెక్క. ఈ రెండు పోస్టుల్లో ఎక్స్ కేడర్ డిజిలుగా అర్హులైన అ ధికారుల్లో అందరికంటే సీనియర్‌గా 1994 బ్యాచ్ అధికారి సిటీ కొత్వాల్‌గా వున్న కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ముందు వరుసలో వున్నారు. ఆయన తరువాత 1994 బ్యా చ్‌కే చెందిన నిఘా విభాగం అధిపతి బి. శివధర్ రెడ్డి వున్నారు. వాస్తవానికి ఈ బ్యాచ్‌లో సీనియర్ కేంద్ర సర్వీసులో వున్న వినాయక్ ప్రభాకర్ ఆప్టే. ఆయన రాష్ట్ర స ర్వీసులకు వచ్చే అవకాశం లేక పోవడంతో ఖాళీగా వున్న రెండు ఎక్స్ కేడర్ డిజి పోస్టులను కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, శివధర్ రెడ్డిల చేత భర్తీ చేసేందుకు వీలుం ది. అ యితే ఇక్కడే చిన్న తిరకాసు ఏర్పడింది. పోలీసు శాఖలో సిటీ పోలీసు కమిష నర్‌గా పనిచేసిన అధికారుల్లో కొం దరు కొంత కాలం పాటు డిజి హోదాలో పని చేసిన దా ఖలాలు వున్నా నిఘా విభాగం అధిపతి మాత్రం ఐజి లేదా అదనపు డిజి హోదాలోనే పనిచేశారు. ఒకవేళ సర్కారు ఇప్పుడు కొత్తకోట శ్రీనివాస్ రెడ్డితో పాటు శివధర్ రెడ్డికి డిజి హోదా లభిస్తే అదో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టినట్లవుతుంది. నిఘా విభాగం అధిపతిగా డిజి స్థాయి అధికారి ఇప్పటి వరకు పనిచేయలేదు.

నిఘా విభాగం అధిపతిగా వున్న శివధర్ రెడ్డికి డిజిగా పదోన్నతి ఇచ్చి మరో కీలక విభాగానికి బదిలీ చేస్తే ఎలా వుంటుందనే దానిపైనా సర్కారు సమాలోచనలు జరిపినట్లు తెలిసి ంది. ఒకవేళ సర్కారు దీనికి సానుకూలంగా వుంటే ఎలా వుంటుందనే దానిపై పోలీసు శాఖలో భిన్నంగా చర్చించుకుంటున్నారు. నిఘా విభాగం అధిపతిగా శివధర్ రె డ్డినే కొనసాగించాలని సర్కారు నిర్ణయంగా కనిపిస్తోందని తెలిసింది. ఈ విషయంలో



కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి



బి.శివధర్ రెడ్డి

మరోమాటకు తావులేదని కూడా తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఖాళీగా వున్న డిజి పోస్టుల భర్తీ విషయంలో తగిన నిర్ణయం తీసుకోవడంలో సర్కారు ఆలస్యం చేస్తోందని సమాచారం. ఈ ఏడాది ఇప్పటికే అదనపు డిజిలు, ఐజిలు, డిఐజి తదితర ప దోన్నతులను సర్కారు పూర్తి చేయగా డిజి పోస్టుల ఖాళీల వరకు వచ్చే సరికి లెక్కలు కుదరక వాయిదా వేసినట్లు తెలిసింది. ఈ ఏడాది మొదట్లో తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డైరక్టర్‌గా సందీప్ శాండిల్యాకు అదనపు డిజి నుంచి డిజి హోదా ఇచ్చారు. ఆ పదవిలో ఆయన రెండు నెలలకుపైగా పనిచేసి పదవీవిరమణ చేశారు.



# ఆగస్టు 3న శిల్పకళా వేదికలో ‘సాయి సేవా సంఘ్ ఆర్గనైజేషన్’ 35వ వార్షికోత్సవం’

‘హైదరాబాద్’ నిరుపేద పిల్లలు, మహిళల సాధికారిత చదువుకోసం సాయి సేవాసంఘ్ సామాజిక సేవా సంస్థ 35వ వార్షిక వేడుకలను ఆగస్టు 3న మాదాపూర్ లోని శిల్పకాళావేదికలో సాయంత్రం 6గం.లకు టచింగ్ హార్ట్స్ పేరుతో నిర్వహించుచున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నేపథ్యం గాయిని మంగ్లీచే ప్రత్యక్ష సంగీత కార్యక్రమం, సాయి సేవా సంఘ్‌లోని అనాథ విద్యార్థులచే అబ్బురపరిచే నవ దుర్గా నృత్య వేడుకను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క ముఖ్య అతిథిగా విచ్చేయడంతో పాటు అతిధులుగా జబర్దస్త్ ఫేం ఆటో రామ్‌ప్రసాద్, బుల్లెట్ భాస్కర్, నాటి నరేష్ విచ్చేయనున్నారు. టిక్కెట్స్ బుక్‌మై షోలో ఉన్నాయి. టెక్కెట్ల ద్వారా వచ్చే నిధులను ఆడపిల్లల చదువుకు ఉపయోగపడతాయని తెలిపారు.

ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని రామానాయుడు స్టూడియోలో సాయి సంఘ్ ఆర్గనైజేషన్, సింగర్ మంగ్లీ ప్రత్యేక్ష సంగీత వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను సింగర్ మంగ్లీ, బుల్లెట్ భాస్కర్, సాయి సేవాసంఘ్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు విజయ లక్ష్మి వైస్ ప్రెసిడెంట్ సాయి సేవా సంఘం, అరుణ ప్రదీప్ సెక్రటరీ, సాయి గౌరీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, శ్రీవల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయి సేవాసంఘ్ నిర్వాహకులు అవకాశాలను అందించడం, వారి అభిరుచులను గుర్తించి అందుకు అనుగుణంగా వారిని ముందుకు కొనసాగించడం మా లక్ష్యం అని అన్నారు. భవిష్యత్తు భారత్ రూపకల్పనలో ప్రతి ఒక్కరూ తమతో కలిసి ముందుకు రావాలి కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ఆడపిల్లల విజయగాథలను వివరించే - విజువల్ ప్రెజెంటేషన్‌లను ప్రదర్శించడం ద్వారా రాబోయే సంవత్సరాల్లో మా విజన్‌ను పంచుకోవడం ద్వారా జంట నగరాల్లో మా సంస్థ గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

సాయి సేవా సంఘ్ అనేది గత 35 సంవత్సరాలుగా నిరుపేద మహిళల అభ్యున్నతికి, గ్రామీణ ప్రాంతాలలో అల్పాదాయ వర్గాలకు చెందిన అనాథలు, నిరుపేదబాలికలకు నివాస సౌకర్యంతో పాటు ఉచిత విద్యను అందిస్తున్న సామాజిక సేవా సంస్థ. మహిళలు, బాలికలకు సాధికారత కల్పించడం, ఎంతో నిబద్ధతతో సమాజానికి సేవ చేసేందుకు ఉద్దేశించిన సంస్థ.



జాన్వీ కపూర్



# ‘ది రాయల్ చిల్డ్రన్స్ హాస్పిటల్ మెల్బోర్న్’ చారిటీ కోసం సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్ సీజన్ 2 పోస్టర్ లాంచ్

టిసిఎ నిర్వహిస్తున్న సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్ సీజన్ 1 ఫిబ్రవరిలో నిర్వహించారు. అతి పెద్ద సక్సెస్ అవడంతో ఇప్పుడు సీజన్2ని నవంబర్‌లో నిర్వహిస్తున్నారు. ‘ద రాయల్ చిల్డ్రన్ హాస్పిటల్ ’ మెల్బోర్న్‌కి చారిటీ కోసం తెలుగు సినీ సెలబ్రిటీస్ ఈ క్రెట్ మ్యాచ్ ఆడుతున్నారు. ఈ సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్ సీజన్2కి సంబంధించిన సాఫ్ట్ పోస్టల్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పోస్టర్ లాంచ్ కార్యక్రమంలో పౌండర్ సాయికృష్ణ, తెలుగు సినీ హీరోలు శ్రీకాంత్, తరుణ్, అశ్విన్‌బాబు, సుశాంత్, ఆది సాయికుమార్, సామ్రాట్, మ్యూజిక్ డైరెక్టర్ తమన్, ఆర్టిస్ట్ భూపాల్, ఓంకార్‌లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, టిసి ఏ 2006లో స్థాపించారు. ఇలా సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్ ద్వారా క్రికెట్ మ్యాచ్ ఆర్గనైజ్ చేసి చారిటీ ద్వారా సహాయం అందిస్తున్న సాయికృష్ణకి మా అందరి తరపున అభినందనలు. ఇంతమంది సెలబ్రిటీస్‌ని తీసుకెళ్లి ఆస్ట్రేలియాలో క్రికెట్ మ్యాచ్ ఆడించడం అంత ఈజీ కాదు. అలాంటిది సీజన్ 2 నిర్వహిస్తున్నారు. ఈ నవంబర్ 15, 16న జరిగే ఈ ఈవెంట్ సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు.

హీరోతరుణ్ మాట్లాడుతూ, సాయికృష్ణ ఈ సెలబ్రెటీ క్రికెట్ కార్నివాల్ చారిటీ కోసం ఆర్గనైజ్ చేయడం చాలా మంచి విషయం. ఇప్పటి వరకు ఏ చారిటీ మ్యాచ్ మనం ఓడిపోలేదు. ఈ సీజన్ 2 గెలిచి ట్రోఫీ లిఫ్ట్ చేస్తాం అని కచ్చితంగా చెప్తున్నాను అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ, మాకు ఉన్న స్ట్రెస్‌కి ఒక రిలీఫ్‌గా ఫీల్ అయ్యేది క్రికెట్ మ్యాచ్ ఈవింగ్ వర్క్ అయిపోయాక మేము అందరం కలుసుకునేది క్రికెట్ గ్రౌండ్‌లోనే . సీజన్ 1 లానే సీజన్ 2 కూడా అంతే సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను.

హీరోసుశాంత్ మాట్లాడుతూ, శ్రీకాంత్, తరున్ చారిటీకోసం టిసిఏ తరఫున ఎప్పుడినుంచో క్రికెట్ ఆడుతున్నారు. సీజన్ 2కోసం వెయిట్ చేస్తున్నాను. సీజన్ 1లాగే సీజన్ 2 మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను.

హీరో ఆదిసాయి మాట్లాడుతూ, ఫిబ్రవరిలో సీజన్ 1 ఆడాము. ఇప్పుడు సీజన్2కోసం వెయిట్ చేస్తున్నాం. నన్ను ఈ చారిటీ క్రికెట్ మ్యాచ్‌లో భాగం చేసినందుకు తరుణ్‌అన్నకు , శ్రీకాంత్ అన్నకు కృతజ్ఞతలన్నారు.

# ‘పేక మేడలు’కు రిపీట్ ఆడియన్స్ వస్తున్నారు సక్సెస్‌మీట్‌లో నిర్మాత రాకేష్ వర్రే



క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థ నుంచి రాకేష్ వర్రే నిర్మాతగా వినోద్ కిషన్ హీరోగా అనూష కృష్ణ హీరోయిన్‌గా నీలగిరి మామిళ్ల దర్శకత్వంలో వచ్చిన సినిమా పేకమేడలు. ఉమెన్ ఎంపవర్మెంట్‌ని బేస్ చేసుకున్న సినిమా ఇది. చూసిన ప్రతి ఒక్కరు సినిమా చాలా బాగుందని ప్రశంసిస్తున్నారు. ప్రతి ఒక్కరూ సినిమా చూసే విధంగా రూ.100కే టికెట్లు రేట్లు ఉండడం సినిమాకి ప్లస్. ఈ సినిమాని తెలుగులో నిర్మాత, డిస్ట్రిబ్యూట్ ధీరజ్ మొగిలినేని రిలీజ్ చేశారు. ఈ సినిమా సక్సెస్ అయిన సంద్భంగా గ్రాండ్ సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు నీలగిరి మామిళ్ల మాట్లాడుతూ, స్టార్టింగ్ నుంచి మీడియా ఇస్తున్న సపోర్ట్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు. సినిమా రిలీజ్ అయిన దగ్గరనుంచి 50 కాల్స్‌పైన వచ్చాయి. చూసిన ప్రతి ఒక్కరు చాలా బాగుంది. మంచి ఎమోనల్ సినిమా తీశారు అని ప్రశంసించారు. ముఖ్యంగా ఆడవాళ్ళ నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా మొదలు పెట్టినప్పటి నుంచి ఎంతో సపోర్ట్ చేసిన మా నిర్మాత రాకేష్‌కి మాటీంకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటు న్నాము. సినిమాని ఇంత సక్సెస్ చేసిన ప్రేక్షకులకు పాదాభివందనాలు అన్నారు. నిర్మాత రాకేష్ వర్రే మాట్లాడుతూ, దాదాపు రెండేళ్లు ఈ సినిమా పైన కష్టపడ్డాం. ఈ రోజు ఈ సక్సెస్ చూస్తుంటే ఎమోషనల్‌గా ఉంది. మంచి సినిమా కంటెంట్ ఉన్న సినిమా తీస్తే కచ్చితంగా ప్రజలు థియేటర్‌కు వస్తారు. నాకు ఎంతో సపోర్టుగా నిలిచిన అనూష, కేతన్ మార్కెటింగ్ టీం అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. తెలుగు ప్రేక్షకులు మంచి సినిమా వస్తే మరోసారి నిరూపించారు. ఇలాంటి సక్సెస్ ఇచ్చిన ప్రేక్షకులకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అన్నారు.

# ‘కంచర్ల షూటింగ్ పూర్తి



ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు ఎస్‌ఎస్‌ఎల్‌వి క్రియేషన్స్ పతాకంపై ఒకేసారి ఎనిమిది సినిమాల నిర్మాణం చేపట్టడం తెలిసిందే. ఆయన కుమారుడు ఉపేంద్ర బాబు హీరోగా నటించిన తొలిచిత్రం ఉపేంద్రగాడి అడ్డా చక్కటి విజయాన్ని సాధించింది. కంచర్ల ఉపేంద్ర బాబు, హీరోగా నటిస్తున్న కంచర్ల సినిమా అఖరి సాంగ్ విశాఖ తోట్ల కొండ బీచ్‌లో షూటింగ్ జరుపుకోవడం తెలిసిందే. ఈ సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రొడ్యూసర్ కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ, తమ కుటుంబ ఇంటిపేరు కంచర్ల టైటిల్‌తో ఈ సినిమా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాం అన్నారు. ఈ షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పూర్తి అయ్యిందని తెలిపారు. వచ్చేనెలలో విడుదల చేస్తామని తెలిపారు. సినిమా ద్వారా వచ్చే లాభాలలో తమ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. కంచర్ల తమ బ్యానర్‌లో మొదటి సినిమా అని గుర్తుచేశారు. కానీ, బడ్జెట్ పెంచి పెద్ద సినిమాగా మారడం వల్ల విడుదల ఆలస్యం అయ్యింది అన్నారు. హీరో ఉపేంద్ర, హీరోయిన్ మీనాక్షి, ప్రణతి అద్భుతంగా నటించారు. ఆగస్టు 15తరువాత సినిమా విడుదల చేస్తాం. పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఆర్ఆర్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగా నచ్చాయి అన్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు మంచి కంటెంట్‌తో సినమా నిర్మించాం. డైరెక్టర్ యాదవ్ కుమార్ ఈ సినిమా విమర్శకులకు గట్టిగా సమాధానం చెబుతారు అని స్పష్టం చేశారు. ఉపేంద్ర వైవిధ్యభరితంగా సినిమాలు చేస్తున్నారుఅన్నారు. ఉపేంద్ర బీ ఫార్మసీ, ఐపిసి 396, అనగనగా కథలో, వధ విక్రమ్ కేదాస్, సినిమాలు నిర్మాణంలో వున్నాయి. గుణశేఖర్ ఫొటోగ్రఫీ ఈ సినిమాకు మంచి ఎసెట్ అని కొనియాడారు. సాంకేతిక నిపుణులు అందరూ బాగా పనిచేశారు అన్నారు. ఈ సినిమా తప్పకుండా విజయవంతం అవుతుంది అన్నారు. త్వరలో ప్రి రిలీజ్ ఈవెంట్ మధురవాడలో నిర్వహిస్తాం.

హీరో ఉపేంద్రమాట్లాడుతూ, ఎస్‌ఎస్‌ఎల్‌సి క్రియేషన్స్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెంబర్-2గా కంచర్ల సినిమా చేస్తున్నామన్నారు. ఆఖరి షెడ్యూల్ సాంగ్స్‌తో 18 రోజుల్లో షూటింగ్ పూర్తిచేసుకున్నాం అని పేర్కొన్నారు. ఆగస్టులో చిత్ర ప్రధాన హీరోయిన్ మాట్లాడుతూ, ఈ చిత్రం అద్భుతంగా వచ్చింది అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకుంటుంది అన్నారు.

డైరెక్టర్ యాదవ్‌కుమార్ మాట్లాడుతూ, తన చిత్రాల మాదిరిగానే కంచర్ల సినిమా కూడా మంచి సందేశం వుంటుందని అన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుందని అన్నారు. నిర్మాత అచ్యుతరావు కుటుంబం భూమల దానం నేపథ్యంలో రాసుకున్న కథతో సినిమా తెరకెక్కించాం అన్నారు. నటుడు సుమన్ ఇందులో హీరో ముత్తాత పాత్రలో చేశారు అన్నారు. జాయ్ ఘోష్ పాత్ర కూడా బాగా వచ్చిందని అన్నారు. సినిమాలో కంటెంట్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుంది అని పేర్కొన్నారు.

# కేన్సర్‌తో పోరాడుతున్న చిన్నారికి సర్‌ప్రైజ్ ఇచ్చిన అడవి శేష్



హీరో అడవి శేష్ మరోసారి తన గొప్ప మనసును చాటారు. మంచి మనసుతో స్పందించడంతో ఎప్పుడూ ముందుండే శేష్ ఇటీవల క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్న పాపతో రోజంతా సమయాన్ని గడిపారు.

ఇండస్ట్రీకి చెందిన ఒక సన్నిహిత వ్యక్తి ద్వారా ఈ చిన్ని అభిమాని గురించి తెలుసుకున్న శేష్, త్వరగా ఆమె కుటుంబ సభ్యులను సంప్రదించారు. వీడియో కాల్ స ద్వారా కనెక్ట్ అయ్యారు. చిన్నారి మెసేజ్‌లకు రిప్లైయ్ ఇచ్చారు. చిన్నారికోసం ఒక క్యూట్ సర్‌ప్రైజ్ ప్లాన్ చేశారు. ఒక హోటల్‌లో ఫ్యామిలీకోసం డే అవుట్‌ని ప్లాన్‌చేసి, అక్కడ చిన్నారిని కలిసి సర్ప్రైజ్ చేశారు. పాపతో రోజంతా సరదాగా ఆడుతూ గడిపారు. చిన్నిపాప, ఆమె కుటుంబ సభ్యులతో ఎప్పుడూ సన్నిహితంగా ఉంటున్న శేష్, అవసరమైనప్పుడు తన సపోర్ట్ ఉంటుందని చెప్పారు. కన్సల్టేషన్ కోసం హైదరా బాద్‌కు వచ్చినప్పుడు వారిని మళ్లీ కలుసుకున్నారు. శేష్‌కి డై- హార్డ్ ఫ్యాన్ అయిన ఆ చిన్నారి తన అభిమాన హీరోని కలవాలని చాలా కాలంగా కలలు కంది. ఆమె పరిస్థితి తెలుసుకున్న శేష్, ఆమె కలను నిజం చేయాలని నిర్ణయించుకున్నారు. స్క్రీన్‌మీదే కాదు, ఆఫ్‌స్క్రీన్‌లోనూ లార్జర్ దెన్ లైఫ్ హీరోగా తన గొప్ప మనసుని చాటారు శేష్.

# ‘35 - చిన్న కథ కాదు’ స్పెషల్ గ్లింప్స్ రిలీజ్

ని వే ద ం లో జు

థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్. ‘35 - చిన్న కథకాదు’ సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ఒరిజినల్ స, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషన్ కంటెంట్ చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ మేకర్స్ విశ్వదేవ్‌ను ప్రసాద్‌గా పరి చయం చేస్తూ ఒక స్పెషల్ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. విశ్వదేవ్‌ను కెరింగ్ అండ్ రెస్పాన్స్‌బుల్ మిడిల్‌క్లాస్ ఫాదర్‌గా ప్రజెంట్ చేసిన ఈ గ్లింప్స్ చాలా ఇంట్రెస్టింగా వుంది. విశ్వదేవ్ రియలిస్టిక్ ఫెర్ఫార్మెన్స్ ఆకట్టుకుంది. క్యారెక్టర్ ఎసెన్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేసిన గ్లింప్స్ చాలా క్యూరియాసిటీని పెంచింది. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్ క్లీన్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిం చేందుకు



ఈ సినిమా సిద్ధమైంది.

పెళ్లి చూపులు, సమ్మోహనం, అంటే సుందరానికి తదితర చిత్రాలకు అద్భుతమైన సంగీతం అందించిన వివేక్‌సాగర్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. ఆకాశం అంటే సుంద రానికి, సర్ఫిరా, కుబేరా తదితర చిత్రాలకు గ్రేట్ విజువల్స్‌తో మంచి పేరు తెచ్చుకున్న నికేత్ బొమ్మి ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు.

విజు వల్స్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌లను లతా నాయుడు నిర్వ హిస్తున్నారు. టి.సి ప్రసన్న ఎడిటర్.

‘35 - చిన్న కథ కాదు” ఆగస్టు 15 న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో ఒకేసారి విడు దల కానుంది. నటీనటులు : నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్.

# ‘ది బర్త్‌డే బాయ్’ గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు: నిర్మాత భరత్



రవికృష్ణ, సమీర్ మల్లా, రాజీవ్‌కనకాల, ప్రమోదిని, వాకామని, రాజా అశోక్, వెంకటేష్, సాయి అరుణ్, రాహుల్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం ‘ది బర్తడే బాయ్’ ఈ చిత్రాన్ని బొమ్మ బొరుసా పతాకంపై ఐ.భరత్ నిర్మించారు. దర్శకుడి జీవితంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. మంచి మౌత్ టాక్‌తో, క్రిటిక్స్ అభినందనలతో సాగుతున్న ఈ చిత్రం థ్యాంక్స్ జరిగిన సందర్భంగా .. నిర్మాత భరత్ మాట్లాడుతూ, ఈ సందర్భంగా నాకు సపోర్ట్ చేసిన నా స్నేహితులకు, నా ఫ్యామిలీకి థ్యాంక్స్. రాహుల్ మాచినేని అనే సూపర్ కెమెరామెన్ ఈ సినిమాకు దొరికారు. సంగీత దర్శకుడు ప్రశాంత్‌కు కూడా ఈ సినిమాతో మంచి పేరు వచ్చింది. కామన్ ఆడియన్స్ నుంచి చాలా మంచి స్పందన వస్తోంది. సింక్ సౌండ్ అనేది సినిమా విజయంలో ఎంతోకీలకంగా అనిపించింది. ఈ సినిమాలో నటించిన నటీనటులు కొత్తవారైన బాగానటించారు. రవికృష్ణ, రాజీవ్ కనకాల నటన గురించి మాట్లాడుకుంటున్నారు. అందరూ ఈ సినిమా థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేయండి.

దర్శకుడు విస్కి మాట్లాడుతూ, ఈ సినిమా సక్సెస్ క్రెడిట్ నటీనటులదే. చిన్న సినిమా గురించి ఎవరూ మాట్లాడుకోరు. కానీ మా సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. మీరు మౌత్‌టాక్ తెలుసుకుని సినిమాకు వెళ్లండి. సినిమా థియేటర్స్ తిరిగి స్పందన తెలుసుకుంటున్నాం. అందరూ చాలా బాగా తీశారు. అని మెచ్చుకున్నారు. నేను నావాస్తవ జీవిత్రంలో జరిగిన ఈ సంఘటనను థియేటర్‌లో ఆడియన్స్ కూడా ఫీల్ అవడంవల్లనే ఉద్దేశంతో సినిమాను చాలా సహజంగా ఇదొక కాన్సెప్ట్ ఫిలిం. ఇది అందరికీ రీచ్ అయ్యేలా చేయడానికి ప్రయత్నిస్తున్నాం. నిజాయితీగా ఈ సినిమా తీశాను. సోంతంగా విడుదల చేశాం. మీరు సినమా చూసి నలుగురికి చెప్పండి. ఎటువంటి నేపథ్యం లేకుండా అందరం కొత్తవాళ్లం కలిసి ప్రయత్నించాం. ఆడియన్స్ ఆదరిస్తున్నారు. తప్పకుండా చూడాలి చూసి మమ్మలను ఎంకరేజ్ చేయండి అని చిత్ర నటీనటులు తెలిపారు.

# సాగు పరికరాలు బతుకునిచ్చాయి !



**చదువుకుందామంటే కుదర్లేదు. తోడుంటాడనుకున్న భర్త తాగుబోతయ్యాడు. ఎలాగోలా ఇంటిని నెట్టుకొస్తుంటే ఆయన కాస్తా దూరమయ్యాడు. అలాంటప్పుడు ఇంకెవరైనా అయితే కుంగిపోతారు. కానీ రమ్య.. వ్యాపారవేత్తగా మారి, ఎందరికో స్ఫూర్తిగా మారింది.**

కేరళలోని పన్నియూర్ అనే గ్రామం రమ్యది. సంప్రదాయాలకు విలువిచ్చే కుటుంబం. పైగా ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం. అయినా ఎలాగోలా ఇంటర్ దాకా నెట్టుకొచ్చింది రమ్య. డిగ్రీలోనూ చేరింది. కానీ ఇంట్లోవాళ్లు చదువు చాలని చెప్పి, పెళ్లి చేశారు. భర్త తాగుబోతని కొద్దిరోజుల్లోనే తెలిసింది. అయినా తట్టుకుంది. ఇద్దరు పిల్లలు, ఖర్చులకూ భర్త డబ్బులు ఇవ్వడం మానేశాడు. కడుపున పుట్టినవాళ్లు ఆకలి అని ఏడుస్తోంటే చూడలేక స్థానికంగా ప్లాస్టిక్‌ను వేరు చేసే సంస్థలో చేరింది. కడుపు నిండుతోంది అనుకుంటే భర్తకి క్యాన్సర్ అని తేలింది. చికిత్సకు వచ్చే రాబడి సరిపోకపోగా కొత్తగా అప్పులయ్యాయి. అంత చేసినా భర్త దక్కలేదు. కూలీ పనితో ఇల్లే గడపాలా.. అప్పులే తీర్చాలా అని అర్థం కాలేదామెకు. కానీ పిల్లల కోసం ధైర్యం కూడగట్టుకుంది. అప్పుడే 'కుటుంబశ్రీ' తరఫున ఊళ్లో బిజినెస్ కన్సల్టెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. అది ఆమెలోచనను మార్చింది. పని కోసం వెతకడం కాదు, తనే సొంతంగా ఏదైనా చేయాలన్న ఆలోచన కల్పించింది. స్వయం సహాయక సంఘం నుంచి రుణం తీసుకుని 'ఫార్మర్స్ ఎట్ లాగిన్' ప్రారంభించింది రమ్య. ఇదో వ్యవసాయ పనిముట్లను తయారు చేసే సంస్థ. ఈ ఊళ్లో కమ్మరి వృత్తి చేపట్టిన తొలి అమ్మాయి తను. అందుకే తొలిరోజుల్లో ఊళ్లో వాళ్ల నుంచి చాలా వ్యతిరేకత మొదలైంది. ఇది అమ్మాయిలు చేసే పని కాదన్నారు. అన్నీ తట్టుకొని నిలబడిందామె. నాన్న, తాతలు కమ్మరి వృత్తి చేసేవారు. సొంతంగా ఏం చేయాలన్నప్పుడు నాకు తట్టిన పని అదే. అందుకే దాన్ని ఎంచుకున్నా, సంప్రదాయ పరికరాలే! రైతుల ఇబ్బందులు తెలుసు కాబట్టి, వారికి అనుగుణంగా వాటిని తీర్చిదిద్దా. నాగళ్లు, సాగు పరికరాలు, కలుపు తీసేవి, విత్తన పరికరాలు వంటివెన్నో తయారు చేసి పక్క ఊళ్లకు అమ్మా. అందరికీ నచ్చడంతో ఊళ్లోని వాళ్లూ తీసుకోవడం మొదలు పెట్టారు. పిల్లలకు పెట్టడానికి రూ.10 లేని స్థితి నుంచి చిన్నదైనా సొంతంగా వ్యాపారం చేసుకునే స్థాయికి వచ్చా. ఇప్పుడు పిల్లల భవిష్యత్తుపై బెంగలేదు. తక్కువ ఖర్చులో ఆధునిక వ్యవసాయ పనిముట్లు చేయాలనే ఆలోచనలో ఉన్నా' అంటోన్న 27 ఏళ్ల రమ్యా ఎంతోమందికి స్ఫూర్తిదాయకమే కదూ!



# పేదలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తూ..

**పుట్టిపెరిగిన ఊరికి ఏదైనా చేయాలన్నది భర్త కల. దానికి శ్రీకారం చుట్టేలోపే ఈ ప్రపంచాన్ని వీడారాయన. అప్పటిదాకా తనకు తోడూనీడగా ఉన్న భర్త అకాల మరణాన్ని తట్టుకోలేకపోయారామె. కానీ బాధపడుతూ కూర్చోవడం కంటే ఆయన సంకల్పానికి జీవం పోయడమే ముఖ్యమనుకున్నారు.** సేవాకార్యక్రమాలు చేపట్టడమే కాదు.. రూ.4.50 కోట్ల విరాళంతో పేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. వెలగపూడి విజయలక్ష్మి. విజయలక్ష్మి స్వస్థలం యనమలకుదురు. ఏళ్ల క్రితమే విజయవాడలో స్థిరపడ్డారు. భర్త ఉమామహేశ్వరరావు చేయి తిరిగిన ఎలక్ట్రీషియన్. విజయవాడతోపాటు చుట్టుపక్కల 100 గ్రామాల్లో ఆయనకు మంచి పేరుంది. వ్యవసాయ బోర్ల మోటార్ల మరమ్మతులకు ఆయన్నే పిలిపించుకునేవారు. సొంత గ్రామానికి సరిగా వైద్య సేవలు అందట్లేదు. ఆసుపత్రి కట్టించి అక్కడి ప్రజలకు సాయపడాలి అనుకునే వారు ఉమామహేశ్వరరావు. ఇద్దరు పిల్లలూ అమెరికాలో స్థిరపడ్డారు. ఆయన పని నుంచి విరామం తీసుకున్నాక. ఆలోచనని ఆచరణలో పెట్టడానికి ఇదే మంచి సమయం అనుకున్నారాయన. తీరా ప్రయత్నం మొదలు పెడదాం అనుకుంటుండగా గుండెపోటుతో చనిపోయారు. ఆయన మరణాన్ని భార్య విజయలక్ష్మి తట్టుకోలేకపోయారు. భర్త ఆలోచనల్లోనే రోజంతా గడిపేవారు. మానసికంగా కుంగిపోయారు కూడా. భౌతికంగా ఎలాగూ దూరమయ్యారు. ఆయన ఆశయాన్నైనా బతికించాలి అనుకున్నారామె. ఇదే విషయాన్ని కొడుకులతో పంచుకున్నారు విజయలక్ష్మి. వాళ్లూ తమ మద్దతు తెలపడంతో సమాజసేవ చేయాలన్న నిర్ణయానికి వచ్చారామె. భర్త చనిపోయిన రెండు నెలలో వెలగపూడి ట్రస్టును ప్రారంభించారు. ఆపై యనమలకుదురులో ఆసుపత్రి నిర్మాణానికి ఏమేం కావాలో, ఎవరిని సంప్రదించాలో తెలుసుకుంటూ వచ్చారు. తొలి అడుగు స్థలం దగ్గరే సమస్య ఎదురైంది. సెంటు భూమి కనీసం రూ.20 లక్షలు పలికింది. ఎంత ప్రయత్నించినా అదీ ఊరికి దగ్గరగా దొరకలేదు. దీంతో ఊళ్లో ఉండే భర్త స్నేహితుడు సంగ నరసింహారావును సంప్రదించారు. ఆయన విషయాన్ని అప్పటి ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన గ్రామ సచివాలయం ఆవరణలోని ఖాళీ స్థలంలో 36 సెంట్ల భూమిని కేటాయించడంతోపాటు కట్టబోయే ఆసుపత్రిని వైద్య, ఆరోగ్య శాఖ నుంచి పట్టణ ఆరోగ్య కేంద్రంగానూ మంజూరు చేయించారు. అలా ఏడాది క్రితం ఆసుపత్రికి శంకుస్థాపన జరిగింది. ఇటీవలే నిర్మాణమూ పూర్తయ్యింది. తాజాగా వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. దీని నిర్మాణానికి విజయలక్ష్మి రూ.4.50 కోట్లు విరాళంగా ఇచ్చారు. విజయలక్ష్మి ప్రయత్నంతో పది పడకల ఆసుపత్రి వైద్యాధికారి, స్టాఫ్‌నర్సులు, అయిదుగురు ఏఎన్ఎమ్‌లు, 28 మంది ఆశావర్కర్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వైద్యపరికరాలను ఆసుపత్రి కోసం తెప్పించారు. ఆవరణ చుట్టూ పచ్చదనానికీ ప్రాధాన్యమిచ్చారు. యనమలకుదురులో దాదాపు 50 వేల మంది జనాభా ఉంటే వీరిలో 80 శాతం పేదలే. గతంలో వీరంతా వైద్యసేవలకోసం పది కి.మీ. దూరంలోని పెనమలూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఆసుపత్రి రాకతో ఊరికి ఆ బాధలు తప్పాయి. మాదీ మధ్య తరగతి కుటుంబమే. మావారు కష్టజీవి. స్వగ్రామానికి ఏదైనా చేయాలన్న ఆయన తపనని మా పెళ్లైన తొలినాళ్లలోనే గమనించా. మా పిల్లలిద్దరూ మెరిట్‌పైనే చదువుకొని స్థిరపడ్డారు. వారి అండతో మావారి ఆశయం పూర్తిచేయడం ఆనందంగా ఉంది అంటున్నారు విజయలక్ష్మి. అంతేకాదు, భర్తపోయిన రెండేళ్లలో ఊళ్లోని దేవాలయానికీ రూ.1.70కోట్లు విరాళమిచ్చారు. హైదరాబాద్‌లోని ఓ అనాథాశ్రమంలోని పదిమంది ఇంటర్ విద్యార్థులను దత్తత తీసుకున్నారు. ఇప్పుడు వాళ్లు ఇంజినీరింగ్‌లో చేరారు. చదువే మనిషి స్థితిగతులను మారుస్తుందని నమ్ముతారామె అందుకే ప్రతిభగల పేద విద్యార్థులను మరింత మందిని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్నీ పెట్టుకున్నారు విజయలక్ష్మి.

# సువాసన రోజ్‌మేరీ !



సన్నటి ఈనెల్లాంటి ఆకులతో ..

**గాఢమైన పరిమళాన్ని పంచే మొక్క రోజ్‌మేరీ. మధ్యధరా వంటకాల్లో ఎక్కువగా వాడే ఈ ఆకులకు, కొమ్మలకు ఆరోగ్య ప్రయోజనాలెక్కువట. అందుకే వీటితో చేసే హెర్బల్‌టీ తాగమంటున్నారు పోషకాహార నిపుణులు.**

★ తాజా రోజనమేరీ ఆకులతోపాటు ఎండిన వాటతో టీ తయారు చేసుకుని తాగొచ్చు. ఇందులోని యంటీ ఆక్సిడెంట్లు, ఫాలీఫెనాల్స్.. జీర్ణశక్తికి తోడ్పడి ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. అజీర్తి, ఉబ్బరం, గ్యాస్ వంటివి అదుపు చేస్తాయి. జీవక్రియల్ని వేగాన్ని పెంచుతాయి. అంతేకాదు, అతిగా తినే అలవాటుతో పాటు బరువుని తగ్గించే గుణాలూ దీనికి ఉన్నాయి. ★ రోజ్‌మేరీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లోని రోస్మరినిక్ యాసిడ్, కార్నోసిక్ యాసిడ్ చాలా శోక్తిమంతమైనవి. ఇవి శరీరానికి హానికలిగించే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. దాంతో వ్యాధుల ముప్పు తగ్గుతుంది. ఈ మూలికా మొక్కలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికం. ఒంట్లోనివాపుల్నీ, కీళ్లూ, కండరాల నొప్పుల్ని తగ్గించే సుగుణాలు ఇందులో ఉన్నాయి. నొప్పుల్నీ నియంత్రిస్తాయి. ★. మనసు అలజడిగా ఉన్నప్పుడో, పని ఒత్తిడితో అలసటగా అనిపించినప్పుడో ఓ కప్పు రోజ్‌మేరీ చాయ్ తాగి చూడండి. ఎంత హాయిగా ఉంటుందో! ఇందులో పుష్కలంగా ఉండే థయామిన్ నరాల పనితీరుని మెరుగుపరు స్తుంది. హాయిగా నిద్రా పడుతుంది.

# ఆ అమ్మలకు వరం

అద్దెగర్భం ద్వారా బిడ్డను పొందినా..తమ బిడ్డ ఆలనాపాలనా చూసుకోవాలని కలలుకంటారు తల్లిదండ్రులు. వీరు ప్రభుత్వోద్యోగులైతే, వారికి ప్రసూతి సెలవులు మంజూరు చేసే నియమం గత 50 ఏళ్లుగా లేదు. తాజాగా చేసిన ఓ సవరణ ఇప్పుడు వాళ్ల పాలిట వరమైంది. సరోగసీ ద్వారా పిల్లలను కోరుకునే తల్లిదండ్రులను కమిషన్ పేరెంట్స్ అని పిలుస్తారు. అలా ఈ తల్లిదండ్రులకు కూడా ఇకపై ప్రసూతి సెలవులున్నాయి. ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటీసు ప్రకారం చైల్డ్ కేర్ లీవ్‌తో కూడిన కమిషన్ మదర్‌కు 180 రోజులు ప్రసూతి సెలవులు, ఆ కమిషన్ తండ్రికి 15 రోజుల పితృత్వ సెలవు మంజూరైంది. అయితే ఈ సవరణకు ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే అర్హులు అవుతారు. ఇప్పటి వరకు అద్దె గర్భంద్వారా బిడ్డను కన్న ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేసే నిబంధన లేదు. తాజాగా చేసిన ఈ సవరణతో కమిషన్ కపుల్‌కు ఉపశమనం అందింది. అలాగే సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డకు కమిషన్ తండ్రి తన పితృత్వ సెలవును ప్రసవించిన ఆరునెలల వ్యవధిలో వినియోగించుకోవాల్సి ఉంటుంది. సరోగసీని ఎందుచుకునే మహిళలు సహజంగా ప్రసవించే వారితో సానమైన ప్రసూతి ప్రయోజనాలను పొందే అవకాశాన్ని ఈ సవరణ అందించింది. అలాగే ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం-మహిళ, ఒంటరి ప్రభుత్వోద్యోగులైన మగవారు తమ మొత్తం పదవీ కాలంలో 730 రోజుల వరకు పిల్లల సంరక్షణ సెలవు తీసుకోవచ్చు. తమ ఇద్దరి పిల్లల విద్య, అనారోగ్యం వంటి వివిధ అవసరాల కోసం ఈ సెలవులను వినియోగించుకోవచ్చు.



# మసాజ్ మంచిదే !

ముఖం మీద స్క్రబ్ రాసుకోవటం మంచిదే. దీనివల్ల మృత కణాలు తొలగి పోతాయి. ముఖ్యంగా దుమ్ము, ధూళి కారణంగా ముఖం మీద అట్టకట్టిన ట్లుంది. దీనివల్ల సిబం ఉత్పత్తి అయి చర్మం జిడ్డుగా మారి రకరకాల సమస్యలు వస్తాయి. అందుకే స్క్రబర్స్‌తో ముఖాం రుద్దుకోవాలి. స్క్రబ్ చేసే ముందు కచ్చితంగా ముఖాన్ని గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మెత్తని టవల్‌తో తుడుచుకోవాలి. ఇలా స్మూత్‌గా ఉన్నప్పుడే స్క్రబ్ చేసుకోవాల్సి ఉంటుంది. బొబ్బాయి స్క్రబ్, గ్రీన్ టీ స్క్రబ్, కోకనట్-నిమ్మ స్క్రబ్, కుకుంబర్ మింట్ స్క్రబ్. లాంటి చల్లని స్క్రబ్స్ మాత్రమే ముఖం మీద అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల చర్మం చల్లగా ఉంటుంది. స్క్రబర్స్‌తో మరీ గట్టిగా చర్మాన్ని రుద్దుకూడదు.

# ప్రకృతిలోంచి వచ్చిన ప్రకృతి

కాయలూ, పండ్లూ.. సహజంగానే బోలెడంత అందంగా ఉంటాయి. వాటిని ఇంకాస్త అందంగా పేర్చి, చిన్నచిన్నగా కత్తిరించి.. చెట్టుచేమలుగా, బుజ్జి జీవాలుగా తీర్చిదిద్దితే.. వారెవా.. ఎంత సొగసు, సోయగం! ప్రకృతిలోంచి వచ్చిన ప్రకృతిని చూసి ఆనందించండి.















# ధనార్జన పరమావధిని తెలిపే గీత



భాగవతం ఏకాదశ స్కందంలో ఉంది భిక్షుగీత. శ్రీకృష్ణుడు ఉద్ధవగీత బోధిస్తుండగా మధ్యలో ఉద్ధవుడ డిగిన ప్రశ్నలకు సమాధానంగా భిక్షుగీతను వినిపించాడు. జీవితమంతా ధనార్జనలోనే గడిపి లోభిగా మిగిలిపోయాడు భిక్షుకుడ. తర్వాత ఆత్మావలోకనం ప్రారంభించి ఆత్మ స్వరూపాన్ని గ్రహించి శ్రీకృష్ణ భక్తుడిగా మారిపోయాడు. అప్పుడతనికి అసలైన శత్రువు ధనమేనని జ్ఞానోదయమైంది. తనకోసం తాను ఖర్చు పెట్టనివాడు లోభి అవుతాడు. ఆ విషయంలో తాను పరమలోభినన్న విషయం అర్థమైంది. దానధర్మాలు చెయ్యని కారణంగా మారనానంతరం నరకానికే పోతాననుకు న్నాడు. పీనాసితనం కుష్టురోగం లాంటిది, అది సుగుణాలను హరించి, కీర్తిని నశింపచేస్తుంది. మనిషి శ్రమించి సంపాదిస్తున్నాడు. దాన్ని వృద్ధిచేయడానికి, కాపాడటానికి కష్టపడతునానని. ఖర్చు చేసేందుకు అనుభవించడానికి ఆలోచిస్తున్నాడు. తన సంపదను ఎవరైనా దొంగిలిసానతరేమోనని భయపడుతున్నాడు. అలా నిరంతరం శ్రమ, భయం, చింతలతో పోరాటం చేయాల్సి స్తోందని భిక్షుకుడు ఆత్మవిమర్శ చేసుకున్నాడు. దొంగ తనం, హింస, అసత్యం, కామం, క్రోధం, గర్వం, అహంకారం, వైరం, అవిశ్వాసం, స్పర్థ, అంపటత్వం, జూదం, మద్యపానం-ఇవన్నీ ధనార్జనవల్లేనని భిక్షుకుడు గుర్తించాడు. ధనానికి ఎంత దూరంగా ఉంటే మనిషి అంత సుఖపడగలడని, అది బంధు మిత్రులను దూరం చేయడానికి శత్రువులుగా మారుతూన్నరని అనుకున్నాడు. లోభత్వం చూపడానికి తల్లిదండ్రుల కనికరింపు కరువైంది. భార్యాపుత్రులు మాట్లాడటం మానేశారు. సోదరులు దూరంగా వెళ్లిపోయారు.



# పిల్లలకు పంచుకోవడం నేర్పించాలి

**ఎంతో ఇష్టంగా ఆడుకొనే తన బొమ్మను చింటూ మరెవ్వరికీ ఇవ్వడు. కానీ.. పక్కింటి రాహుల్ కారు కావాలని పేచీ పెడుతుంటాడు. పిల్లలు చిన్నప్పటి నుంచి తమవద్ద ఉన్నదాన్ని తోటివారితో పంచుకోవడానికి ఇష్టపడుతూన్నరా లేదా.. తల్లిదండ్రులు గుర్తిస్తుండాలి.** ఎందుటివారి నుంచి తీసుకోవడమే కాకుండా తనవద్ద ఉన్న దాన్నివ్వడం కూడా నేర్పించాలి. లేదంటే ఇది భవిష్యత్తులో వారి వ్యక్తిత్వ లోపమయ్యే ప్రమాదం ఉంది. పిల్లలు తమ బొమ్మలతో ఇతర పిల్లలనూ ఆడుకోనివ్వాలని చెబితే ఒప్పుకోకపోవచ్చు ఈ అలవాటు రావాలంటే తగిన వాతావరణాన్ని తల్లిదండ్రులు కల్పించాలి. నలుగురైదుగురిని బృందంగా ఒకచోట ఆడుకునేలా ప్రోత్సహించాలి. ఆ సందర్భాన్ని వేదికగా తీసుకున్న ఒకరి బొమ్మలను మరొకరు కలిసి పంచుకోవడమెలాగో నేర్పించాలి. అందరం ఒక్కటే అనే భావన వచ్చేలా చేయాలి. దీంతే తనకెంతో ఇష్టమైన బంతి లేదా కారు బొమ్మను మరొకర పిల్లాడు తీసుకెళ్లి పోతాడేమో అనే భయం నెమ్మదిగా వారిలో దూరమవుతుంది. ఆవతలివాడి వల్ల ఉన్న అందమైన బొమ్మ తన వద్ద లేదనే అసూయా తగ్గుతుంది. ఇతరుల వస్తువులను తీసుకవోడమే కాదు.. తన బొమ్మల్ని వారితో పంచుకునే అలవాటూ ఏర్పడుతుంది.



**సరదా ప్రాజెక్టులు..** ఇంట్లో లేదా మైదానంలో అందరూ కలిసి ఆడుకునేటప్పుడు బాబు చేతిలో అందరికీ సరిపడా బిస్కెట్లో, చాక్లెట్లో ఇచ్చి అందరికీ సమానంగా పంచమన్నాలి. అది వారిలో ఐకమత్య భావనను తెస్తుంది. ఎదుటివారికి ఏదైనాఇచ్చినప్పుడు కలిగే సంతోషం వారికర్థమవుతుంది. పిల్లలందరినీ ఒక చోటచేర్చి క్లే బొమ్మలు వేసిసరంగులేయడం చిత్రలేఖనాలు గీయడం వంటి ఆర్ట్ ప్రాజెక్టులను సరదాగా చేయించాలి. సమష్టిగా చేయించే తోటపని వారి మధ్య స్నేహ బంధానాన్ని పెంచుతుంది. సాయం చేస్తూ .. స్నేహితులతో ఆటవస్తువులు పంచుకోవడమే కాదు తెలియని వారికి సాయం చేయడమెలాగో కూడా బాల్యం నుంచే నేర్పాలి. నెలకోసారైనా అనాథాశ్రమాలకు తీసుకెళ్లి ఆ పిల్లలను పరిచయం చేయాలి. ప్రత్యేక దినాల్లో వారికి కానుకలిచ్చేలా ప్రోత్సహించాలి. ఈ అలవాటు కష్టంలో ఉన్నవారికి సాయం చేయాలనే ఆలోచనలకు చిన్నవయసులోనే బీజం పడేలా చేస్తుంది. ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా దక్కే ఆనందం ఎలా ఉంటుందో కూడా తెలుసుకోగలుగుతారు.

# వీగన్ గుడ్డు !

*ప్రతి ఏడాదీ కొన్ని ఫుడ్ ట్రెండ్స్ మనల్ని పలకరిస్తుంటాయి కదా!* అలా ఈ సంవత్సరం వచ్చిన వాటిల్లో వీగన్ గుడ్డు ఒకటి. వంటకాల్లో గుడ్డుకు ప్రత్యామ్నాయంగా ఈ వీగన్ వాటిని వాడుతున్నారు. పోషకాలు కూడా అదే స్థాయిలో అందుతాయి. సాధారణ గుడ్లు తినడానికి ఇష్టపడని వారికి రెస్టరంట్లలో ఈ వీగన్ గుడ్లని ఇప్పటికే ప్రత్యా మ్నాయంగాం వాడుతున్నారు. కోళ్లతో గుడ్లు పెట్టించేందుకు హార్మోన్లని వాడటం, యాంటీబయాటిక్‌లు ఉపయోగించడం, ఈకొలి బ్యాక్టీరియా విస్తరాంచడం, పర్యావరణానికి చేటు వంటి కారణాలతో చాలామంది సాధారణ గుడ్లకి దూరమవుతున్న వేళ ఈ వీగన్ గుడ్లకి ప్రాధాన్యం పెరుగుతోంది. జస్ట్ ఎగ్, జీరోఎగ్, వీగన్ ఎగ్ వంటి సంస్థలు ఈ ఉత్పత్తులని అందిస్తున్నాయి. టోఫు, అవిసె గింజలు వంటి వాటితో వీటిని చేస్తున్నారు వినియెగించుకోవడమూ తేలిక.





# భారీ ఆధిక్యంలో ఇంగ్లండ్

## టెస్ట్‌లో వెస్టిండీస్‌పై 243 స్కోర్

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 248 పరుగులు చేసింది. హ్యారీ బ్రూక్ 78 బంతుల్లో 71 పరుగులు, 8 ఫోర్లతో నాటౌట్‌గాను, బెక్ డకెట్ 92 బంతుల్లో 76 పరుగులు, 11 ఫోర్లు, ఒలి పోప్ 67 బంతుల్లో 51 పరుగులు, 6 ఫోర్లతో అర్థ సెంచరీలు సాధించగా, జో రూట్ 33 పరుగులతో రాణించాడు. అంతకు ముందు వెస్టిండీస్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 41 పరుగుల ఆధిక్యం లభించింది. ఓవర్ నైట్ స్కోరు 5 వికెట్ల నష్టానికి 351 పరుగులతో ఆట కొనసాగించిన విండీస్ 457 పరుగులకు ఆలౌట్ అయింది. జోషువా డి సిల్వా 122 బంతుల్లో 82 పరుగులు, 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో విధ్వంసం సృష్టిస్తూ నాటౌట్‌గా నిలిచాడు. ఇక షామర్ జోసెఫ్ 27 బంతుల్లో 33 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో దూకుడుగా ఆడాడు. వీరిద్దరూ 10వ వికెట్‌కు 78 బంతుల్లో 71 పరుగులు జోడించడం విశేషం. ప్రస్తుతం ఇంగ్లండ్ 207 పరుగులతో ముందంజలో ఉంది.

## భారత్ ఫుట్‌బాల్ కొత్త కోచ్‌గా మార్వెజ్



ఢిల్లీ: భారత్ ఫుట్‌బాల్ నూతన కోచ్‌గా స్పెయిన్‌కు చెందిన మనాలో మార్వెజ్ ఎంపికయ్యాడు. ఇప్పటి వరకూ కోచ్‌గా ఉన్న ఇగోర్ స్టిమాక్ వివాదాస్పద వ్యవహారంతో ఆ పదవి నుండి ఇటీవల నిష్క్రమణ తర్వాత అతని స్థానాన్ని అఖిల భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) మార్వెజ్‌తో భర్తీ చేసింది. ప్రస్తుతం గోవా ఫుట్‌బాల్ క్లబ్‌కు కోచ్‌గా కొనసాగుతున్న మార్వెజ్‌కు ఫుట్‌బాల్ కోచింగ్‌లో అపార అనుభవం ఉంది. దీంతో ఈ మేరకు అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య సమావేశమై కొత్త కోచ్ నిర్ణయాన్ని తీసుకుంది. ఈ నేపథ్యంలో మార్వెజ్ కొత్త కోచ్‌గా నియమిస్తున్నట్లు ఫుట్‌బాల్ సమాఖ్య ప్రకటించింది.

## అమెరికన్ ఇంటర్నేషనల్స్‌లో సాజిదాకు స్వర్ణం, రజతం



ఢిల్లీ: పాన్ అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ గేమ్స్‌లో తెలంగాణకు చెందిన షేక్ సాజిదా స్వర్ణంతో సమా రజతంతో మెరిసి భారత్‌కే గుర్తింపు తెచ్చింది. క్లీవ్‌ల్యాండ్ యూనివర్సిటీ వేదికగా జరుగుతున్న పాక్ అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ గేమ్స్‌లో సాజిదా తెలంగాణ ప్రతిభను చాటిచెప్పింది. మహిళల 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో బరిలోకి దిగిన సాజిదా 3:31:54 సెకన్ల టైమింగ్‌తో పసిడి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. ఇదే జోరును కొనసాగిస్తూ 100 మీటర్ల ఫ్రీస్టయిల్ రేసులో సైతం సాజిత 01:44:43 సెకన్లతో కాంస్య పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది. పాన్ అమెరికా గేమ్స్‌లో పతకాలు సాధించిన సాజిదా దేశ ఖ్యాతిని, గౌరవాన్ని ఇనుమడింప చేసింది.

# కెప్టెన్సీలు, ప్లేయర్లు ఔట్

## కన్ఫ్యూజన్‌లో టీమిండియా

## లక్నోకు రోహిత్, చెన్నైకి పంత్

## టీమ్‌ల్లో అనూహ్య పరిణామాలు

## మెగా వేలానికి ఫ్రాంచైజీలోనూ భారీ ఛేంజ్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 ప్రపంచ కప్-2024 గెలిచి ఇంకా ఒక నెల కూడా గడవ లేదు. కెప్టెన్సీ, ప్లేయర్ల ఎంపికకు సంబంధించిన సమస్యలు మళ్లీ భారత్ క్రికెట్ జట్టుల్లో తలెత్తుతున్నాయి. ఇదే సమయంలో దాని ప్రభావం ఐపీఎల్-2025కు సంబంధించిన మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీల్లోనూ చోటు చేసుకుంటోంది. టీమిండియాకు కొత్త కోచ్ గౌతం గంభీర్ రాకతో శ్రీలంక టూర్‌కు జట్టు ప్రకటనలో తీసుకున్న నిర్ణయాలతో అనేక ఫ్రాంచైజీల కెప్టెన్సీ లో ఏక కాలంలో భారీ మార్పులు సంభవించనున్నాయి. హార్థిక్ పాండ్యా స్థానంలో సూర్యకుమార్ యాదవ్‌ను టీ 20 జట్టుకు కెప్టెన్‌గా నియమిం చడంతో భారత్ క్రికెట్ రంగంలో అనూహ్య పరిణామాలకు దారితీస్తోంది. అన్నింటికంటే ముఖ్యమైన విషయం దీని ప్రభావం కేవలం టీమిండియాపైనే కాకుండా వచ్చే ఏడాది జరగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజనులో కూడా కెప్టెన్సీలో మార్పులు కనిపించబోతున్నాయి. ఇందులో సూర్యకుమార్ యాదవ్, రోహిత్ శర్మ, రిషబ్ పంత్ గురించి ఎక్కువగా చర్చించు కుంటున్నారు. కెప్టెన్సీకి సంబంధించిన అన్ని రచ్చలకు కారణం గత సీజనులో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్థిక్ పాండ్యా అకస్మాత్తుగా తన పాత జట్టు ముంబై ఇండియన్స్‌కు తిరిగి రావడమే అందరినీ ఆశ్చర్యపరచింది. దీని తర్వాత ఫ్రాంచైజీ యజమానులు జట్టు అంత్యత విజయవంతమైన కెప్టెన్ రోహిత్ శర్మను తొలగించి హార్థిక్‌కు నాయకత్వాన్ని అప్పగించారు. అప్పటి నుండి రోహిత్, హార్థిక్ మధ్య సంబంధాలు క్షీణించాయి. సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ఆటగాడు కూడా కోపంగా ఉన్నాయి. ఇవి కాకుండా లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్ రాహుల్, దాని యజమాని సంజీవ్ గోయంకా వివాదాస్పద మార్పులను ప్రస్తావించడంతో భారత్ క్రికెట్‌లో గందరగోళం నెలకొంది. ఇక టీమిండియా సారథ్యంలో రోహిత్ శర్మ వరల్డ్ కప్‌ను గెలుచుకున్నాడు. అయితే అతనిని పక్కనపెట్టి సూర్యకుమార్‌ను టీమిండియా కొత్త టీ 20 కెప్టెన్‌గా నియమించారు. దీంతో వచ్చే సీజన్‌కు ముందే భారీ మార్పులకు అవకాశం ఏర్పడుతోంది. తాజా పరిణామాల తర్వాత వారి దృష్టి రోహిత్, సూర్యకుమార్‌పైనే ఉంది. ముంబై కెప్టెన్సీ నుండి తొలగించిన తర్వాత రోహిత్ జట్టులో ఉంటాడా లేక టీమిండియా కెప్టెన్సీ వచ్చిన తర్వాత సూర్య ముంబై జట్టులో హార్థిక్ కెప్టెన్సీలో ఆడతాడా లేదా అనేదానిపై సందిగ్ధత నెలకొంది. రోహిత్, సూర్య ముంబైతో విడిపోవాలనుకుంటే లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ వంటి జట్లు వారిని కొనుగోలు చేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అయితే నైట్ రైడర్స్ విన్నింగ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను తొలగించే నిర్ణయం ఎంత వరకూ సరైనది అనేది పెద్ద ప్రశ్న. ఈ రెండు ఫ్రాంచైజీలే కాకుండా, ఢిల్లీ క్యాపిటల్స్ కూడా ఈ రేసులో చేరే ఆలోచన చేస్తోంది. ఫ్రాంచైజీ ప్రస్తుత కెప్టెన్ రిషబ్ పంత్ పట్ల సంతృప్తి లేదని, అతనిని కొనసాగించడం లేదా విడుదల చేయడం గురించి చర్చించుకుంటున్నట్లు సమాచారం. ఒక వేళ అదే జరిగితే సూర్య లేదా రోహిత్‌కు అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. మరోవైపు పంత్ ఢిల్లీ నుండి నిష్క్రమిస్తే, చెన్నై సూపర్ కింగ్స్ అతనికి తీసుకునేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీ ఎంఎస్ ధోనీ ప్లేస్‌లో గొప్ప వికెట్ కీపర్ కోసం చూస్తోంది. అదే సమయంలో రాహుల్, లక్నో ఫ్రాంచైజీ విడిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో రాహుల్ తన ఇంటికి తిరిగి రావచ్చు. అంటే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, లక్నో ఫ్రాంచైజీలు కెప్టెన్ కోసం అన్వేషణలో ఉన్నాయి.

# ఒలింపిక్స్‌లో హైదరాబాదీ షూటర్ భారీ ఆశలు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో హైదరాబాదీ అమ్మాయి, యువ షూటర్ ఇషా సింగ్, భారత్ సిఫ్ట్‌కౌర్ సమ్రాపై భారీ అంచనాలు, ఆశలు ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ఇషా అంచనాలకు మించి అద్భుత ప్రదర్శనతో రాణిస్తోంది. ప్రపంచ ఛాంపియన్ షిప్, వరల్డ్ కప్, ఆసియా గేమ్స్ లాంటి ప్రతిష్టాత్మక టోర్నీల్లో ఇషా ఇరగదీస్తోంది. 18 ఏళ్ల ఇషా ఇప్పటికే 25 మీటర్ల ఫిస్టల్ టీమ్ విభాగంలో మనూ బాకర్, రిథం సంగ్వాన్‌తో కలిపి గోల్డ్ మెడల్ గెలిచింది. తొలిసారి విశ్వక్రీడల్లో పోటీ పడుతున్న ఇషా సింగ్ పతకంతో హైదరాబాద్‌కు తిరిగి రావాలనే పట్టుదలతో ఉంది. 25 మీటర్ల వ్యక్తిగత పిస్టల్ విభాగంలో ఈ హైదరాబాదీ అమ్మాయి తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. ఇదే సమయంలో సిఫ్ట్‌కౌర్ సమ్రాపై కూడా కచ్చితంగా పతకం గెలుస్తుందన్న అంచనాలు ఉన్నాయి.

ఇప్పటికే 50 మీటర్ల రైఫిల్ విభాగం 3 పొజిషన్స్ వ్యక్తిగత విభాగంలో భారత్ షూటర్ సిఫ్ట్‌కౌర్ గోల్డ్ మెడల్ సాధించి వరల్డ్ రికార్డు సృష్టించింది. 22 ఏళ్ల సమ్రా 469.6 స్కోరుతో ప్రపంచ రికార్డు నమోదు చేసి దేశానికి బంగారు పతకం అందించింది. ఇప్పుడు కూడా వీరిద్దరిపై పాలిస్ ఒలింపిక్స్‌లో పతకాలను సాధిస్తారనే భారీ అంచనాలు ఉన్నాయి.




# సేవింగ్ అకౌంట్స్‌పైనా ఫోకస్!

**ముంబై, జులై 21:** ఇటీవల కాలంలో అందరికీ సేవింగ్స్ అకౌంట్ ఉంటోంది. ప్రతి ఒక్కరూ ఏదో ఒక బ్యాంకులో తమ సేవింగ్స్ ఖాతాలను కలిగి ఉంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా జీరో బ్యాలెన్స్ ఖాతాలను పెద్దఎత్తున ప్రారంభింపచేయడంతో దాదాపు ప్రతి పౌరుడికి సేవింగ్ ఖాతాఉంది. అంతేకాకుండా ఆ సేవింగ్స్ ఖాతాలను యూపిఐకి కనెక్ట్ చేసుకొని లావాదేవీలను నిర్వహిస్తున్నారు. కొన్ని సార్లు నగదు విత్‌డ్రా చేస్తారు. మరికొన్ని సార్లు నగదును డిపాజిట్ చేస్తారు. అయితే ఈ లావాదేవీలకు




సంబంధించిన కొన్ని నిబంధనలు ఉన్నాయని మీకు తెలుసా? మీరు చేసే ప్రతి లావాదేవీపై ఆదాయ పన్ను శాఖ ఓ కన్నేసి ఉంచుతుంది. నిర్ణీత పరిమితి దాటి లావాదేవీ జరిపితే అది ఆదాయ పన్ను శాఖ గుర్తిస్తే, మీకు జరిమానా కూడా విధించే అవకాశం ఉంటుంది. అందుకే నగదు డిపాజిట్, విత్‌డ్రాలకు సంబంధించి నిబంధనలు పాటించడం ముఖ్యం. ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం, సేవింగ్స్ ఖాతాలో నగదు డిపాజిట్‌పై పరిమితి ఉంది. అంటే నిర్ణీత వ్యవధిలో బ్యాంకు ఖాతాలో నగదు జమ చేయాల్సి ఉంటుంది. వాస్తవానికి నగదు లావాదేవీలపై నిఘా ఉంచేందుకు ఈ పరిమితి విధించారు. తద్వారా, మనీలాండరింగ్, పన్ను ఎగవేత, ఇతర అక్రమ ఆర్థిక కార్యకలాపాలను నిరోధించేందుకు వీలుగా దీనిని తీసుకొచ్చారు. ఫోర్బ్స్ ఇచ్చిన నివేదిక ప్రకారం, మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ డిపాజిట్ చేస్తే, అప్పుడు ఐటి శాఖకు సమాచారం ఇవ్వాలి. ఒకవేళ మీకు కరెంట్ ఖాతా ఉంటే, ఈ పరిమితి రూ.50 లక్షలు. అయితే ఈ నగదుపై తక్షణ పన్ను విధించరు. ఈ పరిమితుల కంటే ఎక్కువ లావాదేవీలు చేస్తే ఆదాయపు పన్ను శాఖకు నివేదించాలనేది రూల్. మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో మీ సేవింగ్స్ ఖాతా నుంచి రూ.కోటి కంటే ఎక్కువ విత్‌డ్రా చేస్తే, దానిపై 2శాతం టిడిఎస్ తీసి వేస్తారు. గత మూడేళ్లుగా ఐటిఆర్‌దాఖలు చేయని వారిపై 2శాతంటిడిఎస్ మినహాయింపు ఉంటుంది. అది కూడా రూ.20లక్షల కంటే ఎక్కువ విత్‌డ్రా చేస్తే మాత్రమే ఇది జరుగుతుంది. అటువంటి వ్యక్తులు ఈ నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రూ.కోటి విత్‌డ్రా చేస్తే, అప్పుడు 5శాతం టిడిఎస్ కట్ అవుతుంది. సెక్షన్ 194ఎన్ కింద మినహాయింపు పొందిన టిడిఎస్ ఆదాయంగా వర్గీకరించ లేదు. అయితే ఆదాయపుపన్ను రిటర్న్ దాఖలు చేసేటప్పుడు క్రెడిట్‌గా ఉపయోగించవచ్చు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 269 ఎస్టీ ప్రకారం, ఒక వ్యక్తి నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రూ.2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు డిపాజిట్ చేస్తే, దానిపై జరిమానా విధిస్తారు. అయితే బ్యాంకు నుంచి డబ్బు విత్‌డ్రా చేయడం పై ఈ పెనాల్టీ వర్తించదు. అయితే నిర్దిష్ట పరిమితి కంటే ఎక్కువ విత్‌డ్రాలపై టిడిఎస్ తగ్గింపు వర్తిస్తుంది.

# నకిలీ వెబ్‌సైట్లతో నేరగాళ్ల వల..

**న్యూఢిల్లీ, జులై 21:** మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లపై దేశంలోని ప్రజలకు ఆసక్తి పెరిగింది. వాటిలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. రాబడిని పెంచుకునే మార్గాలలో వీటికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది మంచి విషయమే అయినప్పటికీ, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ పేరుతో మోసాలు కూడా పెరుగుతున్నాయి. వీటిపై అవగాహన తక్కువగా ఉండడంతో చాలామంది మోసపోతున్నారు. ప్రస్తుతం అప్ స్టాక్స్ పేరుతో మోసాలు జరుగుతునానయి. సైబర్ నేరగాళ్ల పేరుతో అనేక ఆఫర్లు ప్రకటించి పెట్టు బడిదారులకు మోసం చేస్తున్నారు. ఈ విషయాన్ని అప్ స్టాక్స్ సంస్థ గుర్తిం చింది. పెట్టుబడిదారులు మోసాలకు గురికాకుండా మార్గదర్శకాలను జారీచేసింది. ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని, పెట్టుబడి పెట్టేందుకు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించింది. మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీలు, కమోడీలు, ఫ్యూచర్లు తదితర అనేకవిభాగాలలో అప్‌స్టాక్స్ వ్యాపార సేవలను అందచేస్తున్న విష యం విదితమే. ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్లాట్‌ఫారమ్ అయిన అప్‌స్టాక్స్ తన పెట్టుబడిదారులకు పలు సూచనలు జారీచేసింది. పెరుగుతున్న ఏఐ టెక్నాలజీతో కొందరు నేరగాళ్ల ప్రముఖ కంపెనీల బ్రాండ్‌ల మాదిరిగా వ్యవహరిస్తూ సాధారణ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపింది. అప్‌స్టాక్స్ సైబర్ సెక్యూరిటీ బృందం ఈ స్కామ్‌లను గుర్తించింది. నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, యాప్‌లు, వాట్సాప్ గ్రూప్‌లు, వెబ్‌సైట్‌లను సృష్టించి, విద్యా కోర్సులు,



స్టాక్ చిట్కాలు, హామీనిచ్చే రాబడిని అందిస్తామని చెబుతున్నా రని పేర్కొంది. ముఖ్యంగా అప్ స్టాక్స్ పేరు తోనూ ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని చెప్పింది. కొందరు అప్‌స్టాక్ ఉద్యోగులుగా నటిస్తూ అప్‌స్టాక్స్ ఫెసిలిటీస్ గ్రూప్, అప్‌స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ అకాడమీ వంటి నకిలీ ఛానెళ్లను నిర్వహిస్తున్నారు. వీటిలో అప్‌స్టాక్స్ పేరుతో స్టాక్ మార్కె ట్లో విద్యాకోర్సులు, సెషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధానంగా టైర్2, టైర్3కి చెందిన

## వాణిజ్యం

# పెరిగిన కాఫీ మార్కెట్ విలువ!

**న్యూఢిల్లీ, జులై 21:** మన దేశంలో కాఫీ మార్కెట్‌కు భారీగా డిమాండ్ పెరుగుతుంది. 2022లో ఇండియా కాఫీ మార్కెట్ విలువ 478 మిలియన్ డాలర్లు. 2023లో మన కాఫీ మార్కెట్ విలువ 552.9 మిలియన్ డాలర్లు. 2024-2033అంచనా చూస్తే 9.87శాతం కార్గ్ వద్ద, 2032నాటికి 1,227.47 మిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. మనదేశంలో కాఫీ అనేది ఓ ముఖ్యమైన పంట. దేశంలోని పశ్చిమ కనుమలు ప్రధాన కేంద్రంగా సాగయ్యే దీనికి ఎగుమతి సామర్థ్యం కూడా అధికంగానే ఉంది. 2028 నాటికి కాఫీ మార్కెట్ 600 మిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. మన దేశంలో ఎక్కువ మంది తాగే కాఫీ రకాలను చూస్తే ఇన్ స్టంట్ కాఫీతో పాటు రోస్ట్ కాఫీ ఈ లిస్టులో ఉంటాయి. ఇక 2023, 2024లో దేశంలో కాఫీ వినియోగాన్ని చూస్తే 60 కిలోల బరువున్న పదిలక్షలకుపైగా బ్యాగుల కాఫీని తాగేశారు. గత యేడాదితో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అదే ప్రపంచవ్యాపనతంగా చూస్తే 60 కేజీలున్న 170 మిలియన్లకుపైగా బ్యాగుల కాఫీని తాగేశారు. ఇందులో అమెరికాతో పాటు యూరప్ దేశాల వాటాయే ఎక్కువ. మన దేశంలో కాఫీని ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఫస్ట్ ప్లేస్ మాత్రం కర్ణాటకదే. ఆ తర్వాత స్థానాల్లో కేరళ, తమిళనాడు ఉన్నాయి.



దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం కాఫీలో 70శాతం కంటే ఎక్కువ కర్ణాటక నుంచే వస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ రాష్ట్రం 2.33 లక్షల మెట్రిక్ టన్నుల కాఫీని ఉత్పత్తి చేసింది. మన దేశంలో కాఫీని ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రాలు మూడు. అవి కర్ణాటక, కేరళ, తమిళనాడు. దేశ కాఫీఉత్పత్తిలో ఈమూడింటి వాటా 97శాతం. దేశంలో అరబికా, రోబోస్తా వెరైటీలు ఎక్కువగా తయారవుతాయి. రోబస్టాతో పోలిస్తే, అరబికాకు ఉన్న అరోమేటిక్ ఫ్లేవర్ వల్ల మార్కెట్ వాల్యూ చాలా ఎక్కువగా ఉంటుంది. ఇక రోబస్టా స్ట్రాంగ్ ఫ్లేవర్ వల్ల దానిని అనేక రకాల మిశ్రమాల్లో ఉపయోగిస్తారు. అంతర్జాతీయంగా కాఫీ ఎగుమతులను ప్రోత్సహించడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనివల్ల అంతర్జాతీయంగా ఎక్కువ షేర్‌ను సొంతం చేసుకోవడానికి వీలవుతుంది. ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ స్కీమ్ ద్వారా దీనిని అమలు చేస్తోంది. అమెరికా, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణకొరియా, ఫిన్‌లాండ్ వంటి అత్యధిక విలువ ఉన్న మార్కెట్లలో బిజినెస్ చేయడానికి వీలుగా కేజీకి రూ.2వేల చొప్పున ఎక్స్‌పోర్ట్ ఇన్సెంటివ్‌ను ఇస్తోంది. దీని వల్ల హైవాల్యూ మార్కెట్లలో హైవాల్యూ గ్రీన్ కాఫీస్‌ని ఎగుమతి చేయడానికి వీలవుతుంది. కాఫీ సాగును, వినియోగాన్ని పెంచే ఇలాంటి పాలసీల వల్ల దేశంలోనూ కాఫీ మార్కెట్ పెరగడానికి వీలవుతుంది. ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కాఫీ అమ్మకాల కోసం ప్రముఖ సంస్థలు ఉన్నాయి. కేవలం కాఫీ తాగడం కోసమే ప్రత్యేకంగా కెఫేలను డిజైన్ చేశారు. ఈ మార్కెట్ కూడా క్రమంగా పెరుగుతోంది.

# బడ్జెట్ తర్వాత పెరగనున్న డిఫెన్స్ స్టాక్స్ ఇవే..

**ముంబై, జులై 21:** గడచిన కొన్నినెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లో డిఫెన్స్ రంగానికి చెందిన అనేక కంపెనీల షేర్లు భారీ ర్యాలీని నమోదు చేసిన విషయం విదితమే. వాస్తవానికి కేంద్రం దేశీయంగా కొనుగోళ్లతో పాటు ఎగుమతుల ప్రోత్సాహం వంటి చర్యలతో ఈ రంగంలోని కంపెనీలు లాభపడ్డాయి. అలాగే బడ్జెట్ల డిఫెన్స్ స్పెండింగ్ కూడా ఈ రంగాన్ని ప్రభావితం చేస్తాయి. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి కూడా అధికారంలోకి రావడం డిఫెన్స్ స్టాక్ ఇన్వెస్టర్లకు లాభాలను తెచ్చిపెట్టవచ్చని అంచనాలున్నాయి. జులై 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తొలి పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో ఆమె ప్రసంగం నుంచి అత్యధిక అంచనాలను కలిగి ఉన్న రంగాల జాబితాలో డిఫెన్స్ కూడా ఒకటి. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. దీనికి ముందు ఫిబ్రవరిలో కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ప్రసంగం కేంద్ర ఆర్థిక మంత్రి రక్షణ శాఖకు రూ.6.21 లక్షల కోట్లను కేటాయించిన విషయం విదితమే. వాస్తవానికి ఇది గత యేడాది పూర్తిస్థాయిబడ్జెట్ కంటే 4.3శాతం అధికం. అయితే ప్రస్తుతం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్‌లో మధ్యంతర బడ్జెట్ విస్తరణ ఉంటుందని నిపుణులుచెబుతున్నారు. బడ్జెట్ ప్రసంగం తర్వాతి నుంచి ఇప్పటి వరకు ఈ యేడాది డిఫెన్స్ స్టాక్స్ తమ బుల్ ర్యాలీని నిరంతరాయంగా కొనసాగించాయి.




# 4.5 బిలియన్ డాలర్ల విలువతో ఓలా ఐపిఒ!

**ముంబై, జులై 21:** ఓలా ఎలక్ట్రిక్ దాని రాబోయే ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఒ) కోసం కంపెనీని సుమారు 4.5 బిలియన్ డాలర్ల విలువ చేసే అవకాశం ఉందని పలు నివేదికలు అంచనా వేస్తున్నాయి. తెలిసిన వ్యక్తులను ఉటంకిస్తూ, మనీకంట్రోల్ తన చివరి ప్రైవేట్ ఈక్విటీ రౌండ్ కంటే వాల్యుయేషన్ 16-17 శాతం తక్కువగా ఉందని నివేదించింది. దీనిలో సాఫ్ట్‌బ్యాంకు మద్దతు ఉన్న భారతీయ ఇ-స్కూటర్ తయారీదారు విలువ సుమారు 5.4బిలియన్ డాలర్లుగా ఉంది. గో డిజిట్ వంటి స్టార్టప్‌లలో చేరి, వారు తమ చివరి ప్రైవేట్ ఈక్విటీ ఫండింగ్ తన ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం మార్కెట్ రెగ్యులేటరీ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) నుంచి అధికారిక ఆమోదాన్ని పొందింది. దీని ద్వారా కంపెనీ రూ.7,250 కోట్లను సమీకరించాలని చూస్తోందని గతంలో నివేదికలు వచ్చాయి. సెబి ప్రకారం రూ.5,500 కోట్ల తాజా ఇష్యూ కోసం ఐపిఒ, రూ1,750 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్) ఆమోదం పొందింది. ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒ కోసం కోటక్ మహీంద్రా కేపిటల్, గోల్డ్‌మన్ శాచ్‌లను సంప్రదించినట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఐపిఒలో కంపెనీ వ్యవస్థాపకుడు భవిష్ అగర్వాల్ 47.3 మిలియన్ షేర్లను విక్రయించనున్నారు. ఇతర పెట్టుబడిదారులు అల్ఫావేవ్, అల్పిన్, డిఐజి ఇన్వెస్ట్‌మెంట్, మ్యాట్రిక్స్ కూడా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 47.89 మిలియన్ షేర్లను విక్రయించనున్నారు. ఐపిఒ వచ్చే నికర ఆదాయాన్ని కంపెనీ మూలధన వ్యయాలను పూరించడానికి, అప్పులను తిరిగి చెల్లించడానికి, పరిశోధన, అభివృద్ధి కోసం ఉపయోగించనున్నారు. ఓలాఎలక్ట్రిక్ సుమారు రూ.1,226 కోట్లను క్యాపెక్స్ కోసం 800 కోట్ల రూపాయల రుణాన్ని తిరిగి చెల్లించడానికి ఉపయోగిస్తుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.